భారత్‌లో పెరిగిన కుబేరులు..

- 271కి చేరిన బిలియనీర్లు
- ఆసియాలోనే ముకేష్ అంబానీ టాప్
- హురున్ రీసెర్చ్ వెల్లడి

3

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 232 | విజయవాడ, బుధవారం 27 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 27 March 2024 | Rs

బోణీ కొట్టేదెవరు?



- నేడు సన్‌రైజర్స్‌తో ముంబయి ఢీ
- తొలి విజయంపై ఇరుజట్ల గురి
- ఐపిఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు
- రాత్రి 7.30గం.ల నుంచి

8

ఢిల్లీలో నిరసన సెగలు

ప్రధాని నివాసం వద్ద ఘెరావ్‌కు యత్నం • పలువురి అరెస్టు • భారీగా బలగాల మోహరింపు

• పోలీసు రాజ్యంగా మార్చేశారన్న ఆప్ • 31న మెగా ర్యాలీ ఏర్పాటుకు చురుగ్గా సన్నాహాలు

న్యూఢిల్లీ బ్యూరో : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, కార్యకర్తలు ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద ఘెరావ్‌కు యత్నించారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్', 'కేజ్రివాల్ జిందాబాద్' అన్న నినాదాలు ఆ ప్రాంతమంతటా హోరెత్తాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ఇక్కడి పటేల్ చౌక్ నుంచి బయల్దేరిన ప్రదర్శన తుగ్లక్ రోడ్డు మీదుగా లోక్‌మాన్య మార్గ్‌లో అత్యంత భారీ భద్రత నడుమ ఉండే ప్రధాని మోడీ నివాసం వైపు సాగింది. ప్రదర్శన పటేల్ చౌక్ వద్దకు చేరుకోగానే ఢిల్లీ పోలీసులు విరుచుకుపడ్డారు. దొరికినవారిని దొరికినట్లు పోలీస్ వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్ కు తరలించారు. ఆప్ కార్యకర్తల నిరసనల నేపథ్యంలో ప్రధాని నివాసం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. సెంట్రల్ ఢిల్లీలోని మెట్రో స్టేషన్ల వద్ద అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. లోక్ కల్యాణ్ మార్గ్ మెట్రో స్టేషన్‌కు వెళ్ళే, వచ్చే మార్గాలను భద్రతా కారణాలను సాకుగా చూపి మూసివేశారు. పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ల వద్ద వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా ఆప్ ఢిల్లీ శాఖ కన్వీనర్, ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ మాట్లాడుతూ ఢిల్లీని పోలీస్ రాజ్యంగా మార్చివేశారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుకునేవారంతా మోడీ ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని రాయ్ పిలుపునిచ్చారు.. ఈ నెల 31న ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్‌లో మహా ర్యాలీ నిర్వహణకు చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఇండియా బ్లాక్ నుండి పలువురు నేతలంతా ఈ ర్యాలీలో పాల్గొననున్నారని రాయ్ చెప్పారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో సీనియర్ ఆప్ నేతలు సోమ్‌నాథ్ భారతి, ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాఖి బిర్లా, పంజాబ్ మంత్రి హర్‌జోత్ సింగ్ బైన్స్ తదితరులు వున్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ఆప్ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని ఆప్ మిగతా 7లో



పంజాబ్ మంత్రి, ఆప్ నేత హర్జోత్‌సింగ్‌ను ఢిల్లీలో అరెస్టు చేస్తున్న పోలీసులు

ఇంటింటి ప్రచారానికీ అనుమతులేమిటి?

- పార్టీల తీవ్ర అభ్యంతరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటింటికి తిరిగి ప్రచారం చేసుకోవడానికి, కరపత్రాలు పంచడానికి కూడా ముందస్తు అనుమతులు తప్పనిసరిఅంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఓ) ముఖేష్‌కుమార్ మీనా చెప్పడంపై అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని కోరాయి. ఎన్నికలకు సంబంధించిన అనుమతులు, ఆన్‌లైన్ దరఖాస్తులు, ప్రవర్తనా నియమావళి, పార్టీలు అనుసరించాల్సిన నియమ నిబంధనల గురించి గుర్తింపు పొందిన రాజకీయపార్టీలతో సిఇఓ మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులతో పాటు ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీలకు కూడా ముందస్తు అనుమతులు తీసుకోవాలని చెప్పారు. దీనికోసమే సువిధ యాప్‌ను రూపొందించినటుంల తెలిపారు. కరపత్రాల పంపిణీకి, ఇంటింటి ప్రచారానికి కూడా ఈ యాప్ ద్వారా 48 గంటల ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఆన్‌లైన్ నామినేషన్లు, అఫిడవిట్‌లను దాఖలు చేసేందుకు కూడా ఈ యాప్‌ను వినియోగించుకోవచ్చని చెప్పారు.

సిఇసి కూడా చెప్పలేదు : టిడిపి

కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా ఈ తరహా ఆంక్షలను పెట్టలేదని టిడిపి తరపున హాజరైన బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. సిఇసి మార్గదర్శకాల్లో కూడా ఇటువంటి నిబంధనలు లేవని చెప్పారు. ఇంటింటి ప్రచారానికి అనుమతి తీసుకోవాలనడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.

పున:పరిశీలించాలి: సిపిఎం

ఎన్నికల్లో కరపత్రాల పంపిణీకి, ఇంటింటి ప్రచారానికి కూడా 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్న నిబంధనలను పున : పరిశీలించాలని సిపిఎం కోరింది. సమావేశానికి హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.హరికిషోర్‌లు మాట్లాడుతూ ఈ నిబందన ఆచరణ సాధ్యం కాదన్నారు. రాష్ట్ర, జిల్లా పార్టీ కార్యాలయాల దగ్గర ఏర్పాటు చేసిన జెండా పోల్స్, బ్యానర్లు తొలగించకుండా ఆదేశాలివ్వాలని, మేడే కార్యక్రమాల నిర్వహణకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అనుమతించాలని కోరారు. కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు జెండాపోల్స్, జెండా దిమ్మెలు తొలగించిన అధికారులుపై చర్యలు తీసుకోవాలని, ఇతర జిల్లాల్లో తొలగించకుండా ఆదేశాలివ్వాలని కోరారు. 2019లో పెట్టిన బైండోవర్ కేసుల పేరుతో పార్టీల కార్యకర్తలను స్టేషన్స్‌కు పిలిచి వేధించడం సరికాదని చెప్పారు.

అధికార వైసిపి ప్రజలకు ఓట్ల కొనుగోలుకు తాయిలాలు పంచుతున్నారని, నేరుగా మసీదులోనే డబ్బు పంచుతున్న ఫోటోలను పెట్టినప్పటికీ ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

ఎలా వీలవుతుంది...? వైసిపి

ఇంటింటి ప్రచారానికి కూడా అనుమతి తీసుకోవాలంటే ఎలా వీలవుతుందని ఈ సమావేశానికి హాజరైన వైసిపి నేత మల్లాది విష్ణు ప్రశ్నించారు. కరపత్రాలు పంపిణీ చేయాలన్నా అనుమతి తీసుకోవాలంటే కష్టమని చెప్పారు. డివిజన్ స్థాయిలో చాలా మంది నేతలు రిటర్నింగ్ అధికారులనుండి అనుమతి తీసుకోవాల్సిఉంటుందని, ఇది సాధ్యం కాదని చెప్పారు. కరపత్రాలు పంచే విషయాన్ని కూడా 48గంటల ముందు నిర్ణయం తీసుకోవాలంటే ఎలా అని ప్రశ్నించారు.

ముగ్గురు మహిళా కార్మికులు దుర్మరణం

- 16 మందికి గాయాలు

లోపలి పేజీలో..

మోడీని, బిజెపిని ఇంటికి పంపేదాకా నిద్రపోం

- ఉదయనిధి స్టాలిన్



చెన్నై : లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీని, బిజెపిని ఓడించేవరకూ తమ పార్టీ నిద్రపోదని తమిళనాడు క్రీడా మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ తేల్చిచెప్పారు. డిఎంకెకు, ఇండియా కూటమి పార్టీలకు నిద్రలేదంటూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై ఆయన దీటుగా స్పందించారు. తమిళనాడులోని తిరువన్నామలై ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ 'అవును, మోడీని, బిజెపిని ఇంటికి సాగనంపేవరకూ మనం నిద్రపోలేము. 2014లో రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.1200. ఎన్నికలతో మోడీ డ్రామా మొదలైంది. రూ.100 తగ్గించారు. ఎన్నికల తర్వాత రూ.500 పెంచుతారని' విమర్శించారు. తమిళనాడులో తుపాను బీభత్సం సష్టించిన కాలంలో మోడీ ఇటువైపు తొంగి చూడలేదని విమర్శించారు. కేంద్రం నుంచి ఆర్థిక సాయం చేయాలని ముఖ్యమంత్రి కోరినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఉదయనిధి తెలిపారు.



సదస్సులో ప్రసంగిస్తున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్

న్యాయశాస్త్ర అధ్యయనం

సామాజిక బాధ్యత కావాలి

- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్

ప్రజాశక్తి- క్యాంపస్ (తిరుపతి)

న్యాయశాస్త్ర అధ్యయనం ప్రజలకు సేవ చేసేందుకు ఉపయోగపడే ఒక మంచి ఔషధమని, దీన్ని సామాజిక బాధ్యతగా ఎంచుకోవాలని కాబోయే న్యాయవాదులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ డివై చంద్రచూడ్ దిశానిర్దేశం చేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విభాగంలో ఐదేళ్ల కోర్సు ప్రారంభించి దశాబ్ది కాలమైన సందర్భంగా ఆ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో న్యాయశాస్త్ర డిగ్రీని రెండో డిగ్రీగా చేసేవారని, ఇప్పుడు ఏకైక డిగ్రీగా ఎంచుకుని దీక్షతో పూర్తిచేస్తున్నారన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసిస్తున్న వారిలో విద్యార్థినుల సంఖ్య 50 శాతం కంటే ఎక్కువగా ఉండడం అభినందనీయమని మిగతా 2లో

కార్పొరేట్ రాజకీయాలను నియంత్రించాలి

- ఎమ్మెల్సీ లక్ష్మణరావు

లోపలి పేజీలో..

మెగా డిఎస్‌సిపైనే తొలి సంతకం

- వంద రోజుల్లో డ్రగ్స్, గంజాయి అరికడతాం
- రెండో రోజు పర్యటనలో యువతతో చంద్రబాబు

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను

చిత్తు చేయండి

- ఈ పదేళ్లలో రాష్ట్రాభివృద్ధి వెనకబడింది
- కొకైన్ డ్రగ్ కంటైనర్ ఎవరిదో చెప్పాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- భీమవరం

బిజెపితో పొత్తులో ఉన్న టిడిపి, జనసేన... బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తోన్న అధికార వైసిపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రజలను కోరారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని బిజెపితో టిడిపి, జనసేన, వైసిపి అంటకాగడం రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని అన్నారు. బ్రెజిల్ నుంచి విశాఖ పోర్టుకు వచ్చిన రూ.50 వేల కోట్ల విలువైన కొకైన్ డ్రగ్ కంటైనర్ ఎవరిదో చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపిదని వైసిపి వారు, వైసిపిదని టిడిపి వారు అంటున్నారన్నారని, బిజెపి నేతలకూ సంబంధం ఉందని వార్తలు వచ్చాయని, వీరంతా కలిసి రాష్ట్రంలో డ్రగ్స్‌ను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. భీమవరంలోని సుందరయ్య భవనంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత 2004 నుంచి 2019 వరకూ రాహువు, 2019 నుంచి 2024 వరకూ కేతువులు రాష్ట్రాన్ని పాలించాయని, ఈ పదేళ్లలో రాష్ట్రాభివృద్ధి వెనుకబడిందని అన్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమా రాలేదని, పరిశ్రమల పేరుతో రెండున్నర లక్షల ఎకరాల పచ్చని పొలాలు కాజేశారని వివరించారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ వారు, జగన్ కలిసి రాష్ట్రాన్ని దోచేస్తున్నారని చెబుతున్న చంద్రబాబు... టిడిపికి రూ.40 కోట్లు ఎలక్టోరల్ బాండ్లు షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ వారు ఇస్తే ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే వారితో కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకోవడానికేనా? అని నిలదీశారు. ఢిల్లీ లిక్కర్ స్కాములో మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఉన్నారని, అటువంటి వారికి టిడిపి టికెట్ ఎలా ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. లిక్కర్ స్కాములో అవినీతికి పాల్పడిన వారి నుంచి బిజెపి వేలాది కోట్ల రూపాయలు తీసుకుని అవినీతిపరులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. పార్టీకి ఎంత డబ్బు ఇస్తారు? ఎంత ఖర్చు పెడతారు? అనేదే ప్రధాన రాజకీయ పార్టీలు చూస్తున్నాయే మిగతా 2లో



మసీదు గోడపై 'జై శ్రీరామ్' నినాదం

- మహారాష్ట్రలో ఉద్రిక్తత

ముంబై : ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెంచడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్, బిజెపి శ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నాయి. మహారాష్ట్రలోని బీడ్ జిల్లా మజల్‌గావ్‌లో హోలీ వేడుకల నెపంతో మసీదు గోడపై 'జై శ్రీరామ్' అని రాయడంతో ఉద్రిక్తత నెలకొంది. హోలీ వేడుకలకు ఉపయోగించే రంగులను ఉపయోగించి సోమవారం సాయంత్రం మర్కజీ మసీదు గోడపై జై శ్రీరామ్ అని రాశారు. ముస్లిములు భారీ ఎత్తున నిరసనకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసినా ఆందోళనకారులను ఒప్పించలేకపోయారు. 24 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఉద్రిక్తత కాస్త సద్దుమణిగింది. మసీదు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

నేటి నుంచి జగన్ 'మేమంతా సిద్ధం'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం నుండి 'మేమంతా సిద్ధం' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టనున్నారు. ఈ యాత్ర ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే ఏప్రిల్ 18 వ తేదీ వరకు దాదాపు 21 రోజుల పాటు కొనసాగనుంది. మొత్తం 21 పార్లమెంట్ నియోజకవర్గాల్లో రోజుకో పార్లమెంట్ నియోజక వర్గంలో ఈ యాత్ర నిర్వహించను న్నారు. ఈ మేరకు మంగళవారం తొలి విడత షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇడుపుల పాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన అనంతరం బుధవారం మధ్యాహ్నం 1.30 ని.లకు ఈ బస్సు యాత్ర ప్రారంభమ వుతుంది. మూడు రోజుల పాటు మొత్తం 354 కిలోమీటర్ల మేర బస్సు యాత్ర కొనసాగనుంది. మార్చి 27వ తేదీన 115 కి.మీ., మార్చి 28వ తేదీన 131.5 కి.మీ, మార్చి 29వ తేదీన 108 కి.మీ. మేర ఈ బస్సు యాత్ర జరగనుంది. విశాఖపట్నం, ఏలూరు, బాపట్ల, అనంతపురం జిల్లాల్లో ఇది వరకే సీఎం జగన్ సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. దీంతో ఈ బస్సు యాత్రలో ఈ జిల్లాలకు మినహాయింపు ఇచ్చారు.

దోచుకుంటున్న దళారులు

- మొక్కజొన్న రైతుకు దక్కని గిట్టుబాటు ధర
- ప్రారంభం కాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు



ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గత ఏడాది మొక్కజొన్నకు మంచి డిమాండ్ ఉండడంతో ఈ సంవత్సరం రబీలో అధిక శాతం మంది రైతులు ఆ పంట వైపు మళ్లారు. అయితే, రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. కేంద్ర ప్రభుత్వం తీరుతో రైతులు నష్టపోతున్నారు. మొక్కజొన్న పంటకు కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,090 ధర ప్రకటించింది. బహిరంగ మార్కెట్లోని పరిస్థితులకు అనుగుణంగా ధర లేకపోవడంతో రైతులు తక్కువ ధరకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది. గత ఏడాది క్వింటాలు మొక్కజొన్నకు రూ.2,400 ధర లభించింది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకూ రూ.2,300కు అమ్ముడైంది. కేంద్రం ప్రకటించిన ధర తక్కువ కావడం, మొక్కజొన్న కొనుగోలు విషయంలో ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకే పరిమితం కావడంతో దళారులు ధర తగ్గించేశారు. మద్దతు ధరకు కూడా లభించడం లేదు. దీంతో, రైతులు నష్టపోతున్నారు. మొక్కజొన్న కొనుగోలుకు మార్క్‌ఫెడ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభించిన తర్వాత దళారులు ధర తగ్గించేశారు.

శ్రీకాకుళం జిల్లాలో రబీలో మొక్కజొన్న అధికంగా సాగు చేస్తుంటారు. ఈ ఏడాది 38,768 ఎకరాల్లో వేశారు. 80 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా పొందూరు. లావేరు, రణస్థలం, జి.సిగడాం, ఆమదాలవలస, పాతపట్నం, కొత్తూరు ప్రాంతాల్లో ఈ పంటను పండించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో ఈ ఏడాది రబీలో ఎకరాకు కనిష్టంగా 35 క్వింటాళ్లు, గరిష్టంగా 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

దెబ్బతిన్న పంటకు ధరపై రైతుల ఆందోళన

అకాల వర్షాలతో వందలాది ఎకరాల్లో పంట నేలకొరిగింది. మరికొన్ని చోట్ల కోత కోసిన పంట పొలాల్లోనే ఉంది. పొలాల్లో నీరు చేరి గింజలు పాడయ్యాయి. మరికొద్ది రోజుల్లో పంట కోతలకు సిద్ధమవుతున్న సమయంలో వర్షాలు రావడంతో రైతులు ఉసూరుమంటున్నారు. ముఖ్యంగా మిగతా 7లో

సీనియర్ల డుమ్మా

బిజెపి కోర్‌కమిటీకి హాజరుకాని జివిఎల్, సోము, విష్ణు, సత్యకుమార్



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగుదేశం పార్టీతో పొత్తు, అభ్యర్థుల ప్రకటన తరువాత బిజెపి మొట్టమొదటిసారి నిర్వహించిన కోర్‌కమిటీ సమావేశానికి పలువురు సీనియర్లు గైర్హాజరయ్యారు. వీరందరూ టికెట్లు ఆశించిన నేతలు కావడంతో ఇది చర్చనీయాంశమైంది.

రాష్ట్ర పదాధికారులు, లోక్ సభ ఇన్‌చార్జీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులతో కోర్ కమిటీ పేరిట బిజెపి విజయవాడలో ఒక విస్తృత సమావేశాన్ని నిర్వహించింది. ఎన్నికలలో ప్రచారానికి సంబంధిం చిన వ్యూహం, పొత్తు పార్టీలతో సమన్వ యం తదితర అంశాలను చర్చించిన ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జీ అరుణ్‌సింగ్, ఎన్నికల సహ ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ హాజరయ్యారు. అత్యంత కీలకంగా నాయకులు భావించిన ఈ సమావేశానికి టిక్కెట్లు ఆశించి భంగపడ్డ జివిఎల్ నరసింహారావు, సోము వీర్రాజు, సత్యకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి హాజరుకాలేదు. సమావేశానికి హాజరైన బిజెపి శ్రేణుల్లో ఈ విషయం చర్చనీయాంశమైంది. దీంతో వీరందరు ఇతర ప్రాంతాల్లో పనుల్లో ఉన్నందున రాలేకపోయారని నేతలు సర్దిచెప్పడానికి ప్రయత్నించారు. సమావేశంలో బిజెపిజాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ మాట్లాడుతూ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, మిత్ర పక్షాలను సమన్వయం చేసుకోవడంలో మనమే చొరవచూపా లన్నారు. పొత్తులో ఓట్లు షేర్ అయ్యే విధంగా కార్యాచరణ ఉండాలన్నారు. ఎపి బిజెపి ఎన్నికల సహ ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్‌సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై ఎప్పటికప్పుడు అధికారప్రతినిధులు స్పందించాల న్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ మూడు పార్టీల కలయిక చారిత్రాత్మక అవసరమని, మూడు పార్టీల కలయిక త్రివేణి సంగమమ న్నారు.పొత్తులో భాగంగా తమకు కేటాయించిన అనపర్తి సీటుకు బదులు రాజంపేట, తంబళ్లపల్లెలో ఏదో ఒక దానిని ఇవ్వాలని తాజాగా బిజెపి కోరతున్నట్లు సమాచారం. దీనిపై టిడిపి నుండి ఇంకా స్పష్టమైన హామీ రాలేదు.

ధాన్యం బకాయిలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (దాసరి భవన్) డిమాండ్ చేసింది. రైతు సంఘం ఆధ్వర్యాన బాధిత రైతులు విజయవాడలోని సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టరు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనరును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి ఈశ్వరయ్య, కెవివి ప్రసాద్ మాట్లాడుతూ.. జనవరి 18 నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.900 కోట్ల ధాన్యం బకాయిలు రాకపోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికీ నగదు రాకపోవటంతో పెట్టుబడి కోసం తెచ్చిన అప్పు చెల్లించుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాగా, ఈ అంశంపై పౌరసరఫరాలశాఖ కమిషనరు హెచ్ అరుణ్‌కుమార్ సానుకూలంగా స్పందించి, మరో రెండు రోజుల్లో చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్నీడు యల్లమందరావు, ఎం ఉమామహేశ్వరరావు, జి రాము, సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో చంద్రబాబు ప్రజాగళం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఈ నెల 27న చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో ప్రజాగళం యాత్ర చేపట్టనున్నారు. బుధవారం ఉదయం 10.15గంటలకు కుప్పం ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి బయలుదేరి 10.25 గంటలకు బెగ్గిలిపల్లి పిఇఎస్ మెడికల్ కాలేజీకి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో పలమనేరు లోని రాజేష్ ఎస్టేట్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన 10.55కు బయలుదేరి 11గంటలకు పలమనేరులోని వివి మహల్ సమీపంలోని జావలి వీధికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో 11నుంచి 12.30గంటలకు పాల్గొంటారు. మధ్యాహ్నం 12.45 నుంచి 1.45 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 1.45గంటలకు బయలుదేరి 2,30 గంటలకు పుత్తూరు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో 2.30 గంటల నుంచి 4 గంటల వరకు పాల్గొంటారు. మధ్యాహ్నం 4.10గంటలకు బయలుదేరి 5గంటలకు మదనపల్లి చేరుకుంటారు. సాయంత్రం 5.30 నుంచి 7.30గంటల వరకు సమావేశంలో పాల్గొంటారు. రాత్రి 7.30గంటలకు బయలుదేరి మదనపల్లెలోని బెంగళూరు రోడ్డులోని శ్రీరామ్ కాంప్లెక్స్ చేరుకుంటారు. రాత్రికి అక్కడే చంద్రబాబు బసచేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వైసిపి అరాచకాలు పెచ్చుమీరాయి

- 'నిజం గెలవాలి'లో భువనేశ్వరి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

వైసిపి ప్రభుత్వ అరాచకాలు పెచ్చుమీరాయని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి విమర్శించారు. ప్రజల కోసం అనేక సంక్షేమం పథకాలను చంద్రబాబు తీసుకు వచ్చారని తెలిపారు. అటువంటి మనిషిపై అక్రమ కేసులు బనాయించి 53 రోజులు జైల్లో నిర్బంధించారని విమర్శించారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఆమె ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. యర్రంపేటకు చెందిన చాంద్ర కన్నయ్య భార్య రత్తమ్మను పరామర్శించి, రూ. మూడు లక్షల చెక్కును అందజేశారు. దిర్సిపో వెంకటలక్ష్మి కుటుంబాన్ని, బయ్యనగూడెంలో మార్గాని వెంకటేశు కుటుంబాన్ని, పేరంపేటలో భీమడోలు లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చెక్కులను అందజేశారు.

పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే క్రమశిక్షణ చర్యలు

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో అధ్యక్షులు పవన్‌కల్యాణ్ తీసుకునే నిర్ణయమే అంతిమమని, అతిక్రమించి మాట్లాడే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు జనసేన ప్రధాన కార్యదర్శి కె నాగబాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధ్యక్షులుగా ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందుకు విరుద్ధంగా బహిరంగ వేదికలు, మీడియా, సామాజిక మాధ్యమాల్లో మాట్లాడితే అది పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణించబడుతుందని తెలిపారు.

పార్టీ నిర్వహణకు రూ.10 కోట్లు విరాళం

జనసేన అవసరాల కోసం ఆ పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ రూ.10 కోట్లు చెక్కును పార్టీ కోశాధికారి ఎవి రత్నానికి విరాళంగా అందజేశారు. ఈ డబ్బును సామాజిక, ఆధ్యాత్మిక, అత్యవసర సేవలకు వినియోగించాలని కోరారు.

ముగ్గురు మహిళా కార్మికులు దుర్మరణం

- 16 మందికి గాయాలు

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణా జిల్లా), గుంటూరు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు వ్యవసాయ మహిళా కార్మికులు మృతి చెందారు. 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామం నుంచి తెంపల్లి గ్రామానికి పత్తి తీసేందుకు 14 మంది మహిళా వ్యవసాయ కార్మికులు ఆటోలో బయలుదేరారు. వీరపనేనిగూడెం సెంటర్‌లో ద్విచక్రవాహనం అడ్డు రావడంతో ఆటో డ్రైవర్ స్టీరింగ్ వదిలేసి కిందకు దూకేశారు. దీంతో ఆటో అదుపుతప్పి ఫల్టీ కొట్టింది. ఆటోలో ఉన్న వీర్ల బుజ్జి (50), వీర్ల సుజాత (35)కు తీవ్ర గాయాలయ్యి క్కడికక్కడే మరణించారు. మరో 12 మంది గాయపడ్డారు.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం అప్పాపురం గ్రామానికి చెందిన 15 మంది మహిళా వ్యవసాయ కార్మికులు పెదనందిపాడు మండలం పాలపర్రులో శనగ పంటను తొలగించి తిరిగి ఆటోలో ఇంటికి వస్తుండగా గ్రామ సమీపంలో శనగపంటను తీసుకువెళ్తున్న ట్రాక్టర్‌ను ఆటో ఢీకొట్టింది. మహిళా కార్మికులు వెంకాయమ్మ (55) మరణించారు. పొందుగల సోఫియా, పేట శరణ్య, మూకి వనజాక్షి, పేట రాధాకు తీవ్ర గాయాలయ్యాయి. వెంకాయమ్మ కుటుంబాన్ని, క్షతగాత్రులను ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు.



గుంటూరులో ప్రమాదానికి గురై రోడ్డుమీద పడి ఉన్న క్షతగాత్రులు

బాలికలు, మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు విధాన నిర్ణయం

- ప్రభుత్వానికి హైకోర్టు సూచన

ప్రజాశక్తి-అమరావతి

బాలికలు, మహిళల అక్రమ రవాణా కాకుండా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిస్సహాయ బాలికలు, మహిళలను అక్రమ రావాణా నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అలాంటి పరిస్థితుల నుంచి బయటపడిన వాళ్లకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలంది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా పోలీసులకు ఆదేశాలివ్వాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. తన కుమార్తెను తన స్నేహితురాలు డబ్బు కోసం వ్యభిచార వృత్తిలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తోందని, తన కుమార్తెను అప్పగించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలంటూ రాయలసీమకు చెందిన ఒక మహిళ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు బాలికను హైకోర్టులో పోలీసులు హాజరుపర్చారు. బాలికను మంగళగిరిలోని ఉజ్వల హోంలో ఉంచాలని పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ స్నేహితురాలిని కూడా పోలీసులు హైకోర్టులో హాజరుపర్చారు. బాలికను అక్రమంగా నిర్బంధించలేదని ఆ మహిళ చెప్పింది. ఆ బాలికే తన వద్దకు మూడు నెలల క్రితం వచ్చిందని, అప్పటి నుంచి తన వద్ద ఉంటోందని చెప్పింది. బాలికను వ్యభిచార వృత్తిలోకి నెట్టేందుకు ప్రయత్నించిన వాళ్లపై పోలీసులు కేసులు నమోదు చేశారని అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరామ్ చెప్పారు. విధాన నిర్ణయం, పునరావాస చర్యలపై నివేదిస్తామని అన్నారు. విచారణ ఏప్రిల్ 11కు వాయిదా పడింది.

అగ్రకుల దురహంకారులను అరెస్టు చేయాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లమో చదువుతున్న బొనిగల నవదీప్, ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెంలో యలమర్తి ఆంజనేయులుపై దాడిచేసిన అగ్రకుల దురహంకారులను తక్షణమే అరెస్టు చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, బాపట్ల జిల్లా కార్యదర్శి కోలా శరత్, మాల మహానాడు నాయకులు దాసరి నాగేంద్ర, తుమ్మల ప్రాన్సిస్, బాధిత కుటుంబ సభ్యులు విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. కేసును పక్కదారి పట్టిస్తున్న పోలీసులపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసిపి బరితెగింపు !



గోడౌన్‌లో పెద్దఎత్తున పట్టుబడిన వైసిపి జెండాలు, టోపీలు, గొడుగులు, చేతి గడియారాలు

- గోడౌన్‌లో భారీగా డంప్ చేసిన ప్రచార సామగ్రి
- పట్టుబడిన చేతి గడియారాలు, టోపీలు, గొడుగులు
- ఎన్నికల తాయిలాల లారీని అడ్డుకున్న టిడిపి

ప్రజాశక్తి - రేణిగుంట (తిరుపతి)

తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలోని రామకృష్ణాపురం వద్ద ఉన్న ఎఫ్‌సిఐ గోడౌన్‌లో పెద్దఎత్తున ఎన్నికల తాయిలాలు బయటపడ్డాయి. స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద వైసిపి జెండాలు, టోపీలు, చేతి గడియారాలు, బొట్టుబిళ్లలు ఉన్న లారీని టిడిపి నాయకులు మంగళవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లారీ ఎవరిది? ఎక్కడి నుంచి వచ్చిందని డ్రైవర్‌ను నిలదీశారు. గొడౌన్‌లో భారీగా నగదు ఉందని, గోడౌన్‌ను తెరవాలని పట్టుబట్టారు. సమాచారం అందుకున్న గాజుల మండ్యం సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐ సునీల్, రేణిగుంట సిఐ మల్లికార్జున్ తమ సిబ్బందితో కలిసి గొడౌన్ వద్దకు చేరుకుని టిడిపి నాయకులను శాంతింపజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎన్నికల అధికారి సలోమితో గొడౌన్ తెరవాలని టిడిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. ఎన్నికల అధికారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ధర్నా చేశారు. రాష్ట్రంలో అధికారుల తీరు సరిగ్గా లేదని, అధికార పార్టీకి కొమ్ముగాస్తున్నారని విమర్శించారు. ఎట్టకేలకు పాత్రికేయుల సమక్షంలో అధికారులు లారీలో ఉన్న బ్యాగులను తెరచి చూడగా పార్టీ జెండాలు, టోపీలు, చేతి గడియారాలు, బొట్టుబిళ్లలు, గొడుగులు దర్శనమిచ్చాయి. పట్టుబడిన వాటిని అధికారులు సీజ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, నాయకులు మునిచంద్రారెడ్డి, మహబూబ్‌బాషా, గజేంద్రరెడ్డి, రావిళ్ల మునిరాజా నాయుడు, నాగమల్లి దుర్గాప్రసాద్ ఉన్నారు.


కూటమిలో అనైక్యత బట్టబయలు

ప్రజాశక్తి - యంత్రాంగం

బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కూటమిలో అనైక్యత బట్టబయలు అవుతోంది. తిరుపతి నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థికి సీటు కేటాయించారు. అయితే ఆ పార్టీ నాయకులే తమ అభ్యర్థిపైనే విమర్శలు గుప్పిస్తున్నారు. చివరి వరకూ సీటు కోసం ప్రయత్నించిన సుగుణమ్మకు నిరాశే దక్కింది. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం టికెట్టును మాజీ టిడిపి ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణకు కాకుండా వేరొకరికి కేటాయిస్తారన్న ఊహాగానాలతో సూర్యనారాయణ మద్దతుదారులు మంగళవారం ధర్మవరంలో భారీ ర్యాలీ చేపట్టారు.

'ఆరణి' ఇంకా వైసిపి ఎమ్మెల్యేనే : కిరణ్‌రాయల్

బిజెపి, టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి ఆరణి



శ్రీనివాసులు ఇంకా వైసిపి ఎమ్మెల్యేగానే వ్యవహరిస్తున్నారని జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ విమర్శించారు. ఇప్పటికీ వైసిపి నేతలతోనే తిరుగుతున్నారన్నారు. జనసేన అధ్యక్షుడి కోసం పనిచేయడానికి తిరుపతిలో క్యాడర్ సిద్ధంగా ఉందని, ఎవరిని పెట్టినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఒకట్రెండు రోజుల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కలిసి, ఇక్కడి పరిస్థితులు వివరించి, ఆయన సూచన మేరకు ముందుకు వెళ్తామని తెలిపారు.

వైసిపిలోనూ అసంతృప్త జ్వాలలు

అనంతపురం జిల్లా శింగనమల వైసిపిలోనూ అసంతృప్త జ్వాలలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుత శింగనమల వైసిపి అభ్యర్థి ఎం.వీరాంజినేయులను మార్చాల్సిందేనని ఆరు మండలాలకు చెందిన వైసిపి అసమ్మతి నేతలు శింగనమలలోని పెద్దమ్మదేవాలయం వద్ద సమావేశం నిర్వహించారు. అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి వద్దని, వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. అభ్యర్థిని మార్చకుంటే శింగనమలలో వైసిపి ఓటమని ఖాయమని చెప్పారు.

నెల్లూరులో సోలార్ మాడ్యూల్స్ ఉత్పత్తి

- రామాయపట్నంలో ప్లాంట్ ఏర్పాటు
- రూ.15వేల కోట్ల పెట్టుబడి
- ఎస్ఎస్ఇఎల్ సబ్సిడరీ ఇండోసోల్ సోలార్ వెల్లడి

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో



షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఎస్ఎస్ఇఎల్) అనుబంధ సంస్థ అయిన ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ రాష్ట్రంలోని నెల్లూరు లోని రామాయపట్నంలో అత్యాధు నిక సోలార్ మాడ్యూల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఈ నెలాఖరు నుంచే ఇక్కడ ఉత్పత్తిని ప్రారంభించ నున్నట్లు ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కంపెనీ సిఇఒ శరత్ చంద్ర మాట్లాడుతూ.. జనవరి 2024లో కేటాయించిన సుమారు 30 ఎకరాల భూమిలో ఉత్పత్తి లైన్‌ను ఏర్పాటు చేశామన్నారు. "మార్చి 31 నుంచి మేము 500 మెగావాట్ల సోలార్ పివి మాడ్యూల్ ఉత్పత్తిని ప్రారంభిస్తున్నాము. ఇది అత్యాధునిక పూర్తి ఆటోమెటిక్ మాడ్యూల్ లైన్. దేశంలోనే తొలి గ్లాస్-గ్లాస్, బ్యాక్ షీట్ కాంబినేషన్‌తో పెర్క్, టాప్‌కాన్, హెచ్‌జెటి మాడ్యూల్‌లను తయారు చేయగలదు" అని తెలిపారు. తొలి దశ తయారీని అందుబాటులోకి తేవడానికి రూ.15,000 కోట్ల పెట్టుబడి వ్యయం చేస్తున్నామన్నారు. మరో ఏడాదిన్నరలో రెండో దశ యూనిట్‌ను అందుబాటులోకి తేనున్నామన్నారు. మొత్తంగా రూ.25వేల కోట్ల పెట్టుబడి వ్యయాన్ని అంచనా వేశామన్నారు. పూర్తి స్థాయిలో నిర్వహణలోకి తీసుకురావడం ద్వారా 23వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుందన్నారు. తాము ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా తొలి దశలో కేంద్ర పిఎల్ఐ స్కీం కింద రూ.1870 కోట్లు, రెండో దశలో రూ.3,300 కోట్ల చొప్పున ప్రోత్సాహకాలు అందనున్నాయన్నారు. భవిష్యత్తు పునరుత్పాదన ఇంధన రంగానికి భారీ డిమాండ్ ఉండనుందన్నారు. కడపలోని తమ ఎస్-ఎస్ఇఎల్ ప్లాంట్‌లో రోజుకు 500కి పైగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను తయారు చేస్తున్నామన్నారు.

పలుచోట్ల నగదు పట్టివేత

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్నికల కోడ్ అమల వుతున్న నేపథ్యంలో ఎక్కడికక్కడ అక్రమ నగదు సరఫరాను పోలీ సులు అడ్డుకుంటున్నారు. పశ్చిమగోదావరి, శ్రీకా కుళం జిల్లాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.10 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుముదవల్లిలోని ఒక కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి వాసుదేవరావు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కుముదవల్లి రైల్వే గేట్ సమీపంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఆయన వాహనాన్ని తనిఖీ చేయగా బ్యాగులో రూ.10 లక్షలు దొరికాయి. ఎటువంటి ఆధారాలు లేనందున నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని పాలకోడేరు మండలం ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌ఛార్జి రామాంజనేయులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ మోహన్‌రావు, కానిస్టేబుల్ ప్రసాద్ ఉన్నారు.

శ్రీకాకుళంలోని తిమ్మాపురం కూడలి వద్ద తనిఖీల్లో బొందిలిపురానికి చెందిన టేకు మోడీ నాగేంద్రప్రసాద్ వద్ద రూ.82,820, ఇలిసిపురం ప్రాంతానికి చెందిన గుత్తుల శ్రీను వద్ద రూ.54,630 నగదు దొరికాయి. శ్రీకాకుళం నుంచి పాలకొండ వైపు ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద ఎటువంటి పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని, రెండు బైక్‌లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ కె.వెంకటేష్ తెలిపారు.

అనకాపల్లి వైసిపి ఎంపి అభ్యర్థిగా ముత్యాల నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును ఆ పార్టీ మంగళవారం ప్రకటించింది. అదే విధంగా మాడుగుల అసెంబ్లీ సమన్వయకర్తగా ఈర్ల అనూరాధను నియమించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పలు నియోజకవర్గాలకు ఎలక్షన్ ఇన్‌ఛార్జులను కూడా ఆ పార్టీ ప్రకటించింది. పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గాలకు ఎలక్షన్ ఇన్‌ఛార్జులుగా ఆళ్ల రామకృష్ణారెడ్డి, తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరు తూర్పుకు మర్రి రాజశేఖర్, సత్తెనపల్లి, చిలకలూరిపేట, పర్చూరు, సంతనూతలపాడు, వేమూరు నియోజకవర్గాలకు మోదుగుల వేణుగోపాల్, రేపల్లెకు గాదె మధుసూదన్‌రెడ్డి (ఎలక్షన్ అబ్జర్వర్)గా వైసిపి నియమించింది.

వైసిపిలోకి పలువురు నేతలు

- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పలు పార్టీలకు చెందిన నేతలు వైసిపిలో చేరారు. వీరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడివిడిగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం చేరికల కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య, టిడిపి ఏలూరు, రాజంపేట పార్లమెంటు ఇన్‌ఛార్జి గోరుముచ్చు గోపాల్ యాదవ్, గంటా నరహరి, టిడిపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మస్తాన్ యాదవ్, టిడిపి బిసి సెల్ కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసరావు, జైభారత్ నేషనల్ పార్టీ మాజీ అధ్యక్షులు గొరకపూడి చిన్నయ్య దొర, జనసేన విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తిన రాము, విజయవాడకు చెందిన టిడిపి మాజీ కార్పొరేటర్లు గండూరి మహేష్, నందెపు జగదీష్, కొక్కిలిగడ్డ దేవమణి, కోసూరు సుబ్రహ్మణ్యం, విశాఖపట్నంకు చెందిన జనసేన నాయకులు జివి రవిరాజు, బొడ్డేటి అనురాధ తదితరులు జగన్ సమక్షంలో వేర్వేరుగా చేరారు.



దీక్షా శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

'ఉక్కు' ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను పోరాటాలతో అడ్డుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు జె.రామకృష్ణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1139వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగానికి చెందిన కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని అడ్డుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ రంగ సంస్థలను అందించాలంటే ఇటువంటి పోరాటాలు అవసరమన్నారు. సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఈ పోరాటం తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అక్రమార్కులు బిజెపిలో చేరితే శుద్ధులైపోతారా?

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తీవ్ర అవినీతి, అక్రమాలకు పాల్పడినప్పటికీ బిజెపిలో చేరగానే శుద్ధులై పోతారా? అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి మద్యం కేసులో జైలుకు పంపిన బిజెపి ప్రభుత్వం, భారీ మైనింగ్ అక్రమాలకు పాల్పడి, జైలుకెళ్లి ఇప్పటికీ కేసులు ఎదుర్కొంటున్న గాలి జనార్ధనరెడ్డిని మాత్రం బిజెపిలో చేర్చుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను మోడీ సర్కార్ ఏడాదిగా కక్షపూరితంగా జైల్లోనే ఉంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాల్లో రూ.వేల కోట్లు అక్రమాలకు పాల్పడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి.. కేంద్ర హోంశాఖకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలపై అక్రమ కేసులు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం తనకు అనుకూలమైనవారు ఎన్ని అక్రమాలు చేసినప్పటికీ అక్కున చేర్చుకుంటుందని విమర్శించారు. బిజెపి కక్షపూరిత విధానాలను ప్రజాతంత్ర వాదులంతా తీవ్రంగా ఖండించాలని కోరారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

భర్త మృతి, చికిత్స పొందుతున్న భార్య

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)



చంద్రశేఖర్ మృతదేహం



జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి

గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. అప్పులు, ఆస్తి వివాదాల నేపథ్యంలో దంపతులిద్దరూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో భర్త మృతి చెందగా, భార్య చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన పి.చంద్రశేఖర్ (45), నాగలక్ష్మి దంపతులు వ్యవసాయ కార్మికులు. వీరికి ఆర్థికపరమైన ఇబ్బందులు, కుటుంబంలో ఆస్తి వివాదాలు ఉన్నాయి. కొంతకాలంగా అప్పుల వారి ఒత్తిడి పెరగడంతో నాగలక్ష్మి పుట్టినిల్లైన కొల్లిపర మండలం తూములూరుకు వచ్చారు. నాగలక్ష్మి తల్లితో వారు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన అంశాలు చర్చించి, కుటుంబానికున్న భూమిని విక్రయించాల్సిందిగా ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పులు తీర్చే మార్గం లేకపోవడం, ఆస్తి వివాదం తలెత్తడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దీంతో సోమవారం రాత్రి పురుగుమందు తాగారు. కుటుంబ సభ్యులు వారిని తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చంద్రశేఖర్ మృతి చెందారు. నాగలక్ష్మి చికిత్స పొందుతున్నారు. కొల్లిపర ఎస్ఐ రవీంద్రారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయశాస్త్ర అధ్యయనం సామాజిక బాధ్యత కావాలి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. భారతదేశంలో భిన్న భాషలు, భిన్న వస్త్రధారణలు, విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నప్పటికీ అందరిలో భారతీయతా మనస్తత్వం, దేశీయ భావన ఒక్కటిగానే ఉంటుందన్నారు. వివిధ రాష్ట్రాల, వివిధ న్యాయశాస్త్ర విభాగాల్లో నిష్ణాతులైన న్యాయమూర్తులతో కొలీజియం వ్యవస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. తాము విశ్రాంతిగా కాఫీ తాగే సమయంలోనూ తమ భుజస్కంధాలపై ఎంతటి బాధ్యతలు ఉన్నాయో గుర్తు చేసుకుంటూ ఉంటామన్నారు. తమకు న్యాయ విద్యను నేర్పించిన గురువుల మేధస్సు అసాధారణమైనదని, వారు అపార జ్ఞానాన్ని తనకు పెంచడం వల్ల తాను ప్రధాన న్యాయమూర్తి స్థాయిలో ఉన్నానని గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు గురువుల విశిష్టతను తెలియజేశారు. నేషనల్ లా యూనివర్సిటీలలో చదివినవారు మాత్రమే గొప్పగా రాణిస్తారని అనుకోవడం నిజం కాదని, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదివినా కృషితో మంచి న్యాయాన్ని సమాజానికి అందించవచ్చని పేర్కొన్నారు. ఎస్‌వియు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమలో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం 70 ఏళ్ల పయనంలో ఎన్నో మైలురాళ్లు చేరుకుందని, నేడు రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో రెండో స్థానంలో ఉందని వివరించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మహ్మద్ హుస్సేన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మనాభం, ఐదేళ్ల న్యాయశాస్త్ర కోర్సు డీన్ ఆచార్య విఆర్‌సి.కృష్ణయ్య, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ భారతి, రిజిస్ట్రార్ రజని, న్యాయశాస్త్ర విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

తప్పు, నీతి, నిజాయతీగలవారు, ప్రజలకు సేవ చేసే నాయకులు ఆ పార్టీలకూ అవసరం లేదని అన్నారు. నరసాపురం ఎంపీ రఘురాంకృష్ణంరాజు మూడు పార్టీల నుంచి టికెట్ ఆశించినా రాలేదన్నారు. తనకు టికెట్ రాకుండా జగన్ అడ్డుకున్నారని ఆయన చెబుతుండడం బిజెపి, వైసిపి మధ్య లోపాయికారీ ఒప్పందాన్ని బట్టబయలు చేస్తోందని శ్రీనివాసరావు తెలిపారు. ఇండియా వేదికలోగల పార్టీలతో రాష్ట్రంలో సిపిఎం, సిపిఐ మధ్య సీట్ల సర్దుబాటు జరిగిందని, కాంగ్రెస్‌తో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. జాతీయ స్థాయిలో బిజెపిని ఎదుర్కోగల శక్తి ఒక్క ఇండియా వేదికలోని పార్టీలకు మాత్రమే ఉందన్నారు. అసెంబ్లీలో ప్రజాగళం వినిపించాలంటే సిపిఎం అభ్యర్థులను, పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఎన్నికల సంఘం ఆంక్షలు ప్రతిపక్షాలకేనా?

ఎన్నికల సంఘం సవాలక్ష ఆంక్షలు పెట్టిందని, ఇవి ప్రతిపక్షాలకేనా? అధికార పార్టీకి వర్తించవా? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. పోస్టర్లు అంటించడానికి, పార్టీ కార్యాలయాలపై జెండాలు పెట్టుకోవడానికి ఆంక్షలు పెట్టిన ఎన్నికల సంఘానికి... వేల కోట్ల రూపాయల పంపిణీకి కొన్ని పార్టీలు సిద్ధమైనా కనిపించట్లేదని విమర్శించారు. ఇప్పటికే వలంటీర్లకు, సచివాలయ ఉద్యోగులకు, మహిళలకు భారీ మొత్తంలో చీరలు, గిఫ్టులు పంచారని తెలిపారు. ఎన్నికల సంఘం ఇటువంటి వాటిని నిలువరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రచారం చేసుకోవడానికి అందరికీ సమాన స్వేచ్ఛ ఇవ్వాలని, అధికార పార్టీల పట్ల ఒకలా, వామపక్షాల పట్ల మరోలా వ్యవహరించకూడదని అన్నారు.

సాగు, తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

పశ్చిమగోదావరి జిల్లాలో విపరీతంగా ఎండలు కాస్తున్నాయని, ఈ నేపథ్యంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం కోరారు. శివారు ప్రాంత పొలాలకు సాగునీరందే పరిస్థితి లేదని, వివిధ రకాల కాలుష్యంతో తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఒడుదుడుకుల మధ్య ఆక్వా సాగు జరుగుతోందని అన్నారు. ప్రస్తుతం వివిధ రకాల పరీక్షలు జరుగుతున్నాయని, ఉక్కబోతతో విద్యార్థులు, ప్రజలు అల్లాడుతున్నారని వివరించారు. కోతలు లేకుండా విద్యుత్‌ను అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్, బి.వాసుదేవరావు పాల్గొన్నారు.



ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు

తూర్పుపిన్నిబోయినవారిపాలెం గ్రామస్తులకు అస్వస్థత

- కలుషిత ఆహారం తినడం వల్లే ఇబ్బందులు : వైద్యులు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల మండలం తూర్పుపిన్నిబోయినవారిపాలెం గ్రామస్తులు రెండురోజులుగా వాంతులు, విరోచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఓ వృద్ధురాలి పరిస్థితి విషమంగా మారడంతో బాపట్లలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. మరొకరు గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. చికిత్స అనంతరం ఏడుగురు కోలుకున్నారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విరోచనాలు, వాంతులతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నట్లు వైద్యులు తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి.. అవసరమైన వారికి మందులు అందజేశారు. తాగునీరు, ఆహార నమూనాలను గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా పరీక్షకు పంపినట్లు ఇఒపిఆర్‌డి పులి శరత్‌బాబు తెలిపారు. పరీక్ష అనంతరం నీటిలో ఎటువంటి సమస్య లేదని తేలిందని అధికారులు తెలిపారు.

వలంటీర్లు టెర్రరిస్టులా?

- బొజ్జల వ్యాఖ్యలను ఖండించిన చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు సేవలు అందిస్తున్న వలంటీర్లను శ్రీకాళహస్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి టెర్రరిస్టులతో పోల్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ సలహాదారు (ఎంప్లాయీస్ వెల్ఫేర్) ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చడం అమానుషమన్నారు. వలంటీర్ల వ్యవస్థను గతంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూడా విమర్శించారని చంద్రశేఖర్‌రెడ్డి గుర్తు చేశారు. లోకేష్ తరచూ రెడ్‌బుక్ చూపెట్టి పోలీసులను భయపెడుతున్నారని విమర్శించారు.

మెగా డిఎస్‌సిపైనే తొలి సంతకం

- వంద రోజుల్లో డ్రగ్స్, గంజాయి అరికడతాం
- రెండో రోజు పర్యటనలో యువతతో చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరవై రోజుల్లో మెగా డిఎస్‌సి ద్వారా లక్షా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తానని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. రెండో రోజు మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కెవిఆర్ కల్యాణ మండపంలో టిడిపిలో చేరే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువతతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేక యువత అల్లాడుతోందని అన్నారు. ఏటా జాబ్ కేలండర్ అంటూ నిలువునా ముంచారని విమర్శించారు. ఐదేళ్లలో ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించకుండా.. ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దగా డిఎస్‌సి మాకొద్దని ఎన్నికల కమిషన్‌ను కోరాలని యువతకు సూచించారు. గతంలో తాను లక్షా 50 వేల టీచర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేశానని తెలిపారు. అదే రీతిలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్‌సిపైనే తొలి సంతకం చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీకి శ్రీకారం



కుప్పం మండలం బాబునగర్‌లో ఇంటింటి ప్రచారంలో చంద్రబాబునాయుడు

చుడతామన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యాన్ని అరికడతామని, సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామని తెలిపారు. పరిశ్రమలు తెప్పించి యువతకు ఉపాధి చూపించాల్సిన జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న పరిశ్రమలను వెళ్లగొడుతున్నారని, గంజాయి, డ్రగ్స్ ఇచ్చి యువతను మత్తులో ముంచేస్తున్నారని విమర్శించారు. అనంతరం కుప్పంలో గడప గడపకూ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రామకుప్పం మండలం రాజుపేట వద్ద తాజాగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన హంద్రీనీవా కాల్వను పరిశీలించారు.

పూజారిపై వైసిపి దాడి అమానుషం

పూజారిపై వైసిపి దాడిని చంద్రబాబునాయుడు ఖండించారు. కుప్పం పర్యటనలో భాగంగా మీడియాతో ఆయన మాట్లాడారు. పూజారిని కాళ్లతో తన్నడం, కొట్టడం హేయమైన చర్యన్నారు. అర్చకుడంటే దేవునికి, భక్తునికి మధ్య అనుసంధానకర్తని, అలాంటి వ్యక్తిపై వైసిపి నేతలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.

చలమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం : చంద్రబాబు

కుప్పంలో చంద్రబాబు సభకు వచ్చి తిరుగు ప్రయాణమై వెళుతుండగా గుట్టపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యారు. ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో రామకుప్పం మండలం ఆనిగానూరు గ్రామానికి చెందిన చలమయ్య (32), నాగభూషణం (38)కు గాయాలయ్యాయి. స్థానికులు వీరిని చికిత్స నిమిత్తం పిఇఎస్ ఆస్పత్రికి తరలించారు. చలమయ్య చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న చంద్రబాబు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగభూషణంను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. చలమయ్య కుటుంబానికి రూ.మూడు లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

కార్పొరేట్ రాజకీయాలను నియంత్రించాలి

- ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న కార్పొరేట్ రాజకీయాలను నియంత్రించాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. 'భారత రాజ్యాంగం – ప్రజాస్వామ్యం – ఎన్నికల వ్యవస్థ' అనే అంశంపై కాకినాడ కచేరిపేటలోని యుటిఎఫ్ టీచర్స్ హోమ్‌లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో లక్ష్మణరావు ముఖ్య వక్తగా ప్రసంగించారు. స్వాతంత్ర్య పోరాట ఆకాంక్షలకు అనుగుణంగా అంబేద్కర్ కృషితో భారత రాజ్యాంగం తయారైందన్నారు. 1980 వరకు నడిచిన రాజకీయాలు, ప్రజాప్రతినిధులు ఒక తరహాకు చెందిన వారని, 1991 నుంచి దేశంలో అమలైన నూతన ఆర్థిక విధానాలు, ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ వల్ల రాజకీయాలు పూర్తిగా కార్పొరేట్ మయం అయ్యాయని తెలిపారు. సామాన్యులు, ప్రజాసేవ చేద్దామనే సంకల్పం కలిగిన వారు చట్టసభలకు నామినేషన్ కూడా వేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని, అంతర్గతంగా ఎన్ని సమస్యలున్నా దేశంలో కొంతవరకైనా



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాస్వామ్యం నిలబడడానికి భారత రాజ్యాంగమే కారణమని వివరించారు. భారత ప్రజలు చాలా విజ్ఞత కలవారని, ఎన్నికల ద్వారా పాలకులకు సరైన సమయంలో గుణపాఠం చెబుతూ ఉంటారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దామాషా ప్రాతినిధ్య పద్ధతి వస్తే, రాజకీయ పార్టీలలో కనీసం ఐదు సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పనిచేసే వారే పోటీచేసే అవకాశం ఉండేలా నిబంధన ఉంటే బావుంటుందన్నారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు వందన సమర్పణ చేశారు. కొండలరావు, తానీషా, హరి ఆలపించిన గీతాలు అలరించాయి. తమ ఉద్యమాలకు అండగా నిలిచినందుకు కెఎస్.లక్ష్మణరావుకు అంగన్‌వాడీలు, ఆశా యూనియన్ నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

సీటు కోసం బిజెపి బేరసారాలు

- కాల్ రికార్డింగ్ కలకలం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సీటు కోసం బిజెపి బేరసారాల బండారం బయటపడింది. టిడిపి నాయకునితో బిజెపి నాయకుడు బేరసారాలు సాగిస్తున్న కాల్ రికార్డింగ్ ఆడియో మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. తాము కర్నూలు జిల్లా ఆదోని సీటు వదులుకుంటామని, ఆలూరు సీటు ఇచ్చేలా నివేదిక పంపుతామని కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు కునిగిరి నీలకంఠ సోదరుడు కునిగిరి నాగరాజు టిడిపి ఆదోని నియోజకవర్గ సమన్వయకర్త మీనాక్షి నాయుడు మేనల్లుడు మారుతి నాయుడుతో మాట్లాడుతున్న ఆడియో లీకైంది. ఆదోని సీటు వదులుకునేందుకు రూ.మూడు కోట్లు ఇవ్వాలని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ముట్టజెప్పాల్సి ఉంటుందని ఆ ఆడియోలో పేర్కొన్నారు. మీనాక్షి నాయుడుతో ఈ అంశం మాట్లాడతానని మారుతి నాయుడు ఈ ఆడియోలో హామీ ఇచ్చినట్లు ఉంది. ఈ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన కొన్ని గంటలకే కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు కునిగిరి నీలకంఠ సోదరుడు కునిగిరి నాగరాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ ఆడియోలో ఉన్న వాయిస్ తనది కాదని, తమపై కక్షతో టిడిపి నాయకులే దొంగ కాల్ రికార్డింగ్ సృష్టించారని చెప్పుకొచ్చారు.

భారత్‌లో పెరిగిన కుబేరులు..

- 271కి చేరిన బిలియనీర్లు
- గతేడాది కొత్తగా 94 మంది జత
- ముంబయిలోనే అత్యధికం
- ఆసియాలోనే ముకేష్ అంబానీ టాప్
- హురున్ రీసెర్చ్ రిపోర్ట్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌లో అధిక ధరలతో సామాన్యుల ఆదాయాలు అడుగంటుకు పోతుంటే.. మరోవైపు కుబేరుల సంపద మాత్రం ఊహించని రీతిలో పెరిగిపోతోంది. సంఖ్యా, ఆదాయ పరంగాను గతేడాది వీరి సంఖ్య భారీగా పెరిగడం గమనార్హం. కేవలం మూడు వందల లోపు మంది వద్ద దాదాపు రూ.80 లక్షల కోట్లు పైగా సంపద పోగుబడిందని హురున్ రిస్ట్ లిస్ట్ రిపోర్ట్‌తో వెల్లడయ్యింది. సంపన్నులు ఏడాదికేడాదికి వేల కోట్లు పోగేసుకుంటున్నారని తేలింది. సోమవారం హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024" పేరుతో హురున్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. లిస్టెడ్ కంపెనీల షేర్ ఆధారంగా, అన్‌లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి ఇన్వెస్టర్ రౌండ్‌ల విలువ ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. భారత్‌లో గతేడాది 2023లో కొత్తగా 94 మంది కుబేరులు జత కావడంతో మొత్తం వీరి సంఖ్య 271కి చేరింది. వీరి సంపద ఒక్క లక్ష కోట్ల డాలర్లు (దాదాపు రూ.83 లక్షల కోట్లు)గా ఉంది.

ఆసియా ఖండంలోనే ముంబయి కుబేరులకు కేంద్రంగా మారింది. దేశ ఆర్థిక రాజధానిలో 92 మంది కుబేరులు ఉన్నారు. చైనాలోని బీజింగ్‌లో 91 మంది కుబేరులు నమోదయ్యారు. లండన్ తర్వాత కుబేరుల పట్టణంగా ముంబయి నిలిచింది. న్యూయార్క్‌లో 119 మంది కుబేరులుంటే, లండన్ నగర పరిధిలో 97 మంది ఉన్నారు. గతేడాది కాలంలో ముంబైలో కొత్తగా 26 మంది బిలియనీర్లు పుట్టుకొచ్చారు. ప్రపంచంలోనే టాప్–20 బిలియనీర్లలో ఇద్దరు భారతీయులు చోటు సంపాదించుకున్నారు. టాప్–10 స్థానంలో నిలిచిన రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ వ్యక్తిగత సంపద 115 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.9.5 లక్షల కోట్లు) సంపదను కలిగి ఉన్నారు. గతేడాది అంబానీ సంపద 40 శాతం పెరిగింది. 15వ స్థానంలో ఉన్న అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ వ్యక్తిగత సంపద 86 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.7.16 లక్షల కోట్లు)గా హురున్ అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 33 బిలియన్ డాలర్లు ఎగిసింది.

భారత్ నుంచి ఔషధ రంగంలో 39 మంది, ఆటోమొబైల్ నుంచి 27, కెమికల్స్ నుంచి 24 మంది చొప్పున బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచ దేశాల్లో టెస్లా అధినేత ఎలన్ మస్క్ 231 బిలియన్ డాలర్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. అతని తర్వాత అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 185 బిలియన్ల నికర విలువ సంపదతో రెండో స్థానంలో ఉన్నారు.

ఆ ఇద్దరితో సిఎఫ్‌ఎంఎస్ నాశనం

- ఎన్నికల సంఘానికి టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎఫ్‌ఎంఎస్ వ్యవస్థను రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సత్యనారాయణ, ఒఎస్‌డి ధనంజయ్‌రెడ్డి నాశనం చేస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేశారు. ఆర్థికశాఖలో పారదర్శకత కోసం తెచ్చిన వ్యవస్థను నాశనం చేస్తున్నారని సోమవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. సత్యనారాయణ, ధనంజయ్‌రెడ్డి కలిసి నిధులను దారి మళ్లిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వైసిపికి మద్దతుగా నిలిచే కాంట్రాక్టర్లకు సిఎఫ్‌ఎంఎస్ ద్వారా డబ్బులు చెల్లిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచార సమయంలో సిఎం కార్యాలయం నుంచే అనేక చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే వారిద్దరినీ విధుల్లోంచి తప్పించాలని కోరారు.

వలంటీర్లపై టిడిపి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుగా శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రమణ్యంను పార్టీ నియమించింది. ఆయనతో జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కెఎస్ జవహర్‌ను, విశాఖ, హిందూపురం పార్లమెంటు అధ్యక్షులుగా గండి బాబ్జి, బివి వెంకటరాముడును నియమించింది. పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులుగా సిఎం సురేష్, మన్నే సుబ్బారెడ్డి, కొవ్వలి యతిరాజా రామ్మోహన్‌నాయుడును, ముదునూరి మురళీకృష్ణంరాజు, వాసురెడ్డి ఏసుదాసులను రాష్ట్ర కార్యదర్శులుగా నియమించింది. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినట్లు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుటుంబం ఆత్మహత్యలపై
కలెక్టర్ న్యాయవిచారణ చేపట్టాలి

- వామపక్ష పార్టీలు, రైతు, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్
- రూ.3 కోట్లు ఆర్థిక సాయం చేయాలి : బాలకృష్ణ

ప్రజాశక్తి - కడప అర్బన్, మంగళగిరి (గుంటూరు జిల్లా)

భూ సమస్య కారణంగా మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు సుబ్బారావు, ఆయన భార్య, కుమార్తె ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనపై కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని వామపక్ష, రైతు, వ్యవసాయ, కార్మిక, సంఘాల నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి రూ.మూడు కోట్లు ఆర్థిక సహాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు పి బాలకృష్ణ, కట్ట శివ దుర్గారావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్‌ఆర్ జిల్లాలోని చేనేత కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. పాల సుబ్బారావు మగ్గంపై నేత పనిచేస్తూ జీవించేవారని తెలిపారు. అయన భూమి ఆన్‌లైన్‌లో రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేయడంతో తనపేరుతో మార్చాలని పలు మార్లు తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో ఆయన కుటుంబం మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. మరో కుమార్తె అనాథగా మిగిలిందని పేర్కొన్నారు. సుబ్బారావు మృతికి కారకులైన రెవెన్యూ అధికారులను బర్తరఫ్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వైఎస్‌ఆర్ జిల్లాలో జిల్లా రెవెన్యూ అధికారికి నాయకులు వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి చంద్రశేఖర్, జి చంద్ర మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, భూ అక్రమణకు పాల్పడిన అప్పటి తహశీల్దారు, రెవెన్యూ అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ చేపట్టి మృతుని కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం, భూమి, ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు అండగా నిలబడాలని, అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, అధ్యక్షులు సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, అన్వేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ, రైతు సంఘం, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వ్యయంలో కోతలు

- ఎజి నివేదికలో వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బడ్జెట్‌లో చూపిస్తున్న లెక్కలు ఎలా ఉన్నప్పటికీ ఆచరణ భిన్నంగా ఉంటోంది. ప్రభుత్వ ఖర్చులపై ఫిబ్రవరి నెల వరకు అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం విడుదల చేసిన నివేదిక ఇదే అంశాన్ని స్పష్టం చేస్తోంది. బడ్జెట్‌లో సాధారణ విభాగంలో రూ. 84 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తామని ప్రతిపాదించగా, ఫిబ్రవరి వరకు 60 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయినట్లు నివేదికలో పేర్కొన్నారు.

సోషల్ సెక్టార్‌లో రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం లక్ష కోట్లు మాత్రమే వ్యయం జరిగినట్లు తేలింది. ఈ విభాగంలో అత్యంత కీలకమైన విద్య, వైద్యం, గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి, పారిశుధ్యం వంటి అంశాలు ఉండటం గమనార్హం. ఎకనామిక్ రంగంలో కూడా 58 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, ఫిబ్రవరి వరకు 42 వేల కోట్లు మాత్రమే వ్యయం జరిగింది. కొన్ని ముఖ్యమైన రంగాల్లో వ్యయాన్ని అధ్యయనం చేస్తే నీటిపారుదల, పరిశ్రమలు, విద్యుత్, పట్టణాభివృద్ధి, వ్యవసాయం, పారిశుధ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో ఆశించిన పనులు జరగలేదని కనిపిస్తోంది.

వ్యవసాయ రంగానికి సంబంధించి రూ. 14,817 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినప్పటికీ ఫిబ్రవరి వరకు కేవలం రూ. 10వేలకోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గ్రామీణాభివృద్ధిలో కూడా రూ.16,460 కోట్లు ఖర్చు చేయాలని భావించగా రూ. 12,990 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.అత్యంత కీలకమైన నీటిపారుల రంగంలో కనీస స్థాయిలో కూడా పనులు జరగలేదని తెలుస్తోంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ. 19,310 కోట్లు కేటాయించగా, ఫిబ్రవరి వరకు కేవలం రూ.5,889 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తేలింది. విద్యుత్ రంగంలో కూడా 14 వేల కోట్లు వరకు కేటాయింపులు జరగ్గా రూ. 10 వేలకోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

సిఎఎపై వైసిపి వైఖరేంటి? : కొలనుకొండ శివాజి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముస్లిములను ఆందోళనకు, అభద్రతాభావానికి గురిచేసే పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), జాతీయ పౌర పట్టిక (ఎన్‌ఆర్‌సి) అమలుపై వైసిపి వైఖరి ఏమిటి? అని ఎపిసిసి ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజి ప్రశ్నించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వ వైఖరి అవలంభిస్తోన్న ప్రధాని మోడీకి వైసిపి అన్ని విధాలా సహకరిస్తోందని ఆరోపించారు. పార్లమెంటు ఉభయ సభల్లో 30 మంది సభ్యులున్నా రాష్ట్రానికి ఏం చేశారని సిఎం జగన్‌ను నిలదీశారు. రూ.13 లక్షల కోట్ల అప్పు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఉద్యోగుల వేతనాలు, తెచ్చిన రుణాలకు వడ్డీ చెల్లించేందుకు కూడా రాష్ట్ర ఆదాయం సరిపోవటం లేదని అన్నారు. ప్రజల నెత్తిన అప్పుల బండ పెట్టినందుకు వైసిపికి ఓట్లేయాలా? పథకాల పేరుతో బటన్లు నొక్కి చిల్లర విదిలించినందుకు ఓట్లేయాలా? పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయనందుకు ఓట్లేయాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు

మిమ్స్ ఉద్యోగుల ఆందోళన

- సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బకాయి ఉన్న ఏడు డిఎలు ఇవ్వాలని, వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ విజయనగరం కలెక్టరేట్ వద్ద మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు ధర్నా చేశారు. యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద అంతకుముందు మానవహారం నిర్వహించారు. మిమ్స్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం చేపట్టారు. మిమ్స్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు టివి. రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ మాట్లాడారు. మిమ్స్ యాజమాన్యం జిల్లా అధికార యంత్రాంగాన్ని, లేబర్ అధికారులను, పోలీసులను తప్పుదారి పట్టిస్తోందన్నారు. రెండోవైపు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సస్పెండ్లు, వేధింపులు ఆపాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తదితర డిమాండ్లతో 55 రోజులుగా ఉద్యోగులు అనేక రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం గాని, అధికారులు గాని పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించిన ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం యాజమాన్యానికి తగునా? అని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం కోసం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు, ఉద్యోగులు కామునాయుడు, అప్పలనాయుడు, నాగభూషణం, నర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అసమానతలు

'అన్నపు రాశులు ఒకచోట.. ఆకలి మంటలు ఒకచోట.. హంస తూలికలు ఒక చోట.. అలసిన దేహాలు ఒకచోట.. సంపద అంతా ఒకచోట.. గంపెడు బలగం ఒకచోట..' అంటూ కొన్ని దశాబ్దాల క్రితం ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు అసమానతలపై ధర్మాగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. నేటికీ అవి పెచ్చుమీరుతూనే ఉన్నాయి. అనంతపురం కలెక్టరేట్‌కు సమీపంలోనే దళిత మహిళ అంజలి ఆకలితో అలమటిస్తూ.. కన్నుమూసింది. మరోవైపు భారత్ బ్రిటీష్ రాజ్ నుంచి బిలియనీర్ రాజ్‌గా మారిందని ప్రపంచ అసమానతల ల్యాబ్ నివేదిక ఎత్తిచూపింది.

ప్రభుత్వ ఆదాయమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకే ఖర్చు చేసేస్తున్నాయని, ప్రజలను బిచ్చగాళ్లుగా చేస్తున్నారని కార్పొరేట్, మీడియాలో ప్రచారం నిత్యం హోరెత్తిపోతూనే ఉంది. మీడియాలో సింహ భాగాన్ని ఆక్రమించిన గోడీ మీడియా సంగతి ఇక చెప్పనక్కరలేదు. మద్యానికి బానిసై వేధించుకుతినే భర్త, తిండి లేక అలమటిస్తూ అడుక్కుంటున్న ముగ్గురు బిడ్డలు, రోజుల తరబడి ఆహారం లేక బక్కచిక్కి ఆకలితో మరణించిన అంజలి ఉదంతం.... ఆ ప్రచారంలోనూ, నేటి సంక్షేమ పథకాల అమలులోనూ ఉన్న డొల్లతనాన్ని ఎత్తిచూపుతున్నాయి. అంజలి, ఆమె పిల్లలకు ఆధార్ కార్డే లేదు. ఇంటింటికీ సంక్షేమ పథకాలందిస్తున్నామంటున్న ప్రభుత్వాలకు, అధికారులకు, వాలంటీర్లకు ఇల్లేలేని ఆమె కనిపించనేలేదు. కనీసం బియ్యం అందినా... అంజలి ప్రాణం నిలబడేదని చెబుతున్న స్థానికుల మాటలు చేదు నిజాలను కళ్లముందుంచుతున్నాయి. 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో.. మరీ ముఖ్యంగా 2000 నుంచీ విపరీతంగా పెరిగిపోయిన ఆర్థిక అసమానతలు పేదల ఆకలిచావులకు, రైతుల ఆత్మహత్యలకు కారణ భూతమవుతున్నాయి. 15 కోట్ల మంది నిరుపేదలు ఒక్కపూట తిండికోసం అల్లాడుతున్నారని తాజా నివేదిక ఎత్తిచూపింది. 144 కోట్ల మంది ప్రజలు నా అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు అని నిత్యం ప్రధాని మోడీ వల్లెవేస్తుండగానే... ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాలకు గాను అట్టడుగున 111వ స్థానానికి మనదేశం దిగజారింది. 2015 నుంచి పురోగతి శూన్యమని గ్లోబల్ హంగర్ ఇండెక్స్ తేల్చిచెప్పింది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లోనే 38 శాతం మంది పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కార్పొరేట్ల ఆదాయం, వారి దురాశే పేదరికాన్ని రోజురోజుకూ వృద్ధి చేస్తోందని ఆక్స్‌ఫామ్ తేల్చిచెప్పింది.

1947 నుంచి 80 వరకూ అసమానతలు తగ్గుముఖం పట్టగా, నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో అసమానతలు పెరిగాయి. 2014లో మోడీ ప్రభుత్వం వచ్చాక సంపద కేంద్రీకరణ మరింత పెరిగిపోయింది. 1951లో 11.5 శాతం జాతీయాదాయం మాత్రమే వారి చేతుల్లో ఉండేది. 10 శాతం సంపన్నుల చేతిలో 1951లో 36.7 శాతం సంపద ఉండగా, 2022 నాటికి 57.7 శాతానికి పెరిగిపోయింది. అంతేలే పేదల గుండెలు.. అశ్రువులే నిండిన కుండలు అని మహాకవి శ్రీశ్రీ అన్నట్లు పేదల బతుకులు రోజురోజుకూ తీసికట్టుగా మారిపోతున్నాయి. దిగువన ఉన్న 50 శాతం మంది ఆదాయం 1951లో 20.6 శాతం ఉండగా, 2022 నాటికి 15 శాతానికి పడిపోయింది. జనాభాలో దాదాపు 40 శాతంగా ఉన్న మధ్యతరగతి ఆదాయం కూడా 42.8 శాతం నుంచి 27.3 శాతానికి తగ్గిపోయింది. 2022లో మనదేశ జాతీయాదాయంలో 22.6 శాతం, 40.10 శాతం ఆస్తి ఒకశాతం సంపన్నుల చేతిలో ఉంది. 1991లో ఒకే ఒక శతకోటీశ్వరుడు ఉంటే 2022 నాటికి 162కి పెరిగిపోయింది. ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి విషయాలలోనూ ప్రభుత్వ పెట్టుబడులు సగటు భారతీయుల స్థితిగతులను మార్చేకన్నా సంపన్నులకు కట్టబెట్టేందుకు దోహదం చేస్తున్న దుస్థితిని నివేదిక ఎత్తిచూపింది. బడా పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వానికి మధ్య సంబంధాలు పెరిగిపోవడాన్ని, ఏక వ్యక్తి కేంద్రంగా నిరంకుశ పాలనకు దారితీస్తుందని హెచ్చరించింది. హిందూ మతతత్వ రాజకీయాలు, కార్పొరేట్ క్యాపిటల్ కలిసి దేశాన్ని లూటీ చేసిన పరిస్థితుల్లో ప్రముఖ ఆర్థికవేత్తలు థామస్ పికెట్టి, లూకాస్ ఛాన్సెల్, నితిన్‌కుమార్ భారతి, అన్మోల్ సోమంచి తదితరులు రూపొందించిన ఈ నివేదిక ప్రస్తుత పరిస్థితిని కళ్లకు కట్టాయి. తాజాగా ఎన్నికల బాండ్ల విషయంలోనూ మోడీ సర్కారుకు, కార్పొరేట్లకు ఉన్న అనుబంధాన్ని తేటతెల్లం చేసింది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మతతత్వ, కార్పొరేట్ రాజ్‌ను మట్టికరిపించాలి. అందుకు ఉక్కు సంకల్పం తీసుకోవాలి.

మహనీయుల మాట



దూరానికి...
ఆనందంగానూ,
దగ్గరికి...
విషాదంగానూ
కనిపించేదే జీవితం.

- చార్లీ చాప్లిన్

Charlie Chaplin

విశ్లేషణ

మాదకద్రవ్యాల మార్కెట్‌గా భారత్!

> ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో మాదక ద్రవ్యాల తయారీ, సరఫరా ఒకటి. లాటిన్ అమెరికాలో ముఠాలు అక్కడి ప్రభుత్వాల కూల్చివేతకు, ప్రజాస్వామ్యానికే ముప్పుగా ఈ ముఠాలు పరిణమించాయి. మన దేశ భద్రతకూ ప్రమాదం వస్తున్నదని అనేక మంది హెచ్చరిస్తున్నారు. గతంలో మన దేశం మాదకద్రవ్యాల సరఫరా మార్పిడి కేంద్రంగా ఉండగా ఇప్పుడు ఒక పెద్ద మార్కెట్‌గా కూడా రూపొందినట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇటీవలి సంవత్సరాలలో భారీ మొత్తాలలో పట్టుబడుతున్నాయి. గత ఏడాది పాకిస్తాన్ నుంచి వచ్చిన రూ.25 వేల కోట్ల విలువగల మాదక ద్రవ్యాలను మన అధికారులు పట్టుకున్నారు. అంతకు ముందు గుజరాత్ లోని ముంద్రా రేవుకు వచ్చిన రూ. 21 వేల కోట్ల విలువగల మూడు వేల కిలోల మాదక ద్రవ్యాలను పట్టుకున్న అంశం తెలిసిందే. రవాణా జరుగుతున్న వాటిలో పట్టుకుంటున్న మొత్తాలు స్వల్పమే! గతేడాది 650 బిలియన్ డాలర్ల విలువ గల లావాదేవీలు జరిగినట్లు, ఇది చట్ట విరుద్ధమైన ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల్లో 30 శాతమని అంచనా. మాదకద్రవ్యాల ముఠాలు మన దేశంపై కేంద్రీకరిస్తున్నట్లు పట్టుబడుతున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి.



బ్రెజిల్ నుంచి విశాఖ రేవుకు భారీ మొత్తంలో ఒక కంటెయినర్‌లో వచ్చిన మాదక ద్రవ్యాల గురించి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. 'సంధ్య ఆక్వా కంపెనీ' చిరునామాతో వచ్చిన వాటి మార్కెట్ విలువ యాభై వేల కోట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఆక్వా మేత తయారీకి అవసరమైన పొడి ఈస్టు పులియపెట్టేందుకు అవసరమైన శిలీంధ్ర(ము)ను తెప్పించామే తప్ప దానిలో మాదక ద్రవ్యాల గురించి తమకు తెలియదని సదరు కంపెనీ చెబుతోంది. దీని వెనుక బిజెపి, తెలుగుదేశం, వైసిపి నేతలు కంపెనీ యజమానులతో సంబంధాల గురించి పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. బ్రెజిల్ ఎన్నికల్లో లూలా గెలిచినపుడు వైసిపి పక్ష నేతగా అభినందనలు పంపానే తప్ప వేరే సంబంధాలేవీ లేవని విజయసాయి రెడ్డి ప్రకటించుకున్నారు. సాక్షి పత్రిక వెలువరించిన కథనం తన ప్రతిష్టకు భంగం కలిగించినందున రూ.20 కోట్లకు దావా వేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రకటించారు. వివరాలు పూర్తిగా తెలియక ముందే చంద్రబాబు, లోకేష్ ముందుగానే స్పందించారంటే వారికి ముందే తెలుసు అన్నట్లుగా వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విశాఖ రేవులో రాష్ట్ర అధికారులు సిబిఐకి సహకరించలేదనే విమర్శలు వచ్చాయి. వైసిపి నేత అభినందనలు తెలిపారంటే మాదక ద్రవ్యాలతో లూలాకూ సంబంధం ఉండవచ్చనే అనుమానాలు కలిగే విధంగా కొన్ని పత్రికల్లో రాయడం జుగుప్సాకరం.

ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో మాదక ద్రవ్యాల తయారీ, సరఫరా ఒకటి. లాటిన్ అమెరికాలో ముఠాలు అక్కడి ప్రభుత్వాల కూల్చివేతకు, ప్రజాస్వామ్యానికే ముప్పుగా ఈ ముఠాలు పరిణమించాయి. మన దేశ భద్రతకూ ప్రమాదం వస్తున్నదని అనేక మంది హెచ్చరిస్తున్నారు. గతంలో మన దేశం మాదకద్రవ్యాల సరఫరా మార్పిడి కేంద్రంగా ఉండగా ఇప్పుడు ఒక పెద్ద మార్కెట్‌గా కూడా రూపొందినట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఇటీవలి సంవత్సరాలలో భారీ మొత్తాలలో పట్టుబడుతున్నాయి. గత ఏడాది పాకిస్తాన్ నుంచి వచ్చిన రూ.25 వేల కోట్ల విలువగల మాదక ద్రవ్యాలను మన అధికారులు పట్టుకున్నారు. అంతకు ముందు గుజరాత్ లోని ముంద్రా రేవుకు వచ్చిన రూ.21 వేల కోట్ల విలువగల మూడు వేల కిలోల మాదక ద్రవ్యాలను పట్టుకున్న అంశం తెలిసిందే. రవాణా జరుగుతున్న వాటిలో పట్టుకుంటున్న మొత్తాలు స్వల్పమే! గతేడాది 650 బిలియన్ డాలర్ల విలువ గల లావాదేవీలు జరిగినట్లు, ఇది చట్ట విరుద్ధమైన ప్రపంచ ఆర్థిక కార్యకలాపాల్లో 30 శాతమని అంచనా. మాదకద్రవ్యాల ముఠాలు మన దేశంపై కేంద్రీకరిస్తున్నట్లు పట్టుబడుతున్న ఉదంతాలు వెల్లడిస్తున్నాయి. లాటిన్ అమెరికా దేశాల సంఘటిత ముఠాలు ఆసియా, అందులోనూ మన దేశం మీద కేంద్రీకరించటానికి కారణం నడమంత్రపు సిరి వచ్చిన కుటుంబాలు, వారి సంపదలు పెరగటంతో పాటు మాదక ద్రవ్యాల వాడకం కూడా పెరుగుతుండడమే. అమెరికా, ఇతర ధనిక దేశాలలో వీటి వినియోగం గరిష్ట స్థాయికి చేరి మార్కెట్ పెరగకపోవటం, సింథటిక్ డ్రగ్స్‌కు ప్రాధాన్యత ఇవ్వటం వంటి కారణాలతో కొత్త మార్కెట్ల వేటలో మనదేశం మీద కేంద్రీకరించారు. కొకెయిన్ తయారీకి అవసరమైన కోకా ఉత్పత్తి, దిగుబడి ఇటీవలి కాలంలో లాటిన్ అమెరికాలో విపరీతంగా పెరిగింది. కొత్త ప్రాంతాలు, దేశాలకు అది విస్తరించింది. మార్కెట్‌లో పోటీ, సరఫరాకు కొత్త మార్గాలను వెతుకుతున్నారు.

మాదక ద్రవ్యాల మాఫియా కుట్రలకు బలైన వారిలో ప్రస్తుత బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డిసిల్వా ఒకరు. లాటిన్ అమెరికాలో అనేక మంది రాజకీయ నేతలూ, మాఫియా డాన్లకు పెద్ద తేడా కనపడదు. అనేక దేశాల్లో వీరు ప్రజాస్వామిక, వామపక్ష నేతల సారధ్యంలో ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చివేయటం, అనేక మంది నేతల అపహరణ, హత్యల్లో భాగస్వాములు. బ్రెజిల్, మెక్సికో మాదక ద్రవ్య మాఫియాలకు పెట్టింది పేరు. వారు మిలిటరీతో సహా అన్ని రంగాలలో ప్రవేశించారు. అనేక దేశాల పాలకులను తెర వెనుక ఉండి నడిపించేది వారే. వామపక్ష ఉద్యమాలను అడ్డుకొనేందుకు అమెరికా ఇలాంటి శక్తులకు పూర్తి మద్దతు, అవసరమైన మారణాయుధాలను అందిస్తోంది. వారిని ప్రజాస్వామిక పరిరక్షకులుగా చిత్రిస్తోంది. బ్రెజిల్‌లో ఇలాంటి ముఠాలను అడ్డుకొనేందుకు, రవాణా నిరోధానికి లూలా ప్రభుత్వం త్రివిధ దళాల నుంచి వేలాది మిలిటరీ, ఇతర భద్రతా సిబ్బందిని రేవులు, విమానాశ్రయాల్లో నియమించాల్సి వచ్చిందంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. 2023 నవంబరులో ప్రారంభించిన వేట ఈ ఏడాది మే నెల వరకు జరుగుతుందని లూలా ప్రకటించారు. దీన్ని అడ్డుకొనేందుకు మాఫియా గ్యాంగులు అనేక బస్సులు, ఒక రైలును దగ్ధం చేశాయి. అనేక నగరాల్లో ఈ శక్తుల ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయలేని స్థితి ఉంది. ఒక వైపు ఈ ముఠాలతో చేతులు కలిపిన రాజకీయ ప్రత్యర్ధులు, మరోవైపు ఈ గ్యాంగ్‌లను ఎదుర్కొనేందుకు లూలా పని చేయాల్సి వస్తోంది. బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్ తరలించడానికి ఈ అణచివేత చర్యలు ఒక కారణం కావచ్చు.

కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిన తరువాత మాదక ద్రవ్యాల రవాణా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కొకెయిన్ పెద్ద ఎత్తున సరఫరా అవుతోంది. ఒక టన్ను ఆకు బొలీవియా వంటి చోట్ల వెయ్యి డాలర్లకు దొరికితే ఐరోపా రేవుల్లో 35 వేల డాలర్లు పలుకుతోంది. అది వినియోగదారుల దగ్గరకు వచ్చేసరికి మరికొన్ని రెట్లు అవుతుంది. కోకా ఆకుల ఉత్పత్తి ప్రపంచ కేంద్రంగా లాటిన్ అమెరికా ఉంది. మిగతా వాటి ఉత్పత్తి కూడా ఎక్కువే. గతంలో కరీబియన్ ప్రాంతం నుంచి రవాణా జరిగితే ఇప్పుడు బ్రెజిల్ నుంచి ఎక్కువగా ఉంది. వంద సంవత్సరాల క్రితమే వీటిపై నిషేధం పెట్టినప్పటికీ పెరుగుతోంది తప్ప తగ్గటం లేదు. డ్రగ్స్ ముఠాలతో పాటు వారికి అవసరమైన ఆయుధాలను అందచేసే పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నాయి. ప్రస్తుతం మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, సరఫరా అన్నీ వికేంద్రీకరణ కావటంతో ఎక్కడైనా పట్టుబడిన వారు తప్పితే మిగతా నేరగాళ్లు తప్పించుకుంటున్నారు. బ్రెజిల్ అధ్యక్షుడిగా పని చేసిన పచ్చి మితవాది జైర్ బోల్సనారో మాదక ద్రవ్యాల మాఫియాల సంబంధాలు జగమెరిగిన సత్యం. బోల్సనారో మీదే ప్రస్తుత వామపక్ష అధ్యక్షుడు లూలా గెలిచాడు. బోల్సనారో ఏలుబడిలో రియో నగర శివార్లలో మాఫియా ముఠాలు పదిహేడు లక్షల మంది నివసించే బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్ నగరమంతటి ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు విశ్లేషకులు వెల్లడించారు. అక్కడ వారే సర్వస్వం. ఇలాంటి వారు ప్రజాస్వామ్యానికి ముప్పు అని వేరే చెప్పనవసరం లేదు. ఇలాంటి గ్యాంగులు వున్నందునే నేరాలు అదుపులో ఉంటున్నట్లు గతంలో బోల్సనారో బహిరంగంగా ప్రశంసలు కురిపించాడు. తుపాకులపై ఆంక్షలు తొలగించి వాటిని సులభంగా కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించాడు.

మూడు దశాబ్దాల క్రితం 1993లో బ్రెజిల్ సావోపాలో నగర జైల్లో నేరగాళ్ల మధ్య కొట్లాట జరిగింది. కారణం ఏమిటంటే ఫస్ట్ కాపిటల్ కమాండ్ అనే కొత్త మాఫియా ఏర్పడటమే. ఇప్పుడది లాటిన్ అమెరికాలో, ప్రపంచంలో అతి పెద్ద ముఠాగా ఎదిగింది. దానిలో నలభైవేల మంది జీవిత కాల సభ్యులు, మరో అరవై వేల మంది దానితో సంబంధాలు కలిగి ఉన్నారు. వారు వివిధ దేశాల్లో విస్తరించారు. పోర్చుగల్ రాజధాని లిస్బన్ నగరంలోని జైళ్లలో ఈ ముఠాకు చెందిన వెయ్యి మంది ఉన్నారని అక్కడి అధికారులే గతేడాది వెల్లడించారు. ఈ ముఠా నైజీరియాలో కూడా పెద్ద ఎత్తున విస్తరించింది. మన దేశంలో అనేక మంది నైజీరియన్లు మాదకద్రవ్యాలతో పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. కొందరు చెబుతున్నదాన్ని బట్టి ఒక నైజీరియన్ మన దేశంలో డ్రగ్ మాఫియాను అదుపు చేస్తున్నట్లు వార్తలు. ప్రపంచంలో చీమ చిటుక్కుమన్నా పసిగట్టే శక్తి అమెరికా సిఐఎ, ఎఫ్‌బిఐలకు ఉందని చెబుతారు. పక్కనే ఉన్న మెక్సికో నుంచి వస్తున్న మాదకద్రవ్యాలను ఎందుకు అరికట్టలేకపోతోంది? నిజానికి చేతగాక కాదు. ఆ ముఠాలతో అమెరికాలో ఉన్నవారికి ఉన్న లావాదేవీలే కారణం. అక్రమంగా ప్రవేశించేవారితో అమెరికాలోని పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలలో చౌకగా పనిచేయించుకుంటారు. మాదక ద్రవ్యాలను తెప్పించుకుంటారు. అమెరికా-మెక్సికో సరిహద్దులో డ్రగ్ మాఫియాదే రాజ్యం. వారికి తెలియకుండా అక్రమంగా ప్రవేశించేవారు ఉండరు. అక్కడి నుంచి మాదకద్రవ్యాల సరఫరా జరుగుతుంది. ఫెంటానిల్ అనే మత్తు పదార్థం ఒక బిళ్ల తయారీకి పది సెంట్లు (ఒక డాలరుకు 100 సెంట్లు) ఖర్చు అవుతుంది. దాన్ని ఔషధం పేరుతో నకిలీ మందుల చీటీలను సృష్టించి కొనుగోలు చేసి పది నుంచి 30 డాలర్ల వంతున అమ్ముతారు. పది కిలోల ఫెంటానిల్ 50 వేల డాలర్లకు దొరికితే దాన్ని రెండు కోట్ల డాలర్లకు విక్రయిస్తారు. అమెరికాలో దీన్ని వాడి 2022లో లక్ష తొమ్మిది వేల మంది మరణించినట్లు నమోదైంది.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ దాన్ని ఆసరా చేసుకొని ఇష్టంలేని ప్రభుత్వాలను కూల్చేందుకు, ప్రజా ఉద్యమాలను దెబ్బ తీసేందుకు ముఠాలను అనేక దేశాల్లో అమెరికా ప్రోత్సహించింది. చివరికి అవి ఏకు మేకైనట్లుగా సంఘటిత ముఠాలుగా ఏర్పడి దేశాలనే శాసించే స్థితికి చేరాయి. తమలో తాము ఘర్షణ పడకుండా ఎవరి ప్రాంతంలో వారు దందా చేసుకొనేందుకు స్వతంత్ర (కార్టెల్స్) సంస్థలను ఏర్పాటు చేసుకొనే స్థాయికి ఎదిగాయి. అమెరికాలో తొలిసారి 1968లో అధ్యక్షుడిగా గెలిచిన రిచర్డ్ నిక్సన్ విధిలేని పరిస్థితిలో మాదక ద్రవ్యాలు పౌరుల తొలి శత్రువు అని ప్రకటించాడు. అప్పటికే హెరాయిన్, మార్జువానా అమెరికాలో విపరీతంగా పెరిగి, కొకెయిన్ రంగంలోకి వచ్చింది. మార్కెట్ ఎంతో లాభసాటిగా ఉండటంతో కార్టెల్స్‌కు శ్రీకారం చుట్టారు. ఇవి ఎంతగా ఎదిగాయంటే కరీబియన్ ప్రాంతంలో కొన్ని దీవులను కొనుగోలు చేసి అక్కడ ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేసి సరకు రవాణాకు విమానాలను కూడ కొనుగోలు చేశాయి. అలాంటి సంస్థలలో విబేధాలు తలెత్తి మార్కెట్ ఆక్రమణకు కొత్త సంస్థలను ఉనికిలోకి తెచ్చారు. ప్రత్యర్థులను అంతం చేసేందుకు సాయుధ ముఠాలనూ రంగంలోకి తెచ్చారు. మాదక ద్రవ్యాల వ్యాపారం లాభసాటిగా ఉండటంతో ఉగ్రవాద సంస్థలు ఆ వైపు మళ్లాయి. అందువలన అవి చేసే కార్యకలాపాలను నార్కో టెర్రరిజం అని పిలుస్తున్నారు.

వివిధ రూపాల్లో విస్తరిస్తున్న డ్రగ్ మాఫియా భారత్‌లోనూ జడలు విప్పుతోంది. తస్మాత్ జాగ్రత్త! ★



ఎం. కోటేశ్వరరావు

విమర్శ

ఎలక్టోరల్ బాండ్లు - మీడియా స్వతంత్రతపై రాజీ

> పైన ప్రస్తావించుకున్న వార్తా సంస్థలు గత కొన్నేళ్ళుగా బి.జె.పి అనూకూల వైఖరిని బహిరంగంగానే అనుసరిస్తున్నాయి. మోడీ, ప్రభుత్వ విధానాలను విమర్శించే ఏ జర్నలిస్టునూ తమ సంస్థల్లో వుంచుకోవడానికి కార్పోరేట్ మీడియా సిద్ధంగా లేదు. తమకు ఎంత లాభం, తాము ఎంత ఇస్తాము అన్న క్విడ్ ప్రో కో విధానాలే నడుస్తున్నాయి.



సుప్రీంకోర్టు ఆదేశాలతో 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించిన ఎన్నికల బాండ్ల వివరాలను చూసి దేశం విస్తుపోయింది. కార్పోరేట్ దిగ్గజాలు క్విడ్ ప్రో కో (నీకు ఇంత నాకు అంత) పద్ధతిలో రాజకీయ పార్టీలకు వేల కోట్ల రూపాయలు విరాళాలిచ్చిన వైనం అలా వుంది మరి!

దేశంలోని అతి పెద్ద ప్రభావవంతమైన న్యూస్ టెలివిజన్ నెట్‌వర్క్‌లు, వార్తా పత్రికలు, మ్యాగజైన్, పోర్టల్, ఓ.టి.టి యజమానులు రాజకీయ పార్టీలకు భారీ మొత్తంలో విరాళాలు అందజేసే వారిలో ఒకరిగా మారారు. పాక్షికంగానైనా రాజకీయ నిధుల వివరాలు బహిర్గతం కావడంతో బడా వ్యాపారులతో వీరికున్న సంబంధాలు ప్రస్ఫుటమయ్యాయి. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభమని చెప్పుకునే మీడియా సమర్థతపై, స్వతంత్రతపై ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ముంబైకి చెందిన క్విక్ సప్లై చైన్ ప్రైవేట్ లిమిటెడ్ 410 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. 'జాబ్ కార్ట్'లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రస్తుతం డైరెక్టర్లుగా ఉన్న విపుల్ ప్రాణ్‌లాల్ మెహతా, తపస్ మిత్రాలకు ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్‌తో బలమైన సంబంధాలున్నాయి. తపస్ మిత్ర రిలయన్స్ ఆయిల్, పెట్రోలియం, రిలయన్స్ ఫైర్ బ్రిగేడ్స్, రాల్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిలయన్స్ ఫస్ట్, రిలయన్స్ పాలిస్టర్స్‌లో డైరక్టర్‌గా కూడా ఉన్నారు.

వ్యక్తులుగా బాండ్లు కొనుగోలు చేసిన వారిలో లక్ష్మీ మిట్టల్ అగ్రస్థానంలో వుండగా లక్ష్మీదాస్ వల్లభదాస్ రెండవ స్థానంలో ఉన్నారు. వీరు 25 కోట్ల వ్యక్తిగత బాండ్లను కొనుగోలు చేశారు. 'బిజినెస్ లైన్' ప్రకారం...384 కోట్ల రూపాయల బాండ్లను కొనుగోలు చేసిన 374 మందిలో లక్ష్మీ మిట్టల్ ముఖ్యమైన వారు.

రిలయన్స్ కంపెనీ స్వాధీనం చేసుకున్న నెట్‌వర్క్ 18 మీడియా గ్రూపులో 6 కంపెనీలకు లక్ష్మీదాస్ డైరెక్టర్‌గా ఉన్నట్లు "రిపోర్టర్స్ కలెక్టివ్" సంస్థ గుర్తించింది. 1 కోటి రూపాయల విలువైన 25 బాండ్లను 2023 నవంబరు 17న వ్యక్తిగత దాత హోదాలో కొనుగోలు చేశారు.

రిలయన్స్ గ్రూపులో కొద్దిపాటి వాటా కలిగిన మీడియా మాట్రిక్స్ వరల్డ్‌వైడ్ అనే సంస్థ (ఎం.ఎన్ మీడియా వెంచర్స్) నవంబరు 2022లో 5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. నెక్స్‌జీ డివైజెస్ బోర్డు సభ్యులలో ఒకరైన సురేంద్ర లునియా ఎన్‌డిటివిలో 29.18 శాతం వాటాను అదానీ గ్రూపుకు గత సంవత్సరం విక్రయించాడు.

ఇన్ఫోటల్ బిజినెస్ సొల్యూషన్స్, ఇన్ఫోటల్ ఎంటర్‌ప్రైజెస్, మేన్‌కైండ్ ఫార్మాలలో కూడా సురేంద్ర లునియా బోర్డు సభ్యునిగా వున్నారు. నెక్స్‌జీతో కలిసి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.79 కోట్ల విరాళాలను వారు రాజకీయ పార్టీలకు ఇచ్చారు.

సన్ టీవీ నెట్‌వర్క్ నుండి 10 కోట్ల విలువైన బాండ్లను 2021 ఏప్రిల్ 6, 2022 జనవరి 11 మధ్యలో స్వీకరించినట్లు డి.ఎం.కె పార్టీ 2024 మార్చి 17న ఎన్నికల సంఘానికి తెలిపింది.

తమిళనాడుకు చెందిన సన్ టీవీని కళానిధి మారన్ 1993లో స్థాపించారు. ఈ మెగా మీడియా నిర్వహిస్తున్న కాల్ రేడియో లిమిటెడ్, సౌత్ ఏషియా ఎఫ్.ఎమ్ లిమిటెడ్ 2021 ఏప్రిల్ 3న రెండు విడతలుగా రూ.7 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఇదే సమయంలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నాయి.

సన్ టీవికి 6 భాషల్లో 35 టీవీ ఛానళ్లు ఉన్నాయి. 27 దేశాలలో 140 కోట్ల భారతీయ కుటుంబాలకు ఈ ఛానళ్ల ప్రసారాలు వెళతాయి. 69 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు, 3 దిన పత్రికలు, 6 మ్యాగజైన్లు ఉన్నాయి.

భారతదేశంలో అతి పెద్ద డిటిహెచ్ ప్రొవైడర్లలో ఇది ఒకటి. సన్ పిక్చర్స్ అనే ఫిల్మ్ డివిజన్ ఉంది. ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును, దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్ కేప్ జట్లులను ఈ గ్రూప్ సొంతం చేసుకుంది.

ఎలక్టోరల్ బాండ్ల దాతలలో మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రెండవ స్థానంలో ఉంది. అంతేకాక అతి పెద్ద టెలివిజన్ న్యూస్ నెట్‌వర్క్‌లలో ఒకటైన టీవీ9 భారత్‌వర్ష్ వీరిదే. తెలుగుతో బాటు 7 భాషల్లో 15 రాష్ట్రాల్లో న్యూస్ నెట్‌వర్క్ సామ్రాజ్యాన్ని విస్తరించింది. హైదరాబాద్‌లో ఉన్న అసోసియేటెడ్ బ్రాడ్ కాస్ట్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలో ఇది నడుస్తోంది.

ప్రభుత్వ అనుకూల వార్తలను ప్రసారం చేయటంలో ఈ ఛానెల్ పెట్టింది పేరు. ఎలక్షన్ కమిషన్ వివరాల ప్రకారం రూ. 966 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను మేఘా ఇంజనీరింగ్ 2019 ఏప్రిల్, 2024 జనవరి మధ్యలో కొనుగోలు చేసింది. 2018-2019 మధ్య కాలంలో వెలుగులోకి రాని వాటిని కూడా కలుపుకుంటే ఈ మొత్తం ఇంకా ఎక్కువగానే ఉంటుంది.

కార్పోరేట్ కంపెనీల యాజమాన్యాల కింద ఉంటే మీడియా వ్యాపార ప్రయోజనాల కోసం, ప్రాజెక్టుల్లో కాంట్రాక్టుల కోసం లాబీయింగ్ చేస్తాయి.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులలో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులను ఈ కంపెనీ చేజిక్కించుకున్న విషయం తెలిసినదే.

టీవీ9 భారత్‌వర్ష్‌లో జరిగిన ఒక టీవీ చర్చల్లో సమాజ్‌వాది పార్టీ అధికార ప్రతినిధి సునీల్ సజన్ మాట్లాడుతూ పెద్ద జర్నలిస్టులని చెప్పుకుంటున్న ఎవరూ ఎలక్టోరల్ బాండ్ల గురించి గానీ....వాటి కొనుగోలులో కేంద్ర ఏజన్సీలు ఎలాంటి ప్రభావం చూపాయనేదిగానీ కనీసం చర్చించలేదన్నారు. "మోడీ గెలుస్తారు-కానీ ఎలా గెలుస్తారో" ఈ బాండ్ల బండారాన్ని బట్టి అర్థమవుతోందన్నారు. టీవీ యాంకర్‌గా ఉన్న గౌరవ్ అగర్వాల్ రాబోయే ఎన్నికలో మోడీ ఎలా గెలుస్తారో చెప్పాలని ప్యానలిస్ట్‌లను అడగటంతో చర్చ పక్కకు పోయింది. దీన్నిబట్టి ఈ న్యూస్ ఛానళ్లు ఏ చర్చలను ఎవరికి అనుకూలంగా మరలుస్తాయో అర్థమవుతుంది.

పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా పెద్ద ఎత్తున ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేశారు. ఆయనను అనుసరించే మీడియా గ్రూపులు అనేకం ఉన్నాయి. గోయెంకా గ్రూపు 609 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు, ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా మరో 100 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చింది. ఎలక్షన్ కమిషన్ వివరాల ప్రకారం హల్దియా ఎనర్జీ లిమిటెడ్, ధరైవాల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్, ఫిలిప్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్, పిసిబిఎల్‌గా పిలవబడే క్రిసెంట్ పవర్ లిమిటెడ్, ఆర్‌పిఎస్‌జీ వెంచర్లు మొత్తం 5 కంపెనీల నుండి ఈ బాండ్లను కొన్నాయి.

పైన ప్రస్తావించుకున్న వార్తా సంస్థలు గత కొన్నేళ్ళుగా బి.జె.పి అనూకూల వైఖరిని బహిరంగంగానే అనుసరిస్తున్నాయి. మోడీ, ప్రభుత్వ విధానాలను విమర్శించే ఏ జర్నలిస్టునూ తమ సంస్థల్లో వుంచుకోవడానికి కార్పోరేట్ మీడియా సిద్ధంగా లేదు. తమకు ఎంత లాభం, తాము ఎంత ఇస్తాము అన్న క్విడ్ ప్రో కో విధానాలే నడుస్తున్నాయి.

ప్రముఖ హాలీవుడ్ రిపోర్టర్ ప్రారంభించబోయే లైఫ్‌స్టైల్ మ్యాగజైన్ "ఎస్క్వైర్"లో కూడా గోయెంకా గ్రూపుకు వాటాలు వున్నాయంటే వీరి సంబంధాలు ఏ స్థాయిలో వున్నాయో అర్థం చేసుకోవచ్చు.

గోవాకు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ టెంపో ఇండస్ట్రీస్, దాని అనుబంధ సంస్థలతో కలిసి రూ. 1.5 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల కోసం ఖర్చు చేసింది. ఈ కంపెనీ మైనింగ్, నౌకా నిర్మాణం, ఫుడ్ ప్రోసెసింగ్‌లలో భారీ పెట్టుబడులున్నాయి. ఆసక్తికర అంశం ఏమిటంటే గోవా లోని ప్రముఖ దిన పత్రిక నవ్హింద్ టైమ్స్, మరాఠీ దిన పత్రిక నవప్రభ వీరివే.

బడా కార్పొరేట్ల గుత్తాధిపత్యం దిశగా భారతదేశ మీడియా చేరుకుంది. వీరు తమ వ్యాపార విస్తరణ కోసం ప్రభుత్వాల నుండి లాభాలు పొంది తిరిగి ఆ లాభాలలో వాటాలను ఆ యా పార్టీలకు బాండ్ల రూపంలో చేర్చాయి. ఈ పరిస్థితులలో... ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా వుండాల్సిన మీడియా... ప్రజల పక్షాన నిలబడగలదా అన్నది ప్రశ్న.

/ 'ది వైర్' నుంచి /

కవిత్వం

విశాఖ...ఓ విశాఖా...!

విశాఖ..ఓ విశాఖా..
ఎవరన్నారు
నువ్వు అభివృద్ధి చెందలేదని
ఒకప్పుడు
ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక రాజధానివి
పారిశ్రామిక రాజధానివి
సిటీ ఆఫ్ డెస్టినీవి
సుందర నగరానివి
ఇటీవలయ్యావు పరిపాలనా రాజధానివి,
అయితే ఇవన్నీ ఒకెత్తు
పాలకుల పుణ్యమా అని
తాజాగా అయ్యావు డ్రగ్స్ రాజధానిగా
ఇది చాలదా అభివృద్ధికి
ఎన్నో మెట్లు పైకెక్కావ్
ఏ సిటీకి దక్కని పేరు నీకు దక్కింది
ఇక నీకేం లోటు
నీ అభివృద్ధికేం ఢోకా లేదు
వేల కోట్ల రూపాయల
మత్తు పదార్థాలు ఇస్తున్నారుగా
ఈ ఒక్క షిప్ చాలా
ఇంకా కావాలా?
మొహమాట పడకుండా అడుగు
ఇంకెందుకు నీకు
రైల్వే జోన్, మెట్రో రైల్
రైల్వే డివిజన్ , పోలవరం ప్రాజెక్టు
అవేమీ అడక్కు
విశాఖ స్టీల్ పోతే పోనీయ్
నీకండగా మోడీ సాబ్ ఉండగా
నీకేల చింత
ఇప్పుడు బాబు, పవన్ కూడా తోడయ్యారుగా
ఇక నీకు తిరుగేమి?
వచ్చేస్తున్నాయ్ రాబందులు
నచ్చకపోతే ఇప్పుడే తేల్చుకో
ఇదే సరైన సమయం.

- ఎ. అజ శర్మ

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

సిఎఎను రద్దు చేయాలి

- మత ప్రాతిపదికన పౌరసత్వం రాజ్యాంగ వ్యతిరేకం
- సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి
- వామపక్ష, లౌకిక పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

దేశాన్ని బలహీనపరిచే సిఎఎ చట్టం అమలును రద్దు చేయాలని, బిజెపి మోడీ విధానాలకు మద్దతు తెలిపే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను వ్యతిరేకించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎను వ్యతిరేకిస్తూ మంగళవారం పార్వతీపురంలో కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐ న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పౌరసత్వ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనదని, ఈ చట్టం దేశంలోని ముస్లింల సమస్య కాదని, పౌరులందరి సమస్య అని తెలిపారు. ఇది దేశ ఐక్యతకు, లౌకిక, ప్రజాస్వామ్యానికి ముంచుకొస్తున్న ప్రమాదానికి పేర్కొన్నారు. దేశ రాజ్యాంగాన్ని బలహీనపరిచే సిఎఎ చట్టం అమలును అడ్డుకోవాల్సిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు రాష్ట్రంలో బిజెపి వద్ద మోకరిల్లాయని విమర్శించారు. మత ప్రాతిపదికన పౌరసత్వం అంటే ప్రపంచవ్యాప్తంగా, అమెరికాలో ఉన్న మన దేశపౌరులకు ప్రమాదం వస్తుందని నాయకులు తెలిపారు. అందుకు ఈ చట్టాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులైన మన అందరి పైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మథరావు, దుర్గరావు, కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎం.సింహాచలం, సిపిఐ న్యూ డెమోక్రసి నాయకులు నర్సింగరావు, రమణి, సిపిఐ లిబరేషన్ నాయకులు పి. సంఘం, సిపిఎం నాయకులు వై.మన్మథరావు, వి. ఇందిరా, జి.వెంకటరమణ, రెడ్డి ఈశ్వరరావు, రెడ్డి లక్ష్మునాయుడు, పాల్గొన్నారు.



విప్రో జిఇ హెల్త్‌కేర్ రూ.8వేల కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : విప్రో జిఇ హెల్త్‌కేర్ వచ్చే ఐదేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. తయారీ, ఆర్అండ్‌డి కోసం వ్యయం చేయనున్నామని ఆ సంస్థ సిఇఒ, ప్రెసిడెంట్ పీటర్ జె అర్డుని తెలిపారు. భారత్‌లో విస్తృతావకాశాలు ఉన్నాయని.. తాము అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇక్కడ తయారు చేసిన మెడికల్ పరికరాలను 15 దేశాలకు ఎగుమతి చేయనున్నామన్నారు. భారత వైద్య పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతుందని విప్రో జిఇ హెల్త్‌కేర్ ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ పేర్కొన్నారు.

ఇక ఐదు టెస్టుల సమరం

బోర్డర్-గవాస్కర్ సిరీస్ షెడ్యూల్ విడుదల

మెల్‌బోర్న్ : ప్రతిష్టాత్మక భారత్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ ఇక నుంచి ఐదు మ్యాచుల పోరాటంగా ఉండనుంది. ఇప్పటివరకు యాషెస్, పటౌడీ ట్రోఫీ (భారత్,ఇంగ్లాండ్) టెస్టు సిరీస్‌ల్లోనే ఐదు మ్యాచులు జరుగుతున్నాయి. ఇక నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టులు ఉండనున్నాయి. ఈ మేరకు భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులు సంయుక్త నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగా ఈ ఏడాది నవంబర్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. నవంబర్-జనవరి వరకు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం పోటీపడుతుంది. ఈమేరకు ఆస్ట్రేలియా అంతర్జాతీయ షెడ్యూల్‌ను మంగళవారం ప్రకటించింది.

భారత్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ సంప్రదాయ తొలి టెస్టు వేదిక బ్రిస్బేన్ స్థానంలో పెర్త్ వచ్చింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు గబ్బా ఆతిథ్యం ఇవ్వటం ఆనాయితీ. కానీ ఈ సారి అందుకు భిన్నంగా పెర్త్ స్టేడియం వేదిక కానుంది. రెండో టెస్టు, డే నైట్ పింక్ బాల్ టెస్టు ఆడిలైడ్‌లోనే షెడ్యూల్ చేశారు. బాక్సింగ్ డే టెస్టుకు మెల్‌బోర్న్, న్యూ ఇయర్ టెస్టుకు సిడ్నీ వేదిక కానున్నాయి. నవంబర్ 22-26న పెర్త్‌లో తొలి టెస్టు, డిసెంబర్ 6-10న ఆడిలైడ్‌లో డే నైట్ టెస్టు, డిసెంబర్ 26-30న మెల్‌బోర్న్‌లో బాక్సింగ్ డే టెస్టు, జనవరి 3-7న సిడ్నీలో న్యూ ఇయర్ టెస్టు జరుగుతాయి. ఆస్ట్రేలియా పర్యటనలో గత రెండు సార్లు భారత జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇప్పుడు 2024లోనూ బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను దక్కించుకుంటే కంగారూ గడ్డపై అరుదైన హ్యాట్రిక్ టెస్టు సిరీస్ విజయం సాధించిన జట్టుగా టీమ్ ఇండియా నిలువనుంది.

శ్రీలంక వేదికగా మహిళల ఆసియాకప్

ఒకే గ్రూప్‌లో భారత్-పాకిస్తాన్

దుబాయ్: శ్రీలంక వేదికగా మహిళల ఆసియాకప్ క్రికెట్ టోర్నీ జరగనుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) మంగళవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. శ్రీలంకలోని ధంబుల్లా వేదికగా జులై 19నుంచి 28వరకు ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. మొత్తం 8జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ మహిళల జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. 2022లో జరిగే టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లా దేశ్ జట్లు నేరుగా సెమీస్‌కు చేరగా.. ఈసారి రెండు గ్రూప్‌లు విభజించి గ్రూప్ లీగ్‌లో ప్రతి జట్టు మూడు మ్యాచ్‌లు ఆడిన అనంతరం టాప్-2లో ఉన్నట్లు సెమీస్‌కు చేరనున్నాయి. గ్రూప్-ఎలో భారత్, పాకిస్తాన్, యుఎఇ, నేపాల్, గ్రూప్-బిలో ఆతిథ్య శ్రీలంకతోపాటు బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి.

డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు..

ఈ ఏడాది చివర్లో భారత మహిళల క్రికెట్‌జట్టు ఆస్ట్రేలియా పర్యటన పర్యటనకు వెళ్లనున్నట్లు బిసిసిఐ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ షెడ్యూల్‌లో భాగంగా భారత మహిళలజట్టు ఆస్ట్రేలియా మహిళలతో మూడు వన్డేల సిరీస్‌ను ఆడనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 5న బ్రిస్బేన్ వేదికగా జరిగే తొలి డే-నైట్ వన్డే మ్యాచ్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుందని, డిసెంబర్ 8న కూడా బ్రిస్బేన్‌లోనే రెండో వన్డే జరగనుందని, డిసెంబర్ 11న పెర్త్‌లోని వాకా వేదికగా చివరి వన్డే మ్యాచ్ జరగనున్నట్లు తెలిపింది. ఆ తర్వాత మూడు టి20ల సిరీస్ వన్డే ఏడాది జనవరిలో ఈ షెడ్యూల్‌ను ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కూడా ఆమోదించినట్లు బిసిసిఐ వెల్లడించింది. ఇరు దేశాల మధ్య ఇంతకుముందు జరిగే మూడు టి20ల సిరీస్‌ను ఆసీస్ 2-1తో, వన్డే సిరీస్‌ను 3-0తో చేజిక్కించుకొంది.

షెడ్యూల్...

జులై 19(శుక్ర)	: పాకిస్తాన్ × నేపాల్, ఇండియా × యుఏఇ
జులై 20(శని)	: మలేషియా × థాయ్‌లాండ్, శ్రీలంక × బంగ్లాదేశ్
జులై 21(ఆది)	: నేపాల్ × యుఏఇ, ఇండియా × పాకిస్తాన్
జులై 22(సోమ)	: శ్రీలంక × మలేషియా, బంగ్లాదేశ్ × థాయ్‌లాండ్
జులై 23(మంగళ)	: పాకిస్తాన్ × యుఏఇ, ఇండియా × నేపాల్
జులై 24(బుధ)	: బంగ్లాదేశ్ × మలేషియా, శ్రీలంక × థాయ్‌లాండ్
జులై 26(శుక్ర)	: సెమీఫైనల్-1 (గ్రూప్-ఎ1, గ్రూప్-బి2) సెమీఫైనల్-2(గ్రూప్-ఎ2, గ్రూప్-బి1)
జులై 28(ఆది)	: ఫైనల్

ఆఫ్ఘన్ చేతిలో ఛెత్రీ సేన ఓటమి

ఫిఫా ఆసియా క్వాలిఫయర్ ఆశలు ఆవిరి



గౌహతి(అస్సాం): ప్రపంచకప్ ఫుట్‌బాల్ ఆసియా క్వాలిఫయర్స్‌లో భారత్ కీలకపోరుకు పరాజయాన్ని చవిచూసింది. ఫిఫా ప్రపంచకప్ ఆసియా క్వాలిఫయర్స్ నుంచి రెండోరౌండ్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారతజట్టు 1-2గోల్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ చేతిలో ఓటమిపాలైంది. తొలి అర్ధభాగంలో సునీల్ ఛెత్రీ ఒక గోల్ చేయడంలో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. రెండో అర్ధభాగంలో ఆఫ్ఘన్ జట్టు రెండు గోల్స్ చేయడంలో ఛెత్రీసేన ఓటమిపాలైంది. తొలి అర్ధభాగం 37వ ని.లో అజీజ్‌నుంచి అందుకున్న బంతిని మెరుపువేగంగా ఆఫ్ఘన్ గోల్‌పోస్ట్‌లోకి పంపి ఛెత్రీ కెరీర్‌లో 150 మ్యాచ్‌లో గోల్ సాధించాడు. దీంతో భారత్ 1-0 ఆధిక్యతలోకి నిలిచింది. 68వ ని.లో భారత్ బ్రాండెన్, లిస్టన్, సునీల్ ఛెత్రీలను వెనక్కి పిలిచి థాపా, మహేశ్, ఛంగెటాలకు చోటు కల్పించింది. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 70వ ని.లో రామత్ అక్బరీ కొట్టిన షాట్ భారత్ గోల్ పోస్ట్‌లో పడడంతో గోల్స్ 1-1తో సమం అయ్యింది. ఆ తర్వాత 88వ ని.లో ఆఫ్ఘన్ ఫార్వర్డ్ ఆటగాడిని గోల్‌పోస్ట్‌వద్ద గుర్‌ప్రీత్ వివాదస్పదంగా అడ్డుకోవడంతో ఎల్లోకార్డ్‌కు గురయ్యాడు. దీంతో ఆఫ్ఘన్‌కు గోల్‌కిక్ లభించగా.. దాన్ని ఆఫ్ఘన్ ఆటగాడు గోల్ చేయడంతో భారత్ 1-2గోల్స్‌తో వెనుకబడింది.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
ఎన్.టి.ఆర్ సర్కిల్ బ్రాంచ్ (13751) ఎన్.టి.ఆర్ సర్కిల్, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2495173

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): 1. శ్రీ పులివర్తి లక్ష్మీ చెంచు నాగేశ్వరరావు మరియు 2. శ్రీమతి పులివర్తి నాగమణి** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 24,54,328.25/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **30.12.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **21-03-2024వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ. 25,45,900.9 (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల రూపాయలు మరియు తొమ్మిది పైసలు)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

అపార్ట్‌మెంట్ షెడ్యూల్ : కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, యనమలకుదురు పంచాయితీ ఏరియా, యనమలకుదురు గ్రామం, ఆర్.ఎస్.నెం. **57/6**, మొత్తం 158.44 చ॥గ॥ లేదా 132.94 చ॥మీ॥ లలో అవిభాజ్యపు **1/5**వ ఉమ్మడి వాటా 31.68 చ॥గ॥ లేదా 26.48 చ॥మీ॥. హద్దులు: తూర్పు: **18.0** అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, దక్షిణం: గొండ్లపర్తి అచ్చమ్మ ఆస్తి, పడమర: వల్లభనేని ఆంజనేయులు ఆస్తి, ఉత్తరం: రావూరి నాగేశ్వరరావు ఆస్తి.

ఫ్లాట్ షెడ్యూల్: మొత్తం స్థలంలో నిర్మించిన "సాయి చైతన్య టవర్స్" గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 800 చ॥అ॥ విస్తీర్ణం గల **ఫ్లాట్ నెం.GF-1** అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: మెట్లు, ఉమ్మడి వరండా మరియు పార్కింగ్, దక్షిణం: గొండ్లపర్తి అచ్చమ్మ ఆస్తి, పడమర: వల్లభనేని ఆంజనేయులు ఆస్తి, ఉత్తరం: రావూరి నాగేశ్వరరావు ఆస్తి.

తేది: 21-03-2024
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్: U65923K12010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

దిగువ రుణగ్రహీత/లకు నోటీసు ఇవ్వడమేమనగా కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం
1	మురికిపుడి సుభాషిణి, మురికిపుడి వెంకట నాగ సాయి కళ్యాణ్/ PU90PULONS000005000004/ విజయవాడ	ఫ్లాట్ నం.3116 మరియు 3117, బ్లాక్ నం.124, మూల్యాంకనం నం.30215, మున్సిపల్ వార్డు నం.21, ముత్యాలమ్మ గ్రామం ఎస్‌వై.నం.17, అజిత్ సింగ్‌నగర్ కాలనీ, విజయవాడ, పి.ఓ. అజిత్ నగర్ (విజయవాడ), కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్ : 520015.	10-03-2024	15-03-2024 & Rs. 8,08,825/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు U/s. 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు U/s. 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 27 మార్చి 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266
బ్రాంచ్ ఆఫీసు: జి-కార్ప్ టెక్‌పార్క్, 8వ అంతస్తు, కాసర్ వడవలి, ఘోడ్‌బందర్ రోడ్, థానే, ఎంహెచ్-400601

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు యొక్క సబ్‌స్టిట్యూట్ సేవలు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ABHFL) నుండి వారు పొందిన రుణ వసతులను తిరిగిచెల్లింపులో డిఫాల్ట్ చెందినందున, వారి రుణ ఖాతాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కంపెనీ యొక్క పుస్తకాలో నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ తరువాత, సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనట్లుగా సదరు మొత్తం మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతో కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను తిరిగిచెల్లించమని వారిని డిమాండ్‌చేస్తు మరియు సదరు రుణగ్రహీతలను కోరుతూ వారి చివరిగా తెలిసిన చిరునామాపై ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం)లోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసులను** ABHFL జారీచేసింది. అయితే, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్)లోని రూల్ 3 ప్రకారం ప్రచురణ ద్వారా కూడా డిమాండ్ నోటీసు అందించబడుతున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత& హామీదారు/సహ-హామీదారు పేరు & చిరునామా& రుణ ఖాతా నెం.	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది	ఈ తేది నాటికి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం
1	**1) తమ్మన విజయ్ కుమార్,** డి.నెం. 27/సి, విఐపి రోడ్, వినాయక దేవాలయం దగ్గర, గుంటూరు, ఆర్.అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003, **2) తమ్మన భాగ్యశ్రీ,** డి.నెం.27/సి, విఐపి రోడ్, వినాయక దేవాలయం దగ్గర, గుంటూరు, ఆర్. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003, **3) తమ్మన విజయ్ కుమార్,** ఇ.నెం.సి-645, ఎన్‌జిఓస్ కాలనీ, వివేకానంద పార్క్, వనస్థలిపురం, రంగారెడ్డి, తెలంగాణ-500070, **4) తమ్మన విజయ్ కుమార్,** కెరాఫ్ యాక్సిస్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్ ఎన్‌పిసి 11, 5వ అంతస్తు, బిల్డింగ్ నెం.17, ఘట్‌కేసర్ ఐటి పార్క్, ఘట్‌కేసర్, సంకృతి టౌన్‌షిప్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500088, **5) తమ్మన భాగ్య శ్రీ,** ఇ.నెం.సి-645, ఎన్‌జిఓస్ కాలనీ, వివేకానంద పార్క్, వనస్థలిపురం, రంగారెడ్డి, తెలంగాణ-500070, **6) తమ్మన విజయ్ కుమార్,** 28/214-ఏ, ఉల్లింగిపాలెం సెంటర్, బాలికల హాస్టల్‌ఎదురుగా, సర్కిల్‌పేట, మచిలీ పట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **7) తమ్మన భాగ్య శ్రీ,** 228/214-ఏ, ఉల్లింగిపాలెం సెంటర్, బాలికల హాస్టల్ ఎదురుగా, సర్కిల్‌పేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001. **రుణ ఖాతా నెం : LNVIJ0HL-02200066226 & LNVIJ0HL-02200066227**	09.03.2024	18.03.2024	**రూ. 16,61,356.29/-** (రూపాయలు పదహారు లక్షల అరవైఒకవేల మూడువందల యాభైఆరు& ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) 11.03.2024 వరకు బాకీపడిన అసలు, బకాయిల రూపంలో (ఆలస్యంగా చెల్లించిన మొత్తానికి చార్జీలు) మరియు వడ్డీ.

స్థిరాస్తి వివరణ/ తనఖాపెట్టిన ఆస్తులు: ఆర్.అగ్రహారం, కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522003లోని డిమార్కేషన్ నెం.27/సిలోని సైట్ యొక్క 600చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను సైట్ యొక్క 150చ.గ.లు లేదా 125.41చ.మీ.ల విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం, మరియు **సరిహద్దులు: తూర్పు:** ప్రతిపాదిత కొనుగోలుదారు నంద్యాల దుర్గారావు ఆస్తి, **పడమర:** ప్రతిపాదిత కొనుగోలుదారు నాగ అనూష ఆస్తి, **ఉత్తరం:** 24 అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** సనం వెంకటేశ్వర్లు ఆస్తి.

మేము ఈ నోటీసు వెలువడిన తేదీ నుంచి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు మాకు చెల్లించాల్సిన బకాయిలు దానిపై తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు, చార్జీలు, వ్యయాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నాం, విఫలమైతే, ఖర్చు మరియు పర్యవసానాలకు సంబంధించి పూర్తిగా మీ రిస్క్‌తో సెక్యూర్డు ఆస్తిని స్వాధీనం చేసుకోవడం మరియు విక్రయించడం మాత్రమే పరిమితం కాకుండా సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌ను అమలు చేయడానికి మాకు స్వేచ్ఛ ఉంటుంది.
దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, కంపెనీ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సదరు సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు, ఇతరత్రా రూపంలో బదిలీ నుండి మీరందరూ నిషేధించబడినారు. మీరు పేర్కొన్న సెక్షన్ యొక్క ఏదైనా ఉల్లంఘన SARFAESI చట్టంలోని సెక్షన్ 29 మరియు / లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల క్రింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయబడును.
దయచేసి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) ప్రకారం, ABHFLయొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ABHFL ద్వారా వెచ్చించిన ఖర్చులతో కలిపి విక్రయం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీ కంటే ముందు ఎప్పుడైనా ABHFLకి చెల్లించబడితే, ఈ సెక్యూర్డు అసెట్స్ ABHFL ద్వారా విక్రయించబడవు లేదా బదిలీ చేయబడదు మరియు సెక్యూర్డు అసెట్ బదిలీ లేదా విక్రయం ABHFL ద్వారా తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేది: 27-03-2024
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
(ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సెక్యూర్డు క్రెడిటార్ యొక్క ఫైనాన్షియల్ వసతులను సంబంధించి దిగువ కాలమ్‌లో మరింత స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**కు కేటాయించింది. సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి, అసైనర్ యొక్క షూస్‌లోకి ఇఎఆర్‌సి ప్రవేశించింది మరియు సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని అన్ని హక్కులను ఇఎఆర్‌సి వినియోగిస్తుంది. ఇఎఆర్‌సి, సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు.
ఇందుమూలంగా 30 రోజుల నోటీసును సర్వజనులకు మరియు రుణగ్రహీత మరియు హామీదారులకు ప్రత్యేకంగా ఇవ్వబడునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి పేరున దిగువ వివరించిన స్థిరా సెక్యూర్డ్ అసెట్స్ తాకట్టుపెట్టిన వాటిని ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఏఓ)చే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని "ఎక్కడ ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన" రుణగ్రహీత మరియు హామీదారుల నుండి ఇఎఆర్‌సిచే స్వీకరించబడిన ఏదేని నగదును తీసివేసి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోపాటు ఇఎఆర్‌సికి బాకీయున్న ఇందు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియుధరావత్తు ప్రతి ఆస్తి కొరకు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు ఉంచబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు:

క్ర. సం	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు	ట్రస్టు పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, ఖాతా నెంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	26.03.2024 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) (రూ. లలో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
3.	7986361/ HDBFSL	1) మెసర్స్ సీతా మహా లక్ష్మి హ్యాండ్లూమ్స్ ("రుణగ్రహీత") యజమాని శ్రీ.శివశంకర పొట్లబతుని 2) శ్రీమతి సీతా మహాలక్ష్మి పొట్లబతుని("సహ-రుణగ్రహీత") 3) మెసర్స్ సాయి లక్ష్మి హ్యాండ్లూమ్స్ ("సహ-రుణగ్రహీత") 4) శ్రీ. శివశంకర పొట్లబతుని("సహ-రుణగ్రహీత") 5) శ్రీ పొట్లబతుని ప్రకాష్ ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 449	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్ 000405131107 ICIC0000004	Rs. 79,74,909.71	Rs. 42,00,000	Rs. 4,20,000	30.04.2024 at 11:00 AM	భౌతికంగా

తాకట్టుపెట్టిన ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, మంగళగిరి ఉప జిల్లా, మంగళగిరి మునిసిపాలిటీ పరిధిలో, పాత మంగళగిరి, 11వ వార్డు, డోర్ నెం.11-285/13/ఏ, అసెస్‌మెంట్ నెం.l023016888, సర్వే నెం.130/ఏ1, సర్వే నెం.119పరిధిలో 145.2చ.గ.ల సైటు మరియు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం భాగం. **సరిహద్దులు:** తూర్పు: రైస్ మిల్లు యజమానుల ఆస్తి, దక్షిణం: కవిత ఆస్తి, ఉత్తరం: పాంచాల శివ మోహన్ రావు ఆస్తి, పడమర: జాయింట్ బజార్, ఈ సరిహద్దుల పరిధిలో 145.2 చ.గ.లు లేదా 121.986 చ.మీ.ల ఆర్‌సిసి బిల్డింగ్‌లోని సైటు మరియు విద్యుత్ కన్స్యూమర్ కనెక్షన్ మొదలైనవి. గుంటూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలో ఉన్నాయి.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు పై పేర్కొన్న ట్రస్ట్ పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు దాఖలు చేయుటకు చివరి తేది	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
3	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం	ఇడెల్‌వీస్ హౌస్, ముంబయి వద్ద
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	టోల్ ఫ్రీ నెంబరు	18002666540
6	ఆస్తి తనిఖీచేయు తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకపు వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం: ముంబయి
తేది: 26-03-2024

సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss Asset Reconstruction

జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
BHARATMALA

Rc.G1A/1682/2021

O/o కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, తేదీ : 22..03.2024

బహిరంగ ప్రకటన

జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ చేయుట కొరకు భూ యజమానులు/ఆసక్తి గల వ్యక్తులకు పరిహారము చెల్లించుటకు గాను అవార్డును ప్రకటించడం.
ఖమ్మం నుండి విజయవాడ సెక్షన్-NH-163G నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ కొరకు ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు మండలం చెరువు మాధవరం గ్రామంలోని R.S.No.12/3B మొదలైన సర్వే నెంబర్లలో 101906 చదరపు మీటర్ల విస్తీర్ణమును సేకరించుట కొరకు, జాతీయ రహదారుల చట్టం1956లోని సెక్షన్ 3A క్రింద జారీచేయబడిన నోటిఫికేషన్ కు జి. కొండూరు మండలం చెరువు మాధవరం గ్రామములోని భూయజమానులు/ఆసక్తి గల వ్యక్తులను ఆహ్వానిస్తూ గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.No.3180(E), తేదీ: 09.08.2021 లో. ప్రచురించబడినది తదనుగుణంగా, జాతీయ రహదారుల చట్టం1956లోని సెక్షన్ 3D (1) క్రింద నోటిఫికేషన్ను గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.3683(E) తేదీ 04.08.2022ద్వారా జారీ చేయబడినది మరియు కింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది:

క్రమ సంఖ్య	నోటిఫికేషన్	ప్రచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తా పత్రికల తేదీ
1	సెక్షన్ 3A	ది హిందూ, ఆంధ్ర జ్యోతి	18.08.2021
2	సెక్షన్ 3G	ది హిందూ, ఆంధ్ర జ్యోతి	02.07.2023

ఎన్‌టిఆర్ జిల్లా జి. కొండూరు మండలం చెరువు మాధవరం గ్రామంలోని పైన పేర్కొన్న భూమికి సంబంధించి కాంపిటెంట్ అథారిటీ (LA.) & జాయింట్ కలెక్టర్, NTR జిల్లా, విజయవాడ వారు జాతీయ రహదారుల చట్టం 1956లోని సెక్షన్ 3G క్రింద అవార్డు నం.15/2023, తేదీ: 13.12.2023 ద్వారా అవార్డును జారీ చేసినారని తెలియచేయడమైనది.
భూసేకరణ ఏజెన్సీ (MORTH/NHAI/NHIDCL) వారు, అవసరమైన పరిహారం మొత్తాన్ని ఈ క్రింద సంతకం చేసిన వారి వద్ద ఉంచినారు. NH చట్టం 1956 సెక్షన్ 3E ప్రకారం అవసరమైన నోటీసులను కూడా సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు జారీ చేయబడినాయి.
తదనుగుణంగా, సంబంధిత భూయజమానులందరికీ / ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడింది / ప్రకటించబడింది ఏమనగా పరిహారం మొత్తం భూయజమానులందరికీ అందించబడుతుంది. ఇంకా, ఇది గమనించవచ్చు:

1. తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఇప్పటికే సమర్పించినటువంటి భూ యజమానులందరికీ సంబంధించి పరిహారం మొత్తం భూమిరాశి పోర్టల్ ద్వారా వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతోంది.
2. తమ బ్యాంకు ఖాతాల వివరాలను సమర్పించని భూ యజమానులు, క్రింద సంతకం చేసిన వారి కార్యాలయంలో వెంటనే వివరాలు అందించి అలా చేయవచ్చు మరియు అటువంటి బ్యాంకు ఖాతా వివరాలు అందిన వారంలోపు మొత్తం వారి ఖాతాలకు జమ చేయబడుతుంది:
3. పరిహారం మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులైన ఇతర హక్కుదారులందరూ 60 రోజుల వ్యవధిలో ఏదైనా పని దినం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య భూమిపై హక్కును రుజువు చేయవచ్చు.

ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా పరిహారం మొత్తాన్ని నిర్ణయించి, సంబంధిత భూ యజమానులు/ అందులో ఆసక్తి ఉన్న వ్యక్తులకు టెండర్ చేసినందున, పరిహారం మొత్తాన్ని సేకరించడంలో విఫలమైతే వారి ఖాతాకు జమ అవుతుందని మరియు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి అరవై రోజుల వ్యవధి ముగిసిన తర్వాత మొత్తం చెల్లించినట్లు పరిగణించబడుతుంది అని గమనించాలి.
భూమి యజమానులు / దానిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు దిగువ సంతకం చేసిన వారికి సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి అప్పగించాలని పిలువబడతారు , లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకుంటారు.

(సం.)
కాంపిటెంట్ అథారిటీ (L.A) &
జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

IKF Home Finance

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్లాట్ నం.30/ఎ, సర్వే నం.83/1, మై హోమ్ ట్విజ్, 11వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, 400/220/132కెవి జిఐఎస్ సబ్-స్టేషన్ ప్రక్కన, ఏపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జి సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్‌081. ఫోన్:040-23412083, www.ikfhomefinance.com

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 9(1)తో చదువబడే రూల్8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినవి/ చార్జ్‌చేయబడినవి. ఏవైతే, వాటిని **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత **స్వాధీనంచేయబడినవి,** మరియు పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు బకాయి పడిన మిగతా రుణ మొత్తాలను రికవరీచేయుట కొరకు ఇ-వేలం ద్వారా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది"** అనే ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణ భారాలు, స్వాధీనతా విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు, వేలం తేది& సమయం యొక్క వివరాలు ఇందు దిగువ కూడా ఇవ్వబడినవి:

రుణగ్రహీత పేరు: శ్రీ రాజేశ్ గుంటుపల్లి తండ్రి శ్రీ జి. వేంకటేశ్వర్లు, **సహరుణగ్రహీత:** శ్రీమతి నాగ శిరీష గుంటుపల్లి భర్త జి. రాజేశ్, **ఇరువురి నివాసం:** డోర్ నం.6-37, బండారుపల్లి, పొన్నెకల్లు, గుంటూరు522018.
రుణ ఖాతా నం.లు: హోమ్ లోన్-ఎల్ఎన్‌జియుఎన్00618-190000570,
హోమ్ లోన్- టాప్ అప్-ఎల్ఎన్‌జియుఎన్00718-190000720.
డిమాండ్ నోటీసు తేది: 14.09.2021.
బకాయి మొత్తాలు: 08.09.2021 నాటికి వడ్డీ&& వ్యయాలు మొ॥వాటితో రూ.59,71,264/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల డెబ్బై ఒక వేల రెండు వందల అరవై నాలుగు మాత్రమే)

స్థిరాస్తి వివరణ

ఎస్ఆర్ఓ నల్లపాడు, గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, బండారుపల్లి గ్రామపంచాయతి, బంగారుపల్లి గ్రామం వద్దగల డోర్ నం.453తో 186చ.గ.లు లేదా 155.51చ.మీ.ల విస్తీర్ణంతో జి+2తో ఆర్‌సిసి భవనము మరియు ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** సైటు దారి, **దక్షిణం:** గుంటుపల్లి కోటేశ్వర రావు ఆస్తి, **పడమర:** ముప్పల శ్రీనివాస రావు ఆస్తి, **ఉత్తరం:** గుంటుపల్లి బాబు రావు ఆస్తి.

రిజర్వు ధర: రూ.40,00,000/-; ధరావత్తు (ఇఎండి): రూ.4,00,000/- బిడ్ పెంపుదల: రూ.15,000/-.

వేలం తేది: 12.04.2024, సమయం: ఉ॥ 01.00గం.ల నుండి మ॥ 02.00గం.లు వరకు.
అమ్మకం ముగింపు వరకు, ఒకవేళ బిడ్ కొనసాగినచో, ప్రతి బిడ్ కొరకు ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో

ఏవేని సందేహాల కొరకు దయచేసి సంప్రదించండి:	శ్రీ బల్ల కరుణాకర్ రెడ్డి, మొబైల్: 7995545355, శ్రీ వై. విజయ భాస్కర్ రెడ్డి, ఫోన్ నం: 9703051555.

కెవైసి పత్రాలు& ధరావత్తుతోపాటు బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుచేయుటకు చివరి తేది: 10.04.2024న సా॥ 04:00గం.లు
ఆస్తి పరిశీలన: ముందస్తు అనుమతితో ఏదేని పనిదినమున 04.04.2024న లేదా ముందుగా సా॥ 5:00గం.లకు ముందు.

నియమాలు& షరతులు: (1) ఆసక్తిగల బిడ్డరుదారు ధరావత్తు రుజువు అనగా., యుటిఆర్ నంబరును ఇ-వేలంలో పాల్గొనుట కొరకు అభ్యర్థన లేఖ, సెల్ఫ్-అటెస్టెడ్ కాపీలుతోపాటు రుజువలను దాఖలుచేయవలెను అవి: (1) గుర్తింపు రుజువు (కెవైసి) అనగా., ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు మొ॥నవి, (2) ప్రస్తుత చిరునామా-సమాచార రుజువు, (3) బిడ్డరుదారు యొక్క పాన్ కార్డు, (4) వాలిడ్ ఇ-మెయిల్ ఐడి, (5) సంప్రదించాల్సిన నంబరు (6) ఒరిజినల్ పత్రాల స్కాన్ కాపీలును ఇ-మెయిల్ ఐడి:Recovery@ikfhomefinance.com కు దాఖలుచేయవలెను మరియు ఈ చిరునామాకు దాఖలుచేయగలరు: ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీసు, మై హోమ్ ట్విట్జా, 11వ అంతస్తు, ఎం హోటల్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, బి/ఎస్ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్, రాయిదుర్గ్, హైదరాబాద్, తెలంగాణ-500081. **(2) ధరావత్తు (ఇఎండి) వివరాలు: ధరావత్తు మొత్తాన్ని ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా డిపాజిట్‌చేయవలెను: ఖాతా నం.: 11520200014177, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: విజయవాడ-520 002.** (3) తదుపరి సందేహాల కొరకు బిడ్డరుదారు సంప్రదించండి: ఇ-వేలం తేదీకి ముందు, బ్యాంకు యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** బిల్డింగ్ 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గాం, హర్యానా-122015, https://www.bankeauctions.com. హెల్ప్ లైన్ +91-124-4302020/21/22/23/24, +91-9700333933, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com & telangana@c1india.com

తేది: 26.03.2024, ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
శాఖా కార్యాలయం : 54-20-10/ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008. www.hindujahousingfinance.com

డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ నుండి గృహ రుణాలు/ ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు.మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఎఎన్	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది &బాకీపడిన మొత్తం
1	**1. శ్రీ.కొట్టి సుబ్బారావు మండేపుడి, తండ్రి. శ్రీ. ఆది నారాయణ.... రుణగ్రహీత 2. శ్రీ.త్రివేణి మండేపుడి.... సహ రుణగ్రహీత, నివాసం :** డో.నం.12-115, కుమ్మరి వీధి ఈపురపాలెం, చీరాల, ప్రకాశం జిల్లా, ఎ.పి.-523166. **ఎల్ఏఎన్ నెం. AP/VWD/VJDA/A000000224 & CO/CPC/CPOF/A000001195,**	31-01-2024	**07-03-2024, రూ. 19,58,800/-** (పంతొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) 19.02.2024 నాటికి వడ్డీతో సహా.
	సృష్టించబడిన వడ్డీకి సంబంధించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : గుంటూరు జిల్లా యొక్క ఎస్ఆర్ఓ చిలకలూరిపేట పరిధిలోని చిలకలూరిపేట వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మూల్యాంకనం నం.1020002004, మున్సిపల్ వార్డు నం.37, ఆర్.ఎస్.నం.319/2 వద్ద ఉన్న డో.నం.37-371 కొలత 72.5 చ.గ.లు. లేదా 60.61 చ.మీ.లు. ఆర్.సి.సి. ఆస్తి 562 చ.అ.లు. ఉన్న హద్దులు : సరిహద్దులు : తూర్పు : టి.బ్రహ్మ స్వాములు ఆస్తి, పడమర : డి.శ్రీనివాసరావు ఆస్తి, ఉత్తరం : ఎ.ఆంజనేయులు ఆస్తి, బజారు.		
2	**1. శ్రీ.కాశి విశ్వనాథ్ మోపర్తి.... రుణగ్రహీత, 2. శ్రీమతి. నాగశ్రీ మోపర్తి... సహ రుణగ్రహీత,** నివాసం : డో.నం.56-14-4, చెన్నుపాటి అప్పారావు వీధి, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-520010. **ఎల్ఏఎన్ నెం. AP/VWD/BENZ/A000000428 & AP/VWD/VJDA/A000000221**	31-01-2024	**07-03-2024, రూ.28,88,502/-** (ఇరవై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే) 16.02.2024 నాటికి వడ్డీతో సహా.
	సృష్టించబడిన వడ్డీకి సంబంధించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : 1వ అంశం (సైట్) కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధి క్రింద వచ్చే పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం మరియు పంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సైట్ కొలిచే పరిధి 328.85 చ.గ.లు. బేరింగ్ ఆర్ఎస్ నం.92/1. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : మెడసాని పార్వతమ్మకు చెందిన ఆస్తి, దక్షిణం : 5 అ.లు. వెడల్పు పాత్, పడమర : పంచాయతీ రోడ్డు, ఉత్తరం : తాతినేని రామమోహనరావుకు చెందిన ఆస్తి. పై నాలుగు సరిహద్దుల సైట్ పరిధి 328.85 చ.గ.లు. సైట్ యొక్క అవిభక్త పేర్కొనబడని ఉమ్మడి వాటా 22 చ.గ.లు. 2వ అంశం (ఫ్లాట్) : పైన పేర్కొన్న 1వ అంశం మొత్తం సైట్ "సద్గురు టవర్స్" పేరు మరియు శైలితో నిర్మించబడిన గ్రూప్ హౌస్ లోని రెండవ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.202 బేరింగ్ డో.నం.2-24-ఎస్.ఎఫ్2, మూల్యాంకనం నం.5401 ఉన్న హద్దులు : ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నం.201, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, పై నాలుగు సరిహద్దులలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ యొక్క 783 చ.అ.లు. ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా 90 చ.అ.లు., మరియు 80 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియా		
3	**1. శ్రీమతి.రాణి కొత్తమాసు... రుణగ్రహీత, 2. శ్రీ.ఓంకార్‌నాథ్ కొత్తమాసు... సహ రుణగ్రహీత,** నివాసం : డో.నం.14-29-21, భూషణం వీధి, మొర్రిస్‌పేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **ఎల్ఏఎన్ నెం. AP/VWD/IBPT/A000000063**	31-01-2024	**07/03/2024, రూ.35,14,647/-** (ముప్పై ఐదు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) 16.02.2024 నాటికి వడ్డీతో సహా.
	సృష్టించబడిన వడ్డీకి సంబంధించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ-1 టౌన్, మహాలక్ష్మి గుడి వీధి, వించిపేట, బ్లాక్ నం.9, రెవెన్యూ వార్డు నం.8, మున్సిపల్ పాత వార్డు నం.13, ప్రస్తుత వార్డు నం.9 వద్ద ఉన్న మొత్తం ఆ స్థలం మరియు ఆర్‌సిసి భవనం నిర్మాణ పరిధి 63.91 చ.గ.లు. లేదా 53.43 చ.మీ.లు. స్థలం పాత మూల్యాంకనం నం.10204ఎ, కొత్త మూల్యాంకనం నం.70039, ప్రస్తుత మూల్యాంకనం నం.1073028422, ఎన్‌టిఎస్ నం.216 లో పాత డో.నం.8-9-23, కొత్త డో.నం.8-9-23ఎ, సరిహద్దులు : తూర్పు : మహాలక్ష్మి గుడి వీధి (మున్సిపల్ రోడ్డు), దక్షిణం : సోమి లక్ష్మమ్మకు చెందిన ఆస్తి, పడమర : ముత్యాల దుర్గారావుకు చెందిన ఆస్తి, ఉత్తరం : రాజు మరియు ఇతరులకు చెందిన ఆస్తి.		
4	**1. శ్రీ.రాజపొల్ల, తండ్రి. లక్ష్మీనారాయణ.... రుణగ్రహీత, 2. శ్రీమతి. సాయిదమ్మ పొల్ల.... సహ రుణగ్రహీత,** నివాసం : డో.నం.30-172, చెరువు బజారు, నందిగామ గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా, ఎ.పి.-521185 **ఎల్ఏఎన్ నెం. AP/VWD/IBPT/A000000071**	31-01-2024	**07-03-2024, రూ.23,10,943/-** (ఇరవై మూడు లక్షల పది వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) 16.02.2024 నాటికి వడ్డీతో సహా.
	సృష్టించబడిన వడ్డీకి సంబంధించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : కృష్ణా (ప్రస్తుత ఎన్ టి ఆర్) జిల్లా, నందిగామ ఉపజిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం, ఆర్ఎస్ నం.834/3, సైట్ విస్తీర్ణం ఎసి.0.04 సెంట్లు. 48 లింకులు లేదా 195.937 చ.గ.లు. అందులో రహదారి విస్తరణ కొరకు విడవబడిన సైట్ విస్తీర్ణం 18.43 చ.గ.లు. మరియు మిగిలిన విస్తీర్ణం 177.507 చ.గ.లు. లేదా 148.41 చ.మీ.లు. సైట్ తో "ట్రెండ్ సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్ ఉన్న హద్దులు : (డో.నం.8-82/1 వద్ద) : తూర్పు : ట్రెండ్ సెట్ టవర్స్-బి బ్లాక్, దక్షిణం : బత్తిన కిషోర్‌కు చెందిన సైట్, పడమర : ట్రెండ్ సెట్ టవర్స్-డి బ్లాక్, ఉత్తరం : 15 అ.లు. వెడల్పు ఉమ్మడి పాసేజ్. ఈ సరిహద్దుల సైట్ పరిధిలో 177.507 చ.గ.లు. లేదా 148.41 చ.మీ.లు. తో "ట్రెండ్ సెట్ టవర్స్" సి బ్లాక్ అపార్ట్‌మెంట్. షెడ్యూల్ బి : సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే పరిధి 17 చ.గ.లు. లేదా 14.21 చ.మీ.లు. సైట్ బయట 177.507 చ.గ.లు. తో పాటు "ట్రెండ్ సెట్ టవర్స్" యొక్క 'సి' బ్లాక్ రెండవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ బేరింగ్ నం.201 తో ప్లింత్ ఏరియా 592 చ.అ.లు. మరియు కామన్ ఏరియా 258 చ.అ.లు. మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా కొలత 60 చ.అ.లు. మరియు అన్నీ ఉపకరణాలు ఉన్న హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు మరియు ఉమ్మడి కారిడార్.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 27.03.2024, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇదేనా 'మాతృవందనం' ?

- కేటాయింపులు నాస్తి... ఖర్చులు జాస్తి
- కఠిన నిబంధనలతో లబ్ధిదారుల అనాసక్తత
- ఆరోగ్య రక్షణలో ఇబ్బంది పడుతున్న గర్భిణులు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్భాటంగా ప్రారంభించిన ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం కఠినతరమైన నిబంధనలు, నిధుల కొరత కారణంగా నీరుగారిపోతోంది. ఈ పథకానికి బడ్జెట్‌ కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఫలితంగా గర్భిణులు తమకు అందజేస్తున్న అరకొర ఆర్థిక సాయం కోసం నెలల తరబడి ఎదురు చూపులు చూడాల్సి వస్తోంది.

రుబినా షేక్‌ గర్భం దాల్చినప్పటి నుంచి రూ.10,000 ఖర్చు చేసింది. ఆ తర్వాత ఆమెకు రెండో బిడ్డ పుట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన (పిఎంఎంవివై) పథకం కింద తనకు రావాల్సిన రూ.6,000 ఆర్థిక సాయం కోసం ఆమె ఎదురు చూస్తోంది. గర్భిణులకు సాయం అందించడానికి ఏడు సంవత్సరాల క్రితమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ దాని అమలు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి బడ్జెట్‌ కేటాయింపులు కూడా నానాటికీ తగ్గిపోతున్నాయి.

జాతీయ ఆహార భద్రతా చట్టంలోని నిబంధనలను అనుసరించి 2017లో మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకాన్ని తీసుకొచ్చింది. తొలిసారి గర్భం దాల్చిన మహిళలకు, పాలిచ్చే తల్లులకు రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేస్తామని తెలిపింది. గర్భిణులు, పాలిచ్చే తల్లులు పౌష్టికంగా ఉపాధిని కోల్పోతారని, అంతేకాక తల్లీబిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుందని, అందుకోసం ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించామని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. 2022లో ఈ పథకాన్ని మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన మిషన్‌ శక్తి పథకంలో చేర్చారు. సవరించిన ఈ పథకానికి పిఎంఎంవివై 2.0 అని పేరు పెట్టారు. భ్రూణహత్యలను నివారించడానికి రెండో శిశువుకు (ఆడపిల్ల అయితే) రూ.6,000 అలవెన్సును ప్రకటించారు.



అడ్డంకిగా మారిన నిబంధనలు

ఈ పథకానికి అర్హత సాధించాలంటే మహిళలు భగీరథ ప్రయత్నమే చేయాల్సి వస్తోంది. తమ బ్యాంక్‌ ఖాతా వివరాలు, ఆధార్‌, రేషన్‌ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, తల్లీపిల్లల రక్షణ కార్డు (ఎంసిపి)లోని రిజిస్ట్రేషన్‌ వివరాలు అందజేయాల్సి ఉంటుంది. చాలా మంది మహిళల వద్ద ఈ కార్డులు, వివరాలు సరిగా లేవు. పోనీ ఎలాగోలా ఆ వివరాలన్నీ సమర్పించినా అసలు కష్టాలు మొదలవుతాయి. సొమ్ము చెల్లింపునకు సంబంధించిన వాయిదాల సమయంలో అనేక నిబంధనలను పాటించాల్సి వస్తోంది. ఆస్పత్రిలో ఎప్పుడు పరీక్ష చేయించుకున్నారు, గర్భాన్ని ధ్రువీకరిస్తూ ఎప్పుడు నమోదు చేశారు, వ్యాక్సిన్లు ఎప్పుడు తీసుకున్నారు వంటి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు సమర్పించాల్సి ఉంటుంది.

పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళల్లో విద్యావంతులు తక్కువ. సమాచార సాంకేతిక పరిజ్ఞానం కూడా సరిగా అందుబాటులో ఉండదు. పైగా స్థానిక సంప్రదాయాలు, నమ్మకాలు మహిళలకు అవరోధాలు విధిస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో తొలిసారి గర్భం దాల్చిన మహిళల్లో కేవలం 67 శాతం మంది మాత్రమే కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు.

ఆధార్‌ తప్పనిసరి కావడంతో...

పిఎంఎంవివై కింద 2020 నుంచి 2021 వరకు పేర్లు నమోదు చేసుకున్న లబ్ధిదారుల సంఖ్య ఏడు శాతం పెరిగింది. 2022 నవంబర్‌ నాటికి ఆ సంఖ్య అంతకుముందు ఆదే సంవత్సరంతో పోలిస్తే 46 శాతం తగ్గింది. ఈ పథకం కింద ఆర్థిక ప్రయోజనం పొందాలంటే లబ్ధిదారులకు ఆధార్‌ నెంబర్లు తప్పనిసరి అని కొత్తగా మార్గదర్శకాలు రూపొందించారు. ఈ కారణంగా లబ్ధిదారుల సంఖ్య బాగా తగ్గిపోయింది.

తగ్గుతున్న కేటాయింపులు

తొలిసారి శిశువుకు జన్మనిచ్చిన తల్లికి అందజేస్తున్న ఆర్థిక సాయం 2017 నుండి ఎలాంటి మార్పు లేకుండా అలాగే ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19వ తేదీ వరకూ 32.1 మిలియన్ల లబ్ధిదారులకు రూ.14,427 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ పథకం కింద ఎంత మంది మహిళలు రెండు వాయిదాల సొమ్మును అందుకున్నారన్న సమాచారం లేదు. ఉదాహరణకు 2022 నవంబర్‌ నాటికి కేవలం 20% మంది అర్హులైన మహిళలు మాత్రమే అన్ని వాయిదాల సొమ్మును అందుకున్నారని ఓ సంస్థ తెలిపింది. ఈ పథకం కింద గర్భిణులకు అందజేస్తున్న సాయం వారి ఆర్థిక అవసరాలను ఏ మాత్రం తీర్చడం లేదు. గర్భిణులుగా ఉంటూనే వారు అనారోగ్యకరమైన పనులు చేయాల్సి వస్తోంది. అయినప్పటికీ ఈ పథకానికి 2020-21తో పోలిస్తే 2023-24లో బడ్జెట్‌ కేటాయింపులు 17 శాతం మేర తగ్గాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి రూ.2,067 కోట్లు కేటాయించారు.

పెరుగుతున్న ఖర్చులు

2022లో దేశంలో 19.8 మిలియన్ల మంది గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఉండగా వారిలో 16.1 మిలియన్ల మంది మాత్రమే ఈ పథకం కింద పేర్లు నమోదు చేసుకున్నారు. బడ్జెట్‌ కేటాయింపులతో పోలిస్తే గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఆరోగ్య పరిరక్షణ కోసం అవుతున్న ఖర్చు మూడు రెట్లు అధికంగా ఉంది. రెండోసారి గర్భం దాల్చిన మహిళలకు అందిస్తున్న సాయం దీనికి అదనం. అంటే ప్రస్తుత కేటాయింపులు తొలిసారి గర్భం దాల్చిన వారికి ఆర్థిక సాయం అందించడానికి కూడా సరిపోవడం లేదు. తాజాగా లబ్ధిదారులకు ఆన్‌లైన్‌ ద్వారా వారి ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 46.6 శాతం మహిళలకు మాత్రమే ఇంటర్నెట్‌ సదుపాయం అందుబాటులో ఉంది.

నౌక ఢీకొని అమెరికాలో కుప్పకూలిన బ్రిడ్జి

- 20 మంది గల్లంతు?

న్యూయార్క్ : అమెరికాలో మేరీల్యాండ్ రాష్ట్రంలో నౌక ఢీకొనడంతో ఒక బ్రిడ్జ్ కూలిపోయింది. రాష్ట్రంలోని బాల్టిమోర్ నగరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వంతెనపై ఉన్న అనేక వాహనాలు నదిలో పడిపోయినట్లు తెలుస్తోంది. దాదాపు 20 మంది గల్లంతైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. 'నౌక ఢీకొనడంతో ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్ కూలిపోయింది' అని మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీ తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీస్థాయి కంటైనర్ షిప్ ఈ వంతెనను ఢీకొట్టింది. దీంతో అది పేకమేడలా కూలిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బ్రిడ్జిని ఢీ కొన్నది సింగపూర్‌కు చెందిన కార్గో షిప్ అని, అందులో 22 మంది సిబ్బంది ఉన్నారని అధికారులు తెలిపారు. వీరంతా భారతీయులేనని, అంతా సురక్షితంగా ఉన్నారని చెప్పారు. సింగపూర్‌కు చెందిన గ్రీస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్ కార్గో నౌక 'దాలీ' బాల్టిమోర్ నుంచి కొలంబోకు బయలుదేరింది. మధ్యలో అర్ధరాత్రి దాదాపు 1.30గంటల సమయంలో ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జ్‌లోని ఓ పిల్లర్‌ను ఢీకొట్టింది. దీంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదంపై అధికారులు విచారణ చేస్తున్నారు.

బెల్జియం ప్రధానికి మోడీ ఫోన్ కాల్

- ద్వైపాక్షిక సహకారం పెంపునకు అంగీకారం

న్యూఢిల్లీ : గత వారం బ్రస్సెల్స్‌లో మొదటి అణు ఇంధన సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు బెల్జియం ప్రధాని అలెగ్జాండర్ డీ క్రూని ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. మంగళవారం ఆయనకు ఫోన్ చేసి మాట్లాడిన మోడీ, పశ్చిమాసియాలో శాంతి భద్రతలను త్వరగా పునరుద్ధరించేందుకు, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణలను పరిష్కరించేందుకు గానూ మరింతగా సహకారం అందించడానికి అంగీకరించారు. ఫోన్ కాల్ అనంతరం మోడీ ఈ విషయమై ట్వీట్ చేశారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నామని, బెల్జియం అధ్యక్షతన భారత్-ఇయు భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళడానికి, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై సహకారం అందించుకోవడానికి అంగీకారం కుదరిందని చెప్పారు. అనంతరం ప్రధానమంత్రి కార్యాలయం కూడా ఈ విషయమై ఒక ప్రకటన చేసింది. వాణిజ్యం, పెట్టుబడులు, పరిశుద్ధ సాంకేతికతలు, సెమీ కండక్టర్లు, ఫార్మాస్యూటికల్స్, హరిత హైడ్రోజన్, ఐటి, రక్షణ, ఓడరేవులు వంటి వివిధ రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై కూడా వారు చర్చించారు. బెల్జియం అధ్యక్షతన భారత్-ఇయు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడానికి ఇరు పక్షాలు నిబద్ధతను ప్రకటించాయి.

15 మంది వలంటీర్లు, ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తూ రాజకీయ పార్టీలు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న 15 మంది వలంటీర్లు, ముగ్గురు కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.గౌతమి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఎన్నికల నియామవళి, సి విజల్ డిజిటల్ యాప్ ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చర్యలపై మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండల పరిధిలోని వలంటీర్లు బి.వన్నూరుస్వామి, బివన్నేష్, ఎస్.భీమన్న, బంగి వన్నూరస్వామి, మొక శరణ బసవ, వై.హనుమంతు, మొక నాగరాజు, వాల్మీకి భాస్కర్, అడివప్ప గారి ప్రసాద్, గుంతకల్ నియోజకవర్గం గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరుగురు వలంటీర్లు కె.దివాకర్‌రెడ్డి, వై.మహమ్మద్ నవీద్, ఎం.నసీర్ హుస్సేన్, ఎం.దాదా ఖలందర్, సి.రాజేష్‌బాబు, పెనుకొండ షానవాజ్ ఖాన్‌ను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. తాడిపత్రి మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న ముగ్గురు ఆర్.రామరాజు, వి.వెంకటరమణ, జి.మధుసూదన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ 36 మంది వలంటీర్లు, ఐదుగురు రేషన్ డీలర్లు, ఏడుగురు కాంట్రాక్టు ఉద్యోగులు, ఓ రెగ్యులర్ ఉద్యోగిని విధుల నుంచి తొలగించారు



ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి - మైదుకూరు

తమకు తాగు నీటినివ్వాలని కడప జిల్లా మైదుకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద 11, 12వ వార్డు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ.. బోర్లు వేయడం చేతకాకుంటే చెప్పండి.. చందాలు వేసుకుని వేసుకుంటామని తెలిపారు. తాగునీటి సమస్యను తామే పరిష్కరించుకుంటామని అధికారులను ప్రజలు నిలదీశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు శాశ్వత పరిష్కారం చూపకుండా, తాత్కాలిక పరిష్కారం చూపడంతో సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు.

సమస్యను పరిష్కరిస్తాం

వేసవికాలం కావడంతో బోర్లల్లో నీటి శాతం తగ్గింది. ఈ నేపథ్యంలో సమస్య ఏర్పడింది. ట్యాంకర్ల ద్వారా ఇప్పటికే 11,12 వార్డుల్లో మంచినీటిని సరఫరా చేస్తున్నాం. స్థానిక రైతులతో మాట్లాడి రెండు బోరు పాయింట్లతో కూడా నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే కొత్త బోరు వేసి నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తాం.

- జబ్బార్‌మియా, మున్సిపల్ కమిషనర్

మహిళా సంక్షేమ పథకాల అమలులో మోడీ ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్

న్యూఢిల్లీ : మహిళా సంక్షేమ పథకాల అమల్లో మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ విమర్శించింది. బడ్జెట్‌లోనూ మోడీ ప్రభుత్వం మహిళల సంక్షేమ పథకాల కేటాయింపులను తగ్గించిందని, ఐదు కీలక సమస్యల పరిష్కారంలో విఫలమైందని పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ పదేళ్ల ఏళ్ల మోడీ ప్రభుత్వ హయాంలో మహిళా సంక్షేమ పథకాల అమలు తీరుపై మంగళవారం మాట్లాడారు.

హిమాచల్ ప్రదేశ్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌పై కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సుప్రియా శ్రీనతే అభ్యంతరకరమైన పోస్ట్ చేశారన్న జాతీయ మహిళా కమిషన్ వ్యాఖ్యలపై ఆయన మాట్లాడారు. 'నారీశక్తి' (మహిళా సాధికారత) అంటూ బిజెపి నినాదాలే తప్ప వారి సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. పదేళ్లుగా మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ అసమర్థత, ఉదాసీనత మహిళా వ్యతిరేక మనస్తత్వానికి అద్దం పడుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు జరిగినప్పుడు ఆ శాఖ మౌనంగా ఉంటుందని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో జరిగే ఘటనలపైనే మేల్కొంటారని అన్నారు. మహిళలు, చిన్నారులపై దాడులు రెట్టింపయ్యాయని, బడ్జెట్‌లో కోతలు, నిధుల తగ్గింపు, తక్కువ వేతనం, అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల దారుణంగా ప్రవర్తించడం, మహిళలు, చిన్నారుల్లో పెరుగుతున్న రక్తహీనత, నిరుద్యోగం, ఆదాయంలో కోతలు వంటి ఐదు అంశాల పట్ల మోడీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని అన్నారు. పదేళ్లలో మహిళలపై నేరాలు రెట్టింపు అయ్యాయని, 2012లో 2.4 లక్షల నేరాలు జరగగా, 2022 నాటికి 4.5 లక్షలకు పెరిగిందని చెప్పారు. మహిళలపై నేరాలను పరిష్కరించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన 'నిర్భయ' నిధులను 2022 నాటికి కేవలం 35 శాతం మాత్రమే ఉపయోగించారని అన్నారు. రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపుల ఫిర్యాదులపై మోడీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. బిల్కిస్ బానో కేసులో నిందితులను నిర్దోషులుగా విడుదల చేశారని, మణిపూర్‌లో లైంగిక దాడుల కేసుల్లోనూ ప్రభుత్వం మౌనంగానే ఉందని అన్నారు. మణిపూర్ నుండి ప్రతి రోజూ అత్యాచారం, దాడికి సంబంధించిన కొత్త కేసులు వస్తుంటే, ప్రధాని, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉదాసీనంగా వ్యవరించిందని విమర్శించారు. మహిళలపై దాడికి పాల్పడిన భయానక వీడియోలు బయటికి వచ్చిన తర్వాత కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, మహిళా, శిశు సంక్షేమ శాఖ కనీసం ప్రకటన కూడా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌లో అంగన్‌వాడీలు, పోషకాహార పథకాలు, మహిళల భద్రత, శిశు సంరక్షణ సంస్థలకు కేవలం 0.55 శాతం మాత్రమే కేటాయించారని జైరాం రమేష్ పేర్కొన్నారు.

ఎయును సందర్శించిన వెస్టన్ ఆస్ట్రేలియా ప్రతినిధులు

ప్రజాశక్తి-విశాఖపట్నం

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని వెస్టన్ ఆస్ట్రేలియా ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డితో వెస్టన్ ఆస్ట్రేలియా ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషన్ (ఇండియా-గల్ఫ్) నషీద్ చౌదరి, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఆంటోని జోసఫ్‌లు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై టిడిపి దిగజారుడు వ్యాఖ్యలు

- డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

నిరుపేదలకు అనేక సేవలు అందించిన వార్డు, గ్రామ వలంటీర్లపై టిడిపి, జనసేన నాయకులు దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆరోపించారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని తన నివాసంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో, పట్టణాల్లో వార్డుల్లో లబ్దిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా అందేలా చేయడానికి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను రూపకల్పన చేసిందని చెప్పారు. అలాంటి వాలంటీర్లను టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ తీవ్రమైన ఆరోపణలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో అమ్మాయిలు తప్పిపోవడంలో వలంటీర్ల పాత్ర ఉందని పవన్‌కల్యాణ్ గతంలో వ్యాఖ్యానించారని చెప్పారు. గోనెసంచులు మోసుకునే ఉద్యోగులు వాలంటీర్లని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారని చెప్పారు. మరో టిడిపి నాయకుడు సుధీర్ రెడ్డి వాలంటీర్లను తీవ్రవాదులతో పోల్చడం దారుణమన్నారు. ఇలాంటి పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేసిన నాయకులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఇసి అధికారులు చర్యలు తీసుకోవాలని రాజన్నదొర కోరారు.

సిఎఎలో ముస్లింల పట్ల వివక్ష తగదు

- యుఎస్‌సిఐఆర్‌ఎఫ్

న్యూయార్క్ : మతం, విశ్వాసాల ఆధారంగా ఏ ఒక్కరి పౌరసత్వాన్ని తిరస్కరించకూడదని యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రెలీజియస్ ఫ్రీడమ్ (యుఎస్‌సిఐఆర్‌ఎఫ్) పేర్కొంది. పౌరసత్వ (సవరణ) చట్టం (సిఎఎ) స్పష్టంగా ముస్లిం మైనారిటీలను మినహాయించడం, అమలు కోసం నిబంధనలు నోటిఫై చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. యుఎస్‌సిఐఆర్‌ఎఫ్ విదేశాలలో మతపరమైన స్వేచ్ఛను పర్యవేక్షించడానికి, విశ్లేషించడానికి, నివేదించడానికి అమెరికా కాంగ్రెస్ సభ్యులచే స్థాపించబడిన స్వతంత్ర, ద్వైపాక్షిక సమాఖ్య సంస్థ.

వివాదాస్పద సిఎఎ పొరుగు దేశాల నుండి పారిపోయి వచ్చిన శరణార్థులకు భారత్ మతపరంగా ఆశ్రయం కల్పిస్తోందని యుఎస్‌సిఐఆర్‌ఎఫ్ కమిషనర్ స్టీఫెన్ సెచ్నక్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. హిందువులు, పార్సీలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, క్రిస్టియన్‌లకు సిఎఎ ఆశ్రయం కల్పించినప్పుడు, ప్రత్యేకంగా ముస్లిములకు మాత్రమే ఎందుకు మినహాయింపునిచ్చిందని ప్రశ్నించారు. వాస్తవంగా పొరుగుదేశాల్లో హింసకు గురైన మైనారిటీలకు రక్షణ కల్పించేందుకు చట్టం రూపొందించినట్లైతే.. బర్మా నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలకు, పాకిస్తాన్ నుండి వచ్చిన అహ్మదీయ ముస్లింలకు, ఆఫ్ఘనిస్థాన్ నుండి వచ్చిన హజారా షాహిలు సహా ఇతరులకు చట్టంలో స్థానం కల్పించాలని పేర్కొన్నారు.

భారత్‌లోని మత స్వేచ్ఛ అంశాలను బహిరంగంగా చర్చించాలని యుఎస్ కాంగ్రెస్ సభ్యులను యుఎస్‌సిఐఆర్‌ఎఫ్ కోరింది. ప్రభుత్వ ప్రతినిధులతో, ముఖ్యంగా కాంగ్రెస్ సభ్యులతో చర్చలలో మత స్వేచ్ఛ అంశాన్ని కూడా చేర్చాలని పిలుపునిచ్చింది. స్టేట్ డిపార్ట్‌మెంట్ ఇటీవల స్పష్టం చేసినట్లు .. మత స్వేచ్ఛను గౌరవించడం, అన్ని వర్గాలకు చట్ట ప్రకారం సమానంగా రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలు అమలయ్యేలా చూడాలని యుఎస్‌సిఐఆర్‌ఎఫ్ కమిషనర్ డేవిడ్ కర్రీ పేర్కొన్నారు. మైనారిటీలకు మద్దతుగా నిలిచిన మానవహక్కుల కార్యకర్తలను నిర్బంధం నుండి విడుదల చేసేందుకు భారత అధికారులతో కలిసి పనిచేయాలని యుస్‌సిఐఆర్‌ఎఫ్ అమెరికా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

అవమానించారు.. వివక్ష చూపారు

- నా హక్కులు కాలరాస్తున్నందుకే వైసిపికి రాజీనామా చేశా
- నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'ఎమ్మెల్యేగా నాకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ ఇతరులకు బదలాయిస్తామంటే ఏలా.. ఎమ్మెల్యేగా నేనేమి చేయాలి. ఎమ్మెల్యేగా తాను స్టిక్కర్‌గా ఉండిపోవాల్సిందేనా. ఇదేనా ఎమ్మెల్యేకు వైసిపి పెద్దలు ఇచ్చే మర్యాద.. నాకు జరుగుతున్న అవమానాన్ని భరించలేకే వైసిపికి రాజీనామా చేశాను' అంటూ నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే అర్థర్ మొదటి సారిగా నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు జె. లక్ష్మి నరసింహయాదవ్‌తో కలిసి ఆర్థర్ మాట్లాడారు. మొదటి నుండి తమ తాత ముత్తాతలు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు గాడ్ ఫాదర్ అన్నారు. ఎమ్మెల్యేగా మాత్రమే ఉండాలని, అడ్మినిస్ట్రేషన్ మొత్తం బైరెడ్డి సిద్దార్థ రెడ్డి చూసుకుంటాడని వైసిపి పెద్దలు చెప్పారని, అలా కుదరదని చెప్పి వైసిపి నుండి బయటకు వచ్చానన్నారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానుల అభీష్టం మేరకు, వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం, వైఎస్ షర్మిలమ్మ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ బలోపేతానికి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చెప్పే సామాజిక సాధికారత కేవలం మాటల్లోనేనని, ఆచరణలో లేదన్నారు. ప్రాంతీయ పార్టీలు బిజెపికి లొంగిపోయి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని ఆరోపించారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందన్నారు. కరుడుకట్టిన కాంగ్రెస్ వాదులంతా తిరిగి పార్టీలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, బనగానపల్లె ఇంచార్జ్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర-కర్ణాటక సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలంలోని ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ముమ్మర తనిఖీలు చేపట్టారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక నుంచి ఆంధ్రాకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతిస్తున్నారు. కాగా వాహనాల తనిఖీ ఆలస్యం అవుతుండటంతో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించి ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇన్ని తనిఖీలు చేస్తున్నా కర్ణాటక మద్యం జోరుగా ఆంధ్రాలోకి ప్రవేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై ఎస్ఐ శ్రీనివాసులు వివరణ కోరగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, కర్ణాటక మద్యం ఆంధ్రాలోకి రావడం అసాధ్యమన్నారు.

తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిందే

- భద్రతా మండలిని కోరిన పలువురు నేతలు
- దాడులు కొనసాగుతాయన్న నెతన్యాహు


ఈజిప్టు, గాజా సరిహద్దులోని రాఫా క్రాసింగ్ వద్ద మీడియాను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్

న్యూయార్క్: రంజాన్ మాసం ఇంకా రెండు వారాలు మాత్రమే ఉంది. కాబట్టి తక్షణమే కాల్పుల విరమణకు భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని అరబ్బు దేశాలతో సహా పలు దేశాలు డిమాండ్ చేశాయి. భద్రతా మండలి తీర్మానాన్ని అమలు చేసి తీరాల్సిందేనని ఐరాస చీఫ్ గుటెరస్ ఉద్ఘాటించారు. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధాన్ని ఆపేందుకు భద్రతా మండలి తీర్మానం చేయడానికి ఆరు మాసాలు పట్టిందని, ఇప్పటికైనా తీర్మానం చేసినందుకు సంతోషమని ఐరాసలో పాలస్తీనా డిప్యూటీ శాశ్వత పరిశీలకులు మజీద్ బమ్యా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాల్పుల విరమణకు డిమాండ్ చేసినందుకు భద్రతా మండలికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అల్జీరియా రాయబారి అమర్ బెండ్‌జామా అన్నారు. గాజాలో కాల్పుల విరమణ తీర్మానానికి భద్రతా మండలి ఓటేస్తే చాలదు. ఈ తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా మండలి తీసుకోవాలని బ్రిటన్ లేబర్ పార్టీ నాయకుడు, నార్త్ ఇస్లింగ్టన్ ఎంపి జెరిమి కార్బిన్ అన్నారు. గాజాపై యుద్ధం మానవాళికే మాయని మచ్చ. ఇప్పటికే 32వేల మందికిపైగా అమాయక పాలస్తీనా పౌరులు మరణించారు. శాంతి, న్యాయం, స్వతంత్ర పాలస్తీనా కోసం మన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గాజాలో ఆక్రమించిన ప్రాంతాల నుంచి ఇజ్రాయిల్ దళాల తక్షణ ఉపసంహరణకు ఈ తీర్మానం బాటలు వేస్తుందన్న ఆశాభావాన్ని పీస్ అండ్ జస్టిస్ ప్రాజెక్టు ఉద్యమ కార్యకర్త లీసెస్టర్ ఈస్ట్ ఎంపి ఆడియా రెబ్ వ్యక్తం చేశారు. పాలస్తీనా పట్టణం రఫాపై భూతల దాడులకు ఈ తీర్మానంతో బ్రేక్ పడుతుందని ఐరాసలో అరబ్ ప్రతినిధి అమర్ బెండ్జా అన్నారు. స్టాప్‌ది వార్ కోయెలేషన్ కన్వీనర్ లిండ్సే జర్మన్ అన్నారు. గాజాలో క్షామం ఇజ్రాయిల్ పుణ్యమేనని ఆయన విమర్శించారు. సోమవారం నాడు భద్రతా మండలిలో కాల్పుల విరమణ తీర్మానానికి బ్రిటన్ ఓటు వేయడం అక్కడి ప్రజలు సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. కన్సర్వేటివ్ పార్టీనేత, ప్రధాని రిషిసునాక్, లేబర్ పార్టీ నేత స్టార్మర్ ఇజ్రాయిల్ ఘాతుకాలకు జవాబుదారీ వహించాలని ఆయన కోరారు.

భద్రతా మండలి తీర్మానాన్ని తాను లెక్కచేయనని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు హూంకరించారు. వీటోను ఉపయోగించి ఈ తీర్మానాన్ని అడ్డుకోనందుకు అమెరికాపైనా ఆయన చిందులు వేశారు. రఫా పట్టణంపై భూతల దాడులకు ప్రత్యామ్నాయం గురించి చర్చించేందుకు తమ దౌత్య ప్రతినిధి బృందం జరపతలపెట్టిన వైట్ హౌస్ సందర్శనను రద్దు చేస్తున్నట్లు నెతన్యాహు ప్రకటించారు. బందీల విడుదల గురించి మండలి తీర్మానంలో ప్రస్తావించలేదని ఇజ్రాయిల్ ఆరోపించింది. వైట్ హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ మాట్లాడుతూ , బందీల విడుదల కాల్పుల విరమణలో భాగంగా ఉండాలని అమెరికా మొదటి నుండి చెబుతోందని, ,ఇందులో అ ప్రస్తావన లేనందునే ఓటింగ్‌కు గైర్హాజరయ్యామని చెప్పారు.

. ఇజ్రాయిల్ అనుకున్న లక్ష్యాల్లో ఏ ఒక్కదాన్ని కూడా సాధించలేకపోయిందని హమాస్ నేత ఇస్మాయిల్ హనియె అన్నారు. పైగా ప్రపంచ దేశాల మద్దతును కూడా ఇజ్రాయిల్ కోల్పోతోందన్నారు. ఇరాన్ విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీర్ అబ్దుల్లాతో కలిసి ఆయన పత్రికా సమావేశంలో పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయిల్‌కు రాజకీయ మద్దతు కరువవుతోందని తాజాగా భద్రతా మండలి ఆమోదించిన తీర్మానంతోనే అర్థమవుతోందన్నారు.

గాజాలో ఆగని దాడులు మరో 81 మంది మృతి

గత 24గంటల్లో గాజపై ఇజ్రాయిల్ సాగించిన దాడుల్లో 81 మంది చనిపోయారు. మరో 93మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. కాల్పుల విరమణ జరపాలంటూ హమాస్ చేస్తున్న డిమాండ్‌ను 'కేవలం భ్రాంతికరమైన డిమాండ్' అని ఇజ్రాయిల్ హేళనగా మాట్లాడింది.. రాఫాపై కొనసాగుతున్న దాడుల్లో భాగంగా ఇజ్రాయిల్ మిలటరీ ఒక ఇంటిపై బాంబు దాడి చేయగా, 9మంది చిన్నారులతో సహా 18మంది మరణించారు. అక్టోబరు7 నుండి ఇప్పటివరకు ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ కాండలో 32, 333 మంది పాలస్తీనీయులు చనిపోయారు.

ఇదిలా వుండగా గత 72గంటల్లో ఎర్ర సముద్రంలో, అడెన్ జలసంధిలో నాలుగు నౌకలపై యెమెన్‌కి చెందిన హౌతీ తిరుగుబాటుదారులు అర డజను సార్లు దాడి చేశారు.


ముస్లింలకు కానుకలు అందజేస్తున్న సిక్కులు

పంజాబ్‌లో వెల్లివిరుస్తున్న మతసామరస్యం

- ముస్లింలకు ఇతర మతస్తుల ఇఫ్తార్ విందు

జలంధర్ : పంజాబ్‌లోని మలెర్‌కోట్లా జిల్లాలో మతసామరస్యం వెల్లివిరిసింది. జిల్లాలో గణనీయమైన సంఖ్యలో ముస్లిం జనాభా ఉంది. ప్రస్తుతం రంజాన్ మాసం కావడంతో వీరు ఉపవాసాలు పాటిస్తున్నారు. వీరికి హిందు, సిక్కు మతస్తులు ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. రంజాన్‌లో ఉపవాసాలు పాటించే ముస్లింలను సాయంత్రం ఇఫ్తార్ విందుతో వాటిని విరమిస్తారు. హిందు దేవాలయాలు, గురుద్వారాల్లోకి ముస్లింలను ఆహ్వానించి ఇఫ్తార్ విందులు ఇస్తున్నారు. ముస్లింలు కూడా రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు హిందువులు, సిక్కులు, క్రైస్తవులు ఇతర మతస్థులను ఆహ్వానిస్తున్నారు. ఈ విధంగా రంజాన్ వేడుకల్లో అందరూ భాగస్వాములవుతున్నారు. ఈ విధంగా జరగడం ఇదే మొదటిసారని కాదని, చాలా ఏళ్ల నుంచి ఈ విధానాన్ని పాటిస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. 'రాజకీయ నాయకులు బోధించే మతభావజాలాన్ని మనం ఎప్పుడూ పట్టించుకోవద్దు. ఇక్కడ హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, ఇతర మతస్థులు తరతరాలుగా కలిసే ఉంటున్నారు. విద్వేషాన్ని బోధించే రాజకీయాలు ఉంటాయి. ఏ మతం కూడా ద్వేషాన్ని బోధించదు. మనమంతా ముందుగా మనుషులం. తరువాతే మతం. మనమంతా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలి' అని స్థానికులు తెలిపారు. ఇలాంటి అంశాలను మీడియా కవర్ చేయదని, కానీ కవర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆ ఆరుగురు సిట్టింగ్‌లకు బిజెపి టికెట్లు

- హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలు

షిమ్లా : ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి అనర్హత వేటుకు గురైన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బిజెపి టిక్కెట్లు ఇచ్చింది. త్వరలో జరిగే హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో వీరు బిజెపి అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు. ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, ఇందర్‌దత్ లఖన్‌పాల్, రవి ఠాకూర్, చైతన్య శర్మ, దవిందర్ భుట్టో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి, బిజెపి అభ్యర్థికి ఓటు వేశారు. కాంగ్రెస్ ఫిర్యాదు మేరకు వీరిపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. దీంతో ఖాళీ అయిన ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 1న హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగు లోక్‌సభ స్థానాలతోపాటు ఎన్నికలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇస్తున్నట్లు బిజెపి మంగళవారం ప్రకటించింది.

పంజాబ్‌లోనూ బిజెపి ఒంటరిపోరు

లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 ఎంపి స్థానాల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేయనుందని పంజాబ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జఖర్ మంగళవారం తెలిపారు. శిరోమణి అకాలీ దళ్ (ఎస్ఎడి)తో ఎలాంటి పొత్తు లేదన్నారు. ఎస్ఎడి 1996 నుంచి ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉంది. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాల తరువాత నుంచి అంటే 2020లో ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చింది. ఒడిశాలోనూ బిజెడితో పొత్తు యత్నాలు విఫలం కావడంతో బిజెపి ఒంటరిగానే బరిలోకి దిగనుంది.

మోడీ, అమిత్ షా రాజనీతిజ్ఞులుగా నిరూపించుకోవాలి

- సోనమ్ వాంగ్‌చుక్
- 21 రోజుల నిరాహార దీక్ష విరమణ



లధక్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తమని తాము రాజకీయ నీతిజ్ఞులుగా నిరూపించుకోవాలని లధక్ చెందిన ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. లధక్‌కు రాష్ట్రహోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చడం వంటి నాలుగు డిమాండ్లతో 21 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షను సోనమ్ వాంగ్‌చుక్ మంగళవారం విరమించారు. పై డిమాండ్ల కోసం తన పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. మంగళవారం వాంగ్‌చుక్ చాలా బలహీనంగా కనిపించారు. నిరాహార దీక్ష విరమణకు ముందు ఎక్స్‌లో ఆయన ఒక వీడియో పోస్ట్ చేశారు. 'ప్రస్తుతం మనదేశానికి చిత్తశుద్ధి, దూరదృష్టి, వివేకం ఉన్న రాజనీతిజ్ఞులు కావాలి. కేవలం హ్రస్వదృష్టి ఉన్న రాజకీయ నాయకులు కాదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా త్వరలో తాము రాజనీతిజ్ఞులు అని నిరూపించుకుంటారని ఆశిస్తున్నా' అని సోనమ్ వాంగ్‌చుక్ తెలిపారు. లడఖ్ ప్రజలకు బిజెపి, మోడీ చేసిన వాగ్దానాలను గుర్తుచేశారు. 'మోడీ రామభక్తునిగా చెప్పుకుంటారు. ప్రాణాలు కోల్పోయినా మాట తప్పకూడదు' అనే రాముని బోధనను మోడీ అనుసరించాలి' అని అన్నారు. ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం-లధక్ నాయకుల మధ్య చర్చలు విఫలమైన తరువాత ఈ నెల 6న ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారు.

మంగళవారం ముందుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను నటులు ప్రకాశ్‌రాజ్ పరామర్శించారు. వాంగ్‌చుక్‌కు మద్దతు తెలిపారు. ప్రభుత్వాలు తమ వాగ్దానాలను నిలబెట్టుకోనప్పుడు ప్రజలు ఐక్యంగా ఉండి, తమ గళాన్ని పెంచడం తప్ప మరో మార్గం లేదని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ రోజు తన పుట్టినరోజని, వాంగ్‌చుక్‌కు మద్దతు ఇవ్వడమే తన ప్రాధాన్యత అని చెప్పారు.

మీ పోరాటం బిజెపితోనా? వామపక్షాలతోనా?

- కాంగ్రెస్‌ను ప్రశ్నించిన బినోయ్ విశ్వం

కొచ్చి : కేరళలో కాంగ్రెస్ రాజకీయ విజ్ఞతను ఆ రాష్ట సిపిఐ కార్యదర్శి బినోయ్ విశ్వం ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో ఇండియా వేదిక కోసం ప్రయత్నాలు జరుగుతుంటే వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయడాన్ని బినోయ్ విశ్వం తప్పుపట్టారు. 200కు పైగా పార్లమెంట్ స్థానాలు ఉన్న హిందీ రాష్ట్రాలపై రాజకీయ దృష్టి పెట్టకుండా కేవలం 20 మంది లోక్‌సభ సభ్యులున్న కేరళపై కాంగ్రెస్ ఎక్కువ దృష్టి పెట్టడాన్ని తప్పుపట్టారు. కాంగ్రెస్ పోరాటం బిజెపితోనా? వామపక్షాలతోనా? అని ప్రశ్నించారు. వామపక్షాల నుంచి ఎన్నికైన ప్రతి ఎంపి ఇండియా వేదికకు మద్దతు ఇస్తారనే హామీ ఇస్తున్నామని, కాంగ్రెస్ నుంచి అలాంటి హామీని ఆశించలేమని బినోయ్ విశ్వం విమర్శించారు.

అదానీ చేతికి మరో నౌకాశ్రయం

- ఎస్‌పి గ్రూప్ నుంచి గోపాల్‌పూర్‌లోని పోర్టు స్వాధీనం
- రూ.3,350 కోట్లకు కొనుగోలు



న్యూఢిల్లీ : మరో నౌకాశ్రయం గౌతం అదానీ హస్తగతమైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ తాజాగా ఒడిస్సాలోని షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పి) గ్రూప్‌నకు చెందిన గోపాల్‌పూర్ నౌకాశ్రయాన్ని స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే దేశంలో పశ్చిమ, తూర్పులోని దాదాపు 12 పోర్టులు, టెర్మినల్స్‌ను సొంతం చేసుకున్న అదానీ పోర్టుపోలియోలో మరొక్కటి చేరినట్లయింది. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ సహజ వనరులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాల స్వాధీనాలను భారీగా పెంచుకున్న విషయం తెలిసిందే. గోపాల్‌పూర్ పోర్టును రూ.3,350 కోట్లకు అదానీకి విక్రయించినట్లు ఎస్‌పి గ్రూప్ మంగళవారం ప్రకటించింది. ఇందులోని ఎస్‌పి గ్రూపునకు చెందిన 56 శాతం వాటాను, 39 శాతం ఒరిస్సా స్టెవెడోరెస్ నుంచి అదానీ పోర్ట్స్ స్వాధీనం చేసుకుంది. ఒడిస్సాలో నిర్మాణ దశలో ఉన్న ఈ నౌకాశ్రయాన్ని ఎస్‌పి గ్రూప్ 2017లో కొనుగోలు చేసింది.

గోపాల్‌పూర్ పోర్టు వార్షిక సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. గ్రీన్‌ఫీల్డ్ ఎల్ఎన్‌జి రీగ్యాసిఫికేషన్ టెర్మినల్ ఏర్పాటుకు ఇటీవలే పెట్రోనెట్ ఎల్ఎన్‌జితో ఇటీవలే ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పోర్టులోని 95 శాతం వాటాను స్వాధీనం చేసుకోవడం ద్వారా దీర్ఘకాలంలో భారీ రాబడి ఉంటుందని అదానీ పోర్ట్స్ అంచనా వేస్తోంది. రుణాలను తగ్గించుకొని కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి తమకు ఈ నిధులు సహకరించనున్నాయని ఎస్‌పి గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు. తద్వారా భారత్ సహ ప్రపంచవ్యాప్తంగా తమ కీలక వ్యాపారాలపై దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. 2021లో నౌకాశ్రయాల రంగంలోకి ప్రవేశించిన అదానీ గ్రూపు అనతికాలంలోనే దేశంలోని అత్యంత కీలకమైన ముంద్రాపోర్టు, కృష్ణపట్నం పోర్టు, కరైకల్ పోర్టు, హజిరా పోర్టు, ధామ్రా పోర్టు తదితర పోర్టులను స్వాధీనం చేసుకుంది. దేశంలోని మొత్తం నౌకాశ్రయ వ్యాపారంలో అదానీ 13 పోర్టులతో 24 శాతం వాటాను హస్తగతం చేసుకున్నారు.

జైలు నుంచి కేజ్రీవాల్ రెండో ఉత్తర్వు

- మొహల్లా క్లినిక్‌లు, ఆస్పత్రులలో మందులు, రోగ నిర్ధారణ పరీక్షల కొరత పరిష్కరించాలి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయి ఇడి కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జారీ చేసిన ఆదేశాలు దేశవ్యాప్తంగా సంచలనమయ్యాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన ఇడి, కాగితాలు, కంప్యూటర్‌ను తాము సమకూర్చలేదని, అవి ఆయనకు ఎలా వచ్చాయో చెప్పాలంటూ మంత్రి అతిషిని ప్రశ్నించింది. తదుపరి చర్యలకు ఇడి సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ రెండో ఆదేశం జారీ చేయడం దేశ రాజకీయాల్లో మరింత వేడి పెంచేసింది. మొదటి ఆదేశంలో నీరు, మురుగు సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించాలని మంత్రి అతిషిని కేజ్రీవాల్ ఆదేశించగా.. రెండో ఆదేశంలో మొహల్లా క్లినిక్‌లు, ఆస్పత్రులలో మందులు, రోగ నిర్ధారణ పరీక్షల కొరతను పరిష్కరించాలని ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్‌కు ఆదేశాలు జారీ చేశారు. కేజ్రీవాల్ ఇడి కస్టడీలో ఉన్నప్పటికీ ఆయన ఢిల్లీ ప్రజల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నారని మంత్రి భరద్వాజ్ అన్నారు. మొహల్లా క్లినిక్‌లు, ఆస్పత్రులలో మందులు అందుబాటులో లేవని తెలుసుకున్న సిఎం ఈ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.



తీహార్ జైలుకు కవిత

- 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ
- 1న బెయిల్ పిటిషన్‌పై విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తీహార్ జైలుకు తరలించారు. ఆమెకు సిబిఐ స్పెషల్ కోర్టు 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఇచ్చిన 10 రోజుల కస్టడీ ముగియడంతో కవితను ఇడి అధికారులు రౌస్ అవెన్యూలోని సిబిఐ స్పెషల్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు అనంతరం కవితకు 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తున్నట్లు న్యాయమూర్తి కావేరి బవేజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కవిత పెట్టుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 1న మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేపడతామని వెల్లడించారు. అనంతరం పోలీసులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు.

ఇడి ముందుకు శరణ్

ఢిల్లీ మద్యం కేసులో కొత్తగా తెరపైకి వచ్చిన కవిత మేనల్లుడు మేక శరణ్ మంగళవారం ఇడి ముందు విచారణకు హాజరయ్యారు. ఇండో స్పిరిట్ కంపెనీకి సంబంధించి జరిగిన నగదు బదిలీ/ వినియోగం నేర ప్రక్రియలో మేక శరణ్ ఉన్నట్లు ఇడి ఆరోపిస్తోంది.

వెలుగు చూడని హింస, నేరాలు!

- వృద్ధ మహిళలు, వికలాంగుల హింసపై డేటా రూపొందించాలి
- డబ్ల్యుహెచ్ఓ సమీక్ష



న్యూయార్క్ : వృద్ధ మహిళలు, అంగ వైకల్యంతో బాధ పడుతున్న మహిళలు ఎక్కువగా లైంగిక హింసకు గురవుతున్నారని, అటువంటి వారి పట్ల మరింతగా దృష్టి సారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) పేర్కొంది. ఇలాంటివారు అదనంగా మరికొన్ని ముప్పులను కూడా ఎదుర్కొంటున్నారని, తమ సంరక్షకుల చేతుల్లోనో లేదా ఆరోగ్య నిపుణుల చేతుల్లోనో వీరు అనేక దూషణలు, వేధింపులు భరిస్తున్నారని తెలిపింది. అలాంటి వారికి వేసుకోవాల్సిన మందులు ఇవ్వకుండా నిలిపివేయడం, చేతి కర్ర, వీల్ ఛైర్ వంటి సహాయ పరికరాలు అందుబాటులో లేకుండా చేయడం, ఆర్థిక పరమైన అవకతవకలకు పాల్పడడం, తిట్లు ఛీత్కారాలకు దిగడం వంటివి చోటు చేసుకుంటున్నాయని పేర్కొంది.

ఇలాంటి మహిళలను గుర్తించడం, వారి ప్రత్యేక అవసరాలను తీర్చడం, వారి బాధలు, కష్టాలను గుర్తించడానికి దేశాల వ్యాప్తంగా మరింత మెరుగైన పరిశోధనలు జరగాలని డబ్ల్యుహెచ్ఓ కోరింది. అంతర్జాతీయ, జాతీయ హింస సంబంధిత డేటాలో ఇటువంటి వారి గురించిన సమాచారం ఏదీ రాదని, వారి పరిస్థితులు, సమస్యలన్నీ కూడా ఎలాంటి పరిష్కారకాలు లేకుండా లోల్లోపలే వుండిపోతున్నాయని పేర్కొంది. ముఖ్యంగా తక్కువ, ఒక మోస్తరు ఆదాయాలు కలిగిన దేశాల్లో ఇటువంటి వారి గురించి డేటా అస్సలు వుండదని తెలిపింది. అధిక ఆదాయం కలిగిన దేశాలు, ప్రాంతాల్లోనే ఇటువంటి వృద్ధ, వికలాంగ మహిళలకు సంబంధించిన సమాచారం బయటకు వస్తోందని తెలిపింది.

60ఏళ్లు అంతకు పైబడిన మహిళలపై డబ్ల్యుహెచ్ఓ ఒక సమీక్ష నిర్వహించింది. లైంగిక భాగస్వామి శారీరక హింస, వేధింపులనేవి అత్యంత తరచుగా కనబడే రూపాల్లో ఒకటని పేర్కొంది. భాగస్వాములు మరింత వయసు మీరినవారైతే ఒక్కోసారి మానసిక హింస రూపాల్లో లేదా వదిలిపెట్టేస్తామనే బెదిరింపుల రూపాల్లో కూడా బయటపడుతూ వుంటోందని పేర్కొంది. ఇలాంటి హింస చోటు చేసుకున్నప్పుడు సాధారణంగా వృద్ధులు, వికలాంగులు ఒంటరిగానే వుంటారు. అందువల్ల వారు తప్పించుకోవడం లేదా వీటి గురించి ఫిర్యాదు చేయడమనేది చాలా కష్టమవుతుందని పేర్కొంది. పైగా సమాజంలో వుండే వివక్ష, కళంకం వంటివి ఇలాంటి సమాచారం లేదా సేవలు అందించే అవకాశాలను తగ్గించేస్తోందని డబ్ల్యుహెచ్ఓలో టెక్నికల్ ఆఫీసర్ లియాన్‌మేరీ సార్దినా పేర్కొన్నారు. ఇలాంటి గ్రూపుల్లో ఈ తరహా హింస చాలా ఎక్కువగానే నెలకొందని అందుబాటులో వున్న డేటా తెలియజేస్తోందని తెలిపారు. ప్రస్తుతం మహిళలపై జరిగే హింస, ఇతర సమాచారం కేవలం 10శాతమే వుంటోందని అన్నారు. వీరికి సంబంధించిన సర్వేలు చేపట్టడానికి వీలుగా సర్వే మాడ్యూల్స్‌ను కూడా డబ్ల్యుహెచ్ఓ రూపొందించింది.

ఢిల్లీలో నిరసన సెగలు

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నేత సోమ్‌నాథ్ భారతి వ్యాఖ్యానించారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ, తనతో పాటు డిప్యూటీ స్పీకర్ రాఖీ బిర్లా తదితరులను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈ నెల 21న కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ అరెస్టు పై దేశవ్యాపితంగా నిరసనాగ్రహాలు వ్యక్తమయ్యాయి.

కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించిన అమెరికా

కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా స్పందించింది. సక్రమమైన, పారదర్శకతతో కూడిన విచారణా క్రమాన్ని చేపట్టగలరని ఆశిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. ఇ-మెయిల్‌లో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి పై విధంగా స్పందించారు. గతంలో జర్మనీ కూడా ఇదే రీతిలో స్పందించడంతో తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేంటని మోడీ ప్రభుత్వం ఆక్రోశం వ్యక్తం చేసింది జర్మనీ రాయబారిని పిలిచి తమ నిరసన తెలియచేసింది. ఇది జరిగిన రెండు రోజులకే అమెరికా కూడా ఇదే రీతిలో స్పందించింది.

సోషల్ మీడియా వేదికగా కేజ్రీవాల్‌కు సంఘీభావం

కేజ్రీవాల్‌కు సంఘీభావం కూడగట్టేందుకు ఆప్ సోషల్ మీడియాను వేదికగా ఎంచుకున్నది. కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆప్ నేతలు, కార్యకర్తలు తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చారు. కటకటాల వెనుక ఉన్న కేజ్రీవాల్ చిత్రాన్ని డిస్‌ప్లేలో పోస్ట్ చేశారు. మోడీ కా సబ్సే బడా దార్ కేజ్రీవాల్ (మోడీని అత్యంత భయపెట్టిన కేజ్రీవాల్) అనే శీర్షికను డిస్‌ప్లే కింద పోస్ట్ చేశారు. దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మద్దతునివ్వాలని కోరుతూ ఆప్ ఈ క్యాంపెయిన్ ప్రారంభించింది.

కేజ్రీవాల్ పిటిషన్‌పై నేడు విచారణ

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇడి తనను అరెస్టు చేయడాన్ని, ఆరు రోజులు రిమాండ్‌కు పంపడాన్ని సవాలు చేస్తూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం ఢిల్లీ హైకోర్టు విచారణ జరపనుంది. జస్టిస్ స్వర్ణకాంత్ శర్మ ఈ పిటిషన్‌పై ఉదయం 10.30గంటలకు విచారణ జరపనున్నారు. అరెస్టు, రిమాండ్ రెండూ చట్ట విరుద్ధమైనవేనని, అందువల్ల కేజ్రీవాల్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆప్ లీగల్ బృందం వాదిస్తోంది. మోడీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఆప్‌నేతలు మనీష్ సిసోడియా, సంజయ్‌సింగ్ ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో వున్నారు. తన అరెస్టును సవాలు చేస్తూ తొలుత కేజ్రీవాల్ సుప్రీంలో పిటిషన్ వేసినా, ఆ తర్వాత ఉపసంహరించుకున్నారు. అనంతరం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

ఫిలిప్పీన్స్ సార్వభౌమత్వానికి భారత్ మద్దతు : జైశంకర్

మనీలా : ఫిలిప్పీన్స్ సార్వభౌమత్వానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చెప్పారు. ప్రస్తుతం ఫిలిప్పీన్స్ పర్యటనలో ఉన్న జైశంకర్ రాజధాని మనీలాలోని సోఫిటెల్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆ దేశ విదేశాంగ మంత్రి ఎన్రిక్ మనాలోతో జరిగిన చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని అన్నారు. ఇటీవల కాలంలో భారత్-ఫిలిప్పీన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో గణనీయమైన వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న మోడల్‌ను రూపొందించడానికి భారత్-ఫిలిప్పీన్స్ మధ్య సన్నిహిత సహకారం అవసరమని అన్నారు.

అసాంజెను అమెరికాకు తక్షణమే అప్పగించలేం

- బ్రిటన్ కోర్టు రూలింగ్

లండన్ : వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజెను అమెరికాకు తక్షణమే అప్పగించడం కుదరదని బ్రిటన్ కోర్టు స్పష్టం చేసింది. అమెరికా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం వుందని పేర్కొంది. దీనితో అమెరికాకు తన అప్పగింతను సవాలు చేస్తూ అసాంజె పోరాడేందుకు మరో అవకాశం లభించినట్లయింది. అనేక కారణాల రీత్యా అసాంజె అప్పగింతను సవాలు చేయడానికి అవకాశం వుందని ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులు తమ రూలింగ్‌లో చెప్పారు.

ఉన్నత స్థాయిలో రహస్యంగా వుంచాల్సిన అమెరికా మిలటరీ రికార్డులను, దౌత్య సమాచారాన్ని వెల్లడించినందుకు గూఢచర్య చట్టం కింద 18 అభియోగాలపై అసాంజెను విచారించాలని అమెరికా భావిస్తోంది. అమెరికాకు అప్పగించడానికి బ్రిటన్ ఆమోదం తెలియజేయడాన్ని సవాలు చేసేందుకు అసాంజె తరపు న్యాయవాదులు అనుమతి కోరారు. అసాంజె ప్రాసిక్యూషన్ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో వుందని వారు పేర్కొన్నారు.

అమెరికా రాజ్యాంగం మొదటి సవరణపై అసాంజె ఆధారపడవచ్చా? లేదా? ఆయన మరణ శిక్షకు లోబడి వుండవచ్చా? లేదా? అన్న ప్రశ్నలపై అమెరికా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాల్సి వుందంటూ కోర్టు అమెరికా అధికారులకు మరో అవకాశాన్ని ఇచ్చింది.

ఆ హామీలు రానట్టైతే, అసాంజెను అప్పీల్ చేసుకోవడానికి అనుమతిస్తామని వారు తెలిపారు. దీనిపై తదుపరి విచారణ మే 20న జరగనుంది. అసాంజె చర్య వల్ల తమ ఏజెంట్ల ప్రాణాలు చిక్కుల్లో పడ్డాయని, ఆయన నేరాన్ని క్షమించేది లేదని అమెరికా వాదిస్తోంది.

మాస్కో దాడి నిందితులపై తీవ్రవాద అభియోగాలు

మాస్కో : ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాస్కో దాడి ఘటనలో నలుగురు నిందితులపై తీవ్రవాద అభియోగాలు మోపారు. వీరి గుర్తింపులు మొదటిసారిగా నిర్ధారించబడ్డాయి. దాడికి పాల్పడ్డ నలుగురిని తజికిస్థాన్ పౌరులుగా గుర్తించారు. వారిని ఆదివారం బాస్మన్నీ జిల్లా కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ సమయంలో నిందితుల చేతులు కట్టివేసి, వారి కళ్లకు గంతలు కట్టారు. నిందితుల్ని ఒక్కొక్కరిగా జడ్జి ముందు ప్రవేశపెట్టారు. ఒక్కొక్కర్ని ఒకొక్క గాజు పెట్టెలో కూర్చోపెట్టారు. వీరిలో ముగ్గురు తమపై అన్ని ఆరోపణలను అంగీకరించారు. దీంతో వీరిపై తీవ్రవాద అభియోగాలు నమోదు చేయాలని జడ్జి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మాస్కోలోని ఒక మ్యూజిక్ హాల్‌లో కచేరి జరుగుతున్న సమయంలో నలుగురు సాయుధులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 137 మంది మరణించగా, మరో 200 మంది గాయపడ్డారు.

రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని బెయిల్‌కు షరతులు విధించలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదంటూ ఒక వ్యక్తికి బెయిల్ ఇవ్వడానికి ఒరిస్సా హైకోర్టు విధించిన షరతును సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. అలా షరతు విధించడం ఆ వ్యక్తి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. బెర్హంపూర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ సిబా శంకర్ దాస్ జనవరి 18న హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై సుప్రీంకు వెళ్ళారు. ఆ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్‌పై తీర్పు చెప్పింది. బెయిల్ షరతును ఉపసంహరించుకోవాలని కోరుతూ దాస్ పెట్టుకున్న పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. 2022 ఆగస్టులో బెయిల్‌పై దాస్‌ను విడుదల చేస్తూ హైకోర్టు ఈ షరతు విధించింది. బహిరంగంగా ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులను సృష్టించరాదని, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని హైకోర్టు షరతులు విధించింది. ఇలాంటి షరతులు విధించడం వల్ల వ్యక్తి ప్రాథమిక హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని సుప్రీం వ్యాఖ్యానించింది. అందువల్లనే హైకోర్టు విధించిన షరతులను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. తన క్లయింట్ రాజకీయ వ్యక్తి అని, రాబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాల్సి వుంటుందని దాస్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

దోచుకుంటున్న దళారులు

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ఎన్‌పేట, హిరమండలం, పాతపట్నం, సారవకోట, జలుమూరు, మండలాల్లో తీవ్ర ప్రభావం చూపగా, ఆమదాలవలస, జి సిగడాం నందిగాం, మెళియాపుట్టి ప్రాంతాల్లో పాక్షికంగా పంట దెబ్బతింది. మొత్తం 1,100 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. నాణ్యతగా ఉన్న పంటకే గిట్టుబాటు ధర దక్కని పరిస్థితుల్లో దెబ్బతిన్న పంటకు ధర ఏమొస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్ష ప్రభావం ఉన్న మండలాల్లోనైనా ప్రభుత్వం వెంటనే ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

రూ.24 వేలు నష్టం

నేను మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశాను. ఈ సంవత్సరం ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. సరిగ్గా పంట అమ్ముకునే సమయానికి ధర పడిపోయింది. ఈ ఏడాది జనవరిలో క్వింటాలు ధర రూ.2,300 ఉంది. ప్రస్తుతం 2,100 మాత్రమే ఇస్తామంటున్నారు. క్వింటాలుకు రూ.200 చొప్పున 120 క్వింటాళ్లకు రూ.24 వేలు నష్టపోవాల్సి వస్తుంది.

-లంకలపల్లి గోవిందరావు, లావేటిపాలెం, లావేరు మండలం

ధర తగ్గించేశారు

నేను రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. వ్యాపారులు వచ్చి పంటను చూసి క్వింటాలుకు రూ.2 వేలు ఇస్తాం, 2,100 ఇస్తామని అంటున్నారు. గతేడాది క్వింటాలును రూ.2,400కు అమ్మాను. ఈ ఏడాది ఖర్చు పెరిగినా ధర క్వింటాలుకు రూ.300 దిగకొయ్యడం వల్ల కనీసం రూ.18 వేలు నష్టపోతున్నాను.

- లింగాల తవుడు, గోవిందపురం, లావేరు మండలం



మీ కోసం


వెల్లుల్లికి నూనె రాసి ఎండబెడితే పొట్టు త్వరగా వస్తుంది.

జీవన సౌరభం

ఇంగిత జ్ఞానం లేని మెదడులో ప్రశ్న ఉదయించదు. మొద్దు నిండిన మనసుల్లో ఆలోచన పుట్టదు.

నిజం వైపు నిలబడాలి

రాము 6వ తరగతి చదువుతున్నాడు. సొంత నిర్ణయాలు తీసుకోలేడు. ఎవరు ఏది చెబితే అదే నిజం అనుకుంటాడు. ఒకసారి అతడి మిత్రులందరూ ఆటల పీరియడ్‌లో కబడ్డీ ఆడుతున్నారు. రాముని ఎంపైర్‌గా ఉండమన్నారు. శివ జట్టు ఒకవైపు, కుమార్ జట్టు ఒకవైపు ఆడుతున్నారు. రెండు జట్లూ సమానమైన స్కోర్ చేశాయి. ఎలాగైనా గెలవాలని శివ జట్టు పట్టుదలగా ఉంది. రాముని ఉపయోగించుకుంటే గెలుపు సులభమని శివ, వాళ్ల జట్టుకి చెప్పాడు కూడా.



కూతకి వెళ్లిన శివ, కుమార్ జట్టులో ఉన్న ప్రసాద్‌ని తాకకుండానే తాకానని అబద్ధం చెప్పాడు. తాకలేదని రాము కూడా గుర్తించాడు. కానీ శివ జట్టు వారంతా ప్రసాద్ "ఔట్.. ఔట్" అంటూ గట్టిగా కేకలు వేశారు. కుమార్ వాదించినా ఎవరూ వినలేదు. రాము తాను గ్రహించిన నిజాన్ని కూడా పక్కనబెట్టి, గట్టిగా అరుస్తున్న శివ జట్టు పోటీలో గెలిచిందని చెప్పాడు. ఇప్పుడే కాదు, రెండు మూడు సందర్భాల్లో కూడా రాము ఇలాగే చేశాడు. ఈ విషయం కుమార్‌కి బాగా తెలుసు.

ఒకరోజు రాము తరగతి గదిలోకి వస్తుండగా కుమార్ తన పక్కన బెంచిపై కూర్చున్న వారితో 'ఒరేయ్! గో.పి వచ్చాడు రా! గో.పి వచ్చాడు రా!' అని ఎగతాళి చేశాడు. అక్కడ ఉన్న వారందరూ నవ్వారు. రాముకి చాలా కోపం వచ్చింది. ఉపాధ్యాయుడికి ఫిర్యాదు చేశాడు. అప్పుడు కుమార్, మాస్టారు దగ్గరికి వెళ్లి, 'సార్! సొంతంగా నిర్ణయం తీసుకోలేక ఎటువైపు ఒత్తిడి ఉంటే అటువైపే వెళ్ళిపోతున్న వాళ్లని గోడ మీద పిల్లి అని పిలుస్తారని చెప్పారు కదా! అందుకే మేమంతా ఇకనుండి రాముని ఆ పేరుతోనే పిలుస్తాం' అని జరిగిందంతా చెప్పాడు.

ఉపాధ్యాయుడికి విషయం అర్థమైంది. తల దించుకున్న రాముని దగ్గరకు పిలిచారు. 'చూడు రాము, ఎప్పుడూ నిజం వైపు ఉండాలి. అరిస్తే అబద్ధం నిజమై పోదు కదా! ఎక్కువమంది అబద్ధాన్ని నిజంగా నమ్మించడానికి ప్రయత్నం చేస్తారు. కానీ నిజం ఏమిటో మనకు తెలిస్తే నిజం వైపే ఉండాలి. గోడమీద పిల్లిలా ఊగిసలాడకూడదు, ఈ వయసులోనే మీరు మంచి నడవడిక ఏర్పాటు చేసుకుంటే జీవితంలో విజయం సాధిస్తారు' అని మాస్టారు తరగతిని ఉద్దేశించి మాట్లాడారు. వెంటనే రాము, కుమార్ దగ్గరకి వెళ్లి 'నన్ను క్షమించు కుమార్.. ఇంకెప్పుడూ అలా ప్రవర్తించను. నిజం వైపు నిలబడతాను' అని చెప్పగానే తరగతి గది అంతా చప్పట్లతో మార్మోగిపోయింది.

- మొర్రి గోపి,
88978 82202.

సరైన పదాలు గుర్తించండి

B	X	H	P	B	L	A	C	K
B	G	O	I	E	F	W	F	I
N	Y	O	N	P	O	H	A	O
O	G	T	K	G	R	E	E	N
W	H	I	T	E	B	L	U	E
O	R	A	H	G	E	G	U	X
U	B	L	Y	E	L	L	O	W
K	X	M	G	Z	P	D	R	R
B	R	O	W	N	T	R	E	D

BLACK
BLUE
BROWN
GREEN
ORANGE
PINK
RED
WHITE
YELLOW



పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న పజిల్‌లో పక్కనే ఉన్న రంగుల పేర్లు గజిబిజిగా ఇచ్చాం. అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించి ఆ పదం చుట్టూ ఒక వృత్తం గీయండి.

నేను గీసిన బొమ్మ



సారుగు అశ్విత,
8వ తరగతి,
జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

టిఎం కృష్ణగా అతడు ప్రసిద్ధుడు. తోడూరు మాడభూషి కృష్ణ అనేది అతడి పూర్తి పేరు. కర్ణాటక సంగీత కళాకారుడు. తన గాన మాధుర్యంతో శ్రోతలను సంగీత సాగరంలో ముంచెత్తగలిగిన విశేష ప్రావీణ్యం ఉన్నవాడు. చిన్న వయసులోనే దేశవిదేశాల్లో వేలాది ప్రదర్శనలూ ఇచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది అభిమానం సంపాదించుకున్న వాడు. 2016లో రామన్ మెగసెసే పురస్కారం సహా అనేక గౌరవాలూ, పురస్కారాలూ పొందినవాడు. అతడు ఎక్కడైతే సంగీత సాధన చేశాడో, ఏ వేదిక మీద అనేక ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొందాడో - ఆ వేదిక మద్రాసు మ్యూజిక్ అకాడమీ అతడికి 'సంగీత కళానిధి' పురస్కారాన్ని ప్రకటించింది. కృష్ణకు ఈ గౌరవాన్ని ప్రకటించటం పట్ల కొందరు సాంప్రదాయ సంగీత కళాకారులు తీవ్ర నిరసన తెలిపారు. అతడి ధోరణి, వ్యవహార శైలీ సంగీత సామ్రాజ్యానికి అవమానకరమని వారు గొంతెత్తారు.



కర్నాటక సంగీతంలో సమానత్వ స్వరం

వారెందుకు అంతగా గాయపడ్డారు? కృష్ణ వ్యవహార శైలి వారిని ఎందుకు అంతగా బాధపెడుతోంది?

ఈ సంగతులు తెలియాలంటే– సంగీత ప్రాంగణాన్ని దాటి, సామాజిక, చారిత్రిక వర్తమానంలోకి తొంగిచూడాలి. కృష్ణ అలాగే చూస్తాడు. కళ్లు మూసుకొని, తాదాత్మ్యంతో సంగీతం పాడి, చప్పట్లు అందుకొని మురిసిపోయే రకం కాదు, అతడు. తన చుట్టూ జరుగుతున్నది వాస్తవమని తలుస్తాడు. అది మంచో, చెడ్డో తన దృక్కోణంలోంచి విశ్లేషిస్తాడు. ఎవరో బాధ పడతారని, ఇంకెవరో గాయపడతారని తన భావాలను తనలోనే దాచుకోడు. మర్యాదలు పోతాయనో, మన్ననలు మందగిస్తాయనో అనుకోడు. సాంప్రదాయ సంగీతాన్ని దాటి, సామాజిక పరిణామాలు అన్నిటిపైనా స్పందిస్తాడు. అవసరమైతే సూటిగా ప్రశ్నలు సంధిస్తాడు.

సాంప్రదాయ సంగీతంలో బ్రాహ్మణాధిపత్యం పీఠం వేసుకొని కూర్చొందని, అది పోవాలని కుండబద్దలు కొట్టినట్టు చెబుతాడు కృష్ణ. త్యాగరాజు రాసిన గీతాల్లో సైతం ఈ కాలానికి పనికి రాని భావాలు ఉన్నాయని, వాటిని ఇప్పుడు పాడుకోవడం అనవసరమని శషభిషలు లేకుండా తేల్చిపారేస్తాడు. కుల నిర్మూలన ఉద్యమకారుడు పెరియార్ భావజాలాన్ని ప్రేమిస్తాడు. పెరుమాళ్ మురుగన్ కవిత్వాన్ని సంగీత ప్రదర్శన మధ్యలో గొంతెత్తి వినిపిస్తాడు. తమిళనాడులో కొందరు అంబేద్కర్, గాంధీ, లెనిన్, పెరియార్ విగ్రహాలను ధ్వంసం చేసినప్పుడు, అవమానించినప్పుడు– గట్టిగా ఖండించాడు. సమానత్వ భావాలు వర్ధిల్లాలని, సంకుచిత, స్వార్థ, కుల, మతాధిపత్య భావాలు సమసిపోవాలని చాటిచెప్పాడు. ఇదిగో ... ఈ భావాలే కొంతమంది సాంప్రదాయవాదులకు మింగుడుపడలేదు. ఆధిపత్యం పోవాలని కృష్ణ కోరుకోవటాన్ని– సంగీతాన్ని అవమానించటంగా వారు ప్రచారం చేస్తున్నారు. అంటే అర్థం ఏమిటి? కృష్ణ అంటున్నట్టుగానే– ఆ సంగీతంలో కులాధిపత్యం తిష్ట వేసుకుకూచొందని.



తొలినుంచీ అభ్యుదయ పథం

కృష్ణ 1976 జనవరి 22వ తేదీన మద్రాసులో పుట్టాడు. తల్లి ప్రేమ, తండ్రి రంగాచారి కర్నాటక సంగీత విద్వాంసులే! తల్లిది సామాజిక దృక్పథం గల కుటుంబం. ఆమె తన సోదరుడు డాక్టర్ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం కలిసి అనైకట్టిలో 'విద్యావనం' పేరిట ఓ పాఠశాలను స్థాపించి, ఎంతోమంది పేద, గిరిజన విద్యార్థులు చదువు చెప్పారు. కృష్ణ తాత గారు టిటి కృష్ణమాచారి మన దేశానికి ఆర్థికమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు కృష్ణకు 'సంగీత కళానిధి' పురస్కారం అందించిన మద్రాసు మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. కృష్ణ చదువంతా మద్రాసులోనే సాగింది. సంగీతంతో పాటు ఆర్థికశాస్త్రంలో కూడా పట్టభద్రుడు అయ్యాడు. 12 ఏళ్ల వయసు నుంచి సంగీత ప్రదర్శనలు ఇస్తూ, గొప్ప ప్రతిభా వంతుడిగా పేరు పొందాడు. 1997లో సంగీతను వివాహం చేసుకున్నాడు. ఆమె కూడా కర్నాటక సంగీత విద్వాంసురాలు. ఆ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.

కృష్ణ కళ్లు మూసుకొని, హాయిగా సంగీతం పాడుకుంటూ సాగిపోతే, అతడి వైదుష్యానికి ఎన్నెన్నో గౌరవాలూ పురస్కారాలూ వచ్చి ఒళ్లో వాలిపోతాయి! కానీ, చిన్నప్పటినుంచీ కృష్ణ అలా లేడు. కేవలం సంగీతకారుడిగా మిగిలిపోలేదు. విస్తారంగా, విమర్శనాత్మకంగా చదువుతాడు, రాస్తాడు. ది హిందూ, ది వైర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఔట్‌లుక్ వంటి ఆంగ్ల పత్రికలకు వ్యాసాలు రాస్తాడు. పుస్తకాలూ రాస్తాడు. వివిధ సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటాడు. సభల్లో అనర్గళంగా మాట్లాడతాడు. వివిధ కళాశాలల్లో ఉపన్యాసాలిస్తాడు.

జనం గొంతుకగా ...

తమిళనాడులో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా గొంతెత్తాడు కృష్ణ. ఎల్‌జిబిటిల హక్కుల కోసం ఆ బృందాలకు మద్దతుగా నిలిచాడు. సినిమాల్లో, సంగీత అకాడమీలో లైంగిక వేధింపుల గురించి మహిళలు మాట్లాడినప్పుడు– వారికి సంఘీభావంగా స్వరం వినిపించాడు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్న అన్నదాతలకు అండగా తన గొంతు పలికించాడు. ఆర్ట్ ఎగ్జిబిషన్‌ని ప్రారంభించి, మోడీ ప్రభుత్వ మొండివైఖరిని నిరసించాడు. కాశ్మీరు పౌరుల హక్కులను హరించే చర్య అని 370 ఆర్టికల్ రద్దుని విమర్శించాడు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ అమానుష దాడులను ఖండించాడు. దాడులకు ముందు నిర్ణయమైన ఇజ్రాయెల్‌లో తన ప్రదర్శనను రద్దు చేసుకున్నాడు. "మ్యుజిషియన్స్ ఫర్ పాలస్తీనా" ప్రతిజ్ఞపై తన సంఘీభావ సంతకం చేశాడు. కేరళలో హిందూమతానికి ప్రమాదం వాటిల్లుతుందని బిజెపి చేస్తున్న విష ప్రచారానికి వ్యతిరేకంగా మాట్లాడాడు. "బిజెపిది విద్వేష ప్రచారం. విధ్వంస విధానం. అది మన సామరస్యాన్ని దెబ్బ తీస్తోంది. మన సమైక్య సంస్కృతిని నాశనం చేస్తోంది. అప్రమత్తంగా ఉందాం. " అంటూ 2019 ఎన్నికల్లో కేరళలో ప్రచారం చేశాడు.

అతడిది సమతా రహదారి!

ఇన్నిన్ని కారణాల చేత కొంతమంది విచ్ఛిన్నవాదులకు టిఎం కృష్ణ కంట్లో నలుసయ్యాడు. ఎప్పటినుంచో కుతకుత లాడుతున్నారు. "సంగీత కళానిధి " పురస్కార ప్రదానాన్ని ఒక నెపంగా తీసుకొని కర్ణాటక సంగీత కళాకారులైన రంజని, గాయత్రి అనే అక్కాచెల్లెళ్ళు సంగీతాన్ని అవమానించినవాడికి పురస్కారం ఇవ్వడం తగదు అంటూ అకాడమీకి నిరసన లేఖ రాశారు. వారికి తమిళనాడు బిజెపి శాఖ మద్దతు తెలిపింది. వారెవరూ కృష్ణ అర్హతను ప్రశ్నించలేరు. ప్రావీణ్యాన్ని శంకించలేరు. ఎందుకంటే– అతడి గొంతు ప్రత్యేకం, ఏ రాగాన్నయినా అద్భుతంగా, అలవోకగా పలికించగల ప్రతిభా సంపన్నం. "సంగీతం ప్రజలందరిదీ. దానిని అలా మార్చటానికి కృషి చేస్తున్న మహా మనిషి టిఎం కృష్ణ.." అంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ట్వీట్ చేశారు. తనను విమర్శించినా, ప్రశంసించినా కృష్ణ పెద్దగా లెక్కలోకి తీసుకోడు. తనకు విస్పష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. అతడు అన్ని రకాల ఆధిపత్యాలను వ్యతిరేకిస్తాడు. కులం, మతం, ప్రాంతం అనే గీతలను దాటి విశ్వమానవుడుగా ప్రవర్తిస్తాడు. బెదిరింపులకు వెరవడు, చెదరడు. ఎందుకంటే– అతడు మనుషులను మనుషులుగా ప్రేమిస్తాడు. వివక్షలేని సమానత్వాన్ని కాంక్షిస్తాడు.

- సత్యాజీ



'దేవర' కొత్త షెడ్యూల్‌లో జాన్వీ

ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'దేవర'. ఈ చిత్రంలో జాన్వి 'తంగం' పాత్ర పోషిస్తున్నారు. గోవాలో ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లో తాను పాల్గొంటున్నానని జాన్వీకపూర్ తన ఇన్‌స్టాలో వెల్లడించారు. 'మరోసారి తంగం పాత్రలోకి వచ్చేందుకు ఇక వేచి ఉండలేను' అని పోస్టు పెట్టారు. కొరటాల శివ ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. సైఫ్ ఆలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అనిరుధ్ సంగీత దర్శకుడు. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. తొలిభాగం 'దేవర–1' అక్టోబర్ 10న విడుదల కానుంది.

28న 'మనమే' ఫస్ట్ సింగిల్

శర్వానంద్ నటిస్తోన్న 35వ చిత్రం 'మనమే'. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత కాగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఏడిద రాజా ఈ చిత్రానికి అసోసియేట్ నిర్మాత. అతి త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌ని మొదలెట్టారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్‌ను ప్రకటించారు. 'ఇక నా మాటే' అంటూ సాగే పాటను మార్చి 28న విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ఈ పోస్టర్‌లో తెలియజేశారు.



16 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం



పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా ఈ నెల 28న విడుదలౌతోంది. మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. బ్లెస్సీ దర్శకత్వంలో విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలుగులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఈ సినిమాతో పృథ్వీరాజ్ 16 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను పృథ్వీరాజ్ ముచ్చటించారు. 'వాస్తవ కథతో ఈ సినిమా తెరకెక్కింది. 90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందింది. ఈ ప్రాజెక్ట్‌తో 2008లో బ్లెస్సీ నన్ను సంప్రదించారు. అలా 'ది గోట్ లైఫ్'తో నా జర్నీ మొదలైంది. 2018 నుండి షూటింగ్ మొదలుపెట్టాం. జోర్డాన్ వెళ్లి చిత్రీకరణ జరిపాం. నేను బరువు తగ్గేందుకు ఒక షెడ్యూల్ తర్వాత 7 నెలల గ్యాప్ తీసుకున్నా, షూటింగ్ ప్రాసెస్‌లో ఉండగానే లాక్ డౌన్ వచ్చింది. ఏడాదిన్నర తర్వాత అల్జీరియా సహారా ఎడారిలో చిత్రీకరణ తిరిగి ప్రారంభించాం. రెండేళ్లలో పూర్తి చేయాల్సిన సినిమా ఇది. కోవిడ్ వల్ల ఆలస్యమైంది. ఈ సినిమా కోసం రోజుల పాటు డైట్ చేశా, నజీబ్ పాత్రలా మారేందుకు ప్రయత్నించాను. క్యారెక్టర్ కోసం 31 కిలోల బరువు తగ్గాను. ఈ క్రమంలో నా భార్య, మా పాప సపోర్ట్‌గా నిలిచారు. ప్రేక్షకులకు ఒక స్పెషల్ మూవీ ఇవ్వబోతున్నామనే విశ్వాసంతోనే 16 ఏళ్లు సినిమాతో ముందుకు సాగాం. నజీబ్ అనే వ్యక్తి ఇప్పటికీ మన మధ్యే ఉన్నాడు. అతను తన జీవితం ద్వారా మనకు అందించిన స్ఫూర్తి ఎంతో గొప్పది. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు నాకు వచ్చిన కొన్ని సినిమాల్లో నటించలేకపోయినా ఇలాంటి అరుదైన సినిమాకు పనిచేస్తున్నప్పుడు మిగతా ఆఫర్స్ వదులుకోవడం తప్పదనిపించింది. తీవ్రమైన చలిలో, వేడి వాతావారణంలో, బలమైన గాలులు వీచే వాతావరణంలో షూటింగ్ చేశాం. సినిమా రిలీజ్ కోసం ఎంతో కాలంగా వేచి చూస్తున్నాం. ఇది మా కల. ఎన్నో అడ్డంకులు, కష్టాలు దాటుకుని ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం' అని చెప్పారు.

బోణీ కొట్టేదెవరు?

- నేడు సన్‌రైజర్స్‌తో ముంబయి ఢీ
- తొలి విజయంపై ఇరుజట్ల గురి
- ఐపిఎల్‌కు ఉప్పల్ స్టేడియం ముస్తాబు

రాత్రి 7.30గం.ల నుంచి



కమిన్స్



హార్దిక్ పాండ్యా

హైదరాబాద్ : సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్.. ఐపిఎల్ 2024లో కొత్త సారథులతో ప్రయోగం. సారథ్య పరీక్షలో తొలి మ్యాచ్‌లోనే హార్దిక్ పాండ్య అనూహ్య పరాజయం చవిచూడగా.. పాట్ కమిన్స్ గెలుపు ముంగిట నిరాశపరిచాడు. హార్దిక్ పాండ్యకు సారథ్య పగ్గాలతో ముంబయి ఇండియన్స్ అభిమానుల్లో అలజడి, పెద్ద ఎత్తున వ్యతిరేకత ఆ జట్టుకు మైదానంలో ప్రతికూలంగా మారుతుంది. మరోవైపు ఆరెంజ్ ఆర్మీ అభిమానులు పాట్ కమిన్స్‌ను సొంతం చేసుకోవటం సన్‌రైజర్స్‌కు అతిపెద్ద ఊరట. డేవిడ్ వార్నర్ వివాదాస్పద నిష్క్రమణ తర్వాత సన్‌రైజర్స్ యాజమాన్యంపై అభిమానుల వ్యతిరేకత ఇప్పుడిప్పుడే తగ్గుతోంది!. తాజా సీజన్‌లో తొలి విజయం కోసం హైదరాబాద్, ముంబయి నేడు ఢీకొట్టనున్నాయి.

స్వదేశీ కలిసొస్తేనే..

సన్‌రైజర్స్ హైదరాబాద్ సీజన్‌లో మెరుగైన ఫలితాలు సాధించేలా కనిపిస్తుంది. జట్టు కూర్పు సైతం ఆశాజనంగా ఉంది. కానీ స్వదేశీ ఆటగాళ్ల పేలవ ప్రదర్శన ప్రతికూలంగా మారే ప్రమాదం పొంచి ఉంది. బ్యాటింగ్ లైనప్‌లో భారత క్రికెటర్లు మళ్లీ భారంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మ, అబ్దుల్ సమద్‌లు అంచనాలను అందుకోవటం లేదు. విదేశీ ఆటగాళ్లపై పూర్తి భారం వేయటంతో ఒత్తిడి పెరుగుతోంది. ఎడెన్ మార్క్‌రామ్ స్థానంలో ట్రావిశ్ హెడ్ తుది జట్టులోకి వస్తే బ్యాటింగ్ లైనప్ కాస్త బలోపేతం కావచ్చు. హెన్రిచ్ క్లాసెన్ గత మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో అభిమానుల హృదయాల్లో చోటు సాధించాడు. సొంతగడ్డపై నేడు క్లాసెన్ నుంచి అభిమానుల మరో విధ్వంసక ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. మార్కో జాన్సెన్, పాట్ కమిన్స్‌లకు నటరాజన్, భువనేశ్వర్ చక్కగా సహకరిస్తున్నారు. భువనేశ్వర్ తొలి మ్యాచ్‌లో నిరాశపరిచినా.. స్వింగ్‌స్టర్ లయ అందుకునేందుకు పెద్ద సమయం పట్టకపోవచ్చు. షాబాజ్ అహ్మద్, మయాంక్ మార్కండేలు మరోసారి స్పిన్ బాధ్యతలు తీసుకోనున్నారు. గత సీజన్‌తో కలిపి వరుసగా ఐదో విజయం సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సీజన్ ఆరంభంలోనే గెలుపు బాట పట్టాలని భావిస్తోంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు ఎంపికలో విదేశీ ఆటగాళ్ల సందిగ్ధత ఈ మ్యాచ్‌లోనూ కొనసాగుతుంది. కెప్టెన్ పాట్ కమిన్స్ సహజంగానే తుది జట్టులో నిలుస్తాడు. గత మ్యాచ్‌లో ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లను ఎంచుకున్నారు. సన్‌రైజర్స్‌కు ప్రధానంగా బ్యాటింగ్ విభాగంలో సమస్యలు ఉన్నాయి. దీంతో ముగ్గురు విదేశీ బ్యాటర్లను ఎంచుకునే అవకాశం సైతం లేకపోలేదు.

హార్దిక్‌కు సవాల్ : హార్దిక్ పాండ్యకు సరికొత్త సవాల్. రోహిత్ శర్మ స్థానంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్దిక్‌ను అభిమానులు అంగీకరించటం లేదు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఫీల్డింగ్ పొజిషన్లను హార్దిక్ తరచుగా మార్చటం అభిమానులకు ఆగ్రహం తెప్పించింది. దీనిపై సోషల్ మీడియాలోనూ అభిమానులు విమర్శలు గుప్పించారు. ఓ వైపు అభిమానుల మన్నన పొందటంతో పాటు మరోవైపు జట్టును గెలుపు పథాన నడిపించటం హార్దిక్ పాండ్యకు కత్తి మీద సాముగా మారింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ముంబయి ఇండియన్స్‌కు మంచి రికార్డుంది. గత ఐదు మ్యాచుల్లో ముంబయి నాలుగింట గెలుపొందింది. గత సీజన్‌లో రెండు మ్యాచుల్లో ముంబయి ఇండియన్స్‌దే పైచేయి. లోకల్ బాయ్ తిలక్ వర్మపై నేటి మ్యాచ్‌లో ఫోకస్ ఉండనుంది. ముంబయి ఇండియన్స్ శిబిరంలో కీలక ఆటగాడిగా ఎదిగిన తిలక్ వర్మ మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్ స్థానం భర్తీ చేయటంపై దృష్టి సారిస్తున్నాడు. ఇషాన్ కిషన్, రోహిత్ శర్మలు స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ముంబయి ఇండియన్స్ గట్టి పోటీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవటం సన్‌రైజర్స్ బ్యాటర్లకు సవాల్‌గా మారనుంది.

టికెట్లు హాట్‌కేకులు

సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ మ్యాచ్‌కు టికెట్లు పూర్తిగా అమ్ముడుపోయాయి. కనీస టికెట్ ధర రూ.1500గా నిర్ణయించినా అభిమానులు ఆన్‌లైన్‌లో టికెట్ల కోసం పోటీపడ్డారు. నేటి మ్యాచ్‌కు స్టేడియం పూర్తి సామర్థ్యం మేరకు టికెట్లు అమ్ముడుపోయినట్లు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ వర్గాలు తెలిపాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంత మైదానం ఉప్పల్ స్టేడియం.. ఆరెంజ్ ఫ్లాగ్‌లతో ముస్తాబైంది. టీమ్ ఈగల్స్‌కు మద్దతుగా ఈ సీజన్‌లో ఫ్యాన్స్ స్టాండ్స్‌లో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలుస్తోంది.


కుటుంబ కథా చిత్రాల్లో నటించాలని ఉంది



'మళ్లీ కుటుంబ కథా చిత్రాల్లో నటించాలని ఉంది. పెద్దగా నటన గురించి తెలియకుండానే సినిమాల్లోకి వచ్చాను. కూచిపూడి డ్యాన్స్ నేర్చుకున్న తర్వాత కొన్ని ఫొటోషూట్స్ చేశాను. ఫొటోస్ చూసి కొన్ని సినిమాల్లో ఆఫర్స్ ఇస్తామంటూ సంప్రదించారు. గతంలో నేను నటించిన పెళ్లాం ఊరెళితే, ఇంద్ర సినిమాలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి' అని సినీ నటి ప్రశాంతి హారతి అన్నారు. వివాహం తర్వాత ఆమె అమెరికాలో స్థిరపడ్డారు. విరామం అనంతరం శ్రీనివాసరెడ్డి దర్శకత్వంలో వచ్చిన ఫిబ్రవరి 14 నెక్లెస్‌రోడ్డు, మణిశర్మ నిర్మించిన రూపాయి సినిమాల్లో నటించారు. బాలాజీ టెలీ ఫిలింస్ వారి సీరియల్స్‌లో నటించే అవకాశం కూడా వచ్చిందని, మరిన్ని సినిమాల్లో నటించాలని ఉందని ఆమె విలేకరులతో అన్నారు.


నేడు 'గేమ్ చేంజర్'.. 'జరగండి..' పాట విడుదల

రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'గేమ్ చేంజర్'. శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి 'జరగండి' పాట విడుదలకు సిద్ధమయ్యిందని తాజాగా మేకర్స్ ఓ పోస్టర్ ద్వారా తెలిపారు. ఈ రోజు (మార్చి 27) రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా తమన్ సంగీత సారథ్యం అందిస్తోన్న ఈ చిత్రం నుండి విడుదల అవుతున్న ఈ పాటను 150 థియేటర్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్ అసోసియేషన్‌లో నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు,తమిళ, హిందీ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఈ చిత్రాన్ని గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు.



చెపాక్‌లో చెన్నై జోరు

గుజరాత్ టైటాన్స్‌పై 63పరుగుల తేడాతో ఘన విజయం



చెన్నై: ఐపిఎల్ 2023 ఫైనల్ రీ మ్యాచ్‌లోనూ చెన్నై సూపర్‌కింగ్స్‌దే విజయం. చెపాక్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. 207 పరుగుల భారీ ఛేదనలో గుజరాత్ టైటాన్స్ చేతులెత్తేసింది. సాయి సుదర్శన్ (37), వృద్ధిమాన్ సాహా (21), డెవిడ్ మిల్లర్ (21) మినహా టైటాన్స్ బ్యాటర్లలో ఎవరూ రాణించలేదు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (8) నిరాశపరిచాడు. 20 ఓవర్లలో 8 వికెట్లకు గుజరాత్ టైటాన్స్ 143 పరుగులే చేసింది. చెన్నై సూపర్‌కింగ్స్ 63 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై

సూపర్ కింగ్స్ ఓపెనర్లు రచిన్ రవీంద్ర (46, 20 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), రుతురాజ్ గైక్వాడ్ (46, 36 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), శివం దూబె (51, 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌లతో 20 ఓవర్లలో 6 వికెట్లకు 206 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఎం.ఎస్ ధోని సీజన్‌లో వరుసగా రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు రాలేదు.

ఆ ముగ్గురు మెరువగా..: టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సూపర్‌కింగ్స్‌కు రచిన్ రవీంద్ర (46) ధనాధన్ ఆరంభం అందించాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. రుతురాజ్ నెమ్మదిగా ఆడినా.. రచిన్ దంచికొట్టాడు. మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో టైటాన్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రచిన్ నిష్క్రమణ తర్వాత జోరందుకున్న రుతురాజ్.. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిశాడు. ఓపెనర్లు ఇద్దరూ అర్ధ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోయారు. అజింక్య రహానె (12) నిరాశపరచగా.. శివం దూబె (51) చిచ్చరపిడుగులా చెలరేగాడు. ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్లుగా మలిచిన దూబె సూపర్‌కింగ్స్‌ను భారీ స్కోరు దిశగా నడిపించాడు. డార్లీ మిచెల్ (24) సమయోచిత ఇన్నింగ్స్ ఆడగా.. సమీర్ రిజ్వీ (14, 6 బంతుల్లో 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. రషీద్ ఖాన్ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన రిజ్వీ.. ఐపిఎల్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనే దూకుడుకు టీజర్ చూపించాడు. యువ బ్యాటర్లు సమిష్టిగా మెరవటంతో చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 206 పరుగుల భారీ స్కోరు చేసింది. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ రెండు వికెట్లు పడగొట్టగా..సాయి కిశోర్, స్పెన్సర్ జాన్సన్, మోహిత్ శర్మలు తలో వికెట్ తీసుకున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68